| 13 | 259-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 14 | 260-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2299999 (ఎకరాలు) | 0.0930797 |
| 15 | 261-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9800011 (ఎకరాలు) | 0.3966010 |
| 16 | 280-2 | ప్రభుత్వం | రాళ్ళ గుట్ట | 0.4000005 (ఎకరాలు) | 0.1618778 |
| 17 | 280-4 | ప్రభుత్వం | రాళ్ళ గుట్ట | 1.0800000 (ఎకరాలు) | 0.4370700 |
| 18 | 281-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 19 | 282-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 20 | 283-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.0000010 (ఎకరాలు) | 0.4046945 |
| 21 | 284-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1300001 (ఎకరాలు) | 0.0526103 |
| 22 | 284-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0900000 (ఎకరాలు) | 0.0364225 |
| 23 | 284-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8499993 (ఎకరాలు) | 0.3439903 |
| 24 | 284-D1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 25 | 285-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7099998 (ఎకరాలు) | 0.2873331 |
| 26 | 285-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.5800005 (ఎకరాలు) | 0.2347228 |
| 27 | 285-B2A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 28 | 285-C1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0600001 (ఎకరాలు) | 0.0242817 |
| 29 | 290-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2899990 (ఎకరాలు) | 0.1173614 |
| 30 | 661-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590049 |
| 31 | 661-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 32 | 661-C1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1399999 (ఎకరాలు) | 0.0566572 |
| 33 | 662-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3700001 (ఎకరాలు) | 0.1497369 |
| 34 | 662-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.3500010 (ఎకరాలు) | 0.5463375 |
| 35 | 663-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8299990 (ఎకరాలు) | 0.3358964 |
| 36 | 668-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 37 | 697-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590045 |
| 38 | 697-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.2199990 (ఎకరాలు) | 0.4937272 |
| 39 | 730-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.5000010 (ఎకరాలు) | 0.6070417 |
| 40 | 731-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1000001 (ఎకరాలు) | 0.0404695 |
| 41 | 731-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590045 |
| 42 | 731-A3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7600005 (ఎకరాలు) | 0.3075678 |
| 43 | 731-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.4999994 (ఎకరాలు) | 0.2023472 |
| 44 | 732-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0800001 (ఎకరాలు) | 0.0323756 |
| 45 | 732-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7700007 (ఎకరాలు) | 0.3116147 |
| 46 | 732-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2600011 (ఎకరాలు) | 0.1052206 |
| 47 | 733-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1500001 (ఎకరాలు) | 0.0607042 |
| 48 | 758-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.7399990 (ఎకరాలు) | 0.7041684 |
| 49 | 759-2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9600008 (ఎకరాలు) | 0.3885067 |
| 50 | 759-3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 51 | 759-4B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.6500000 (ఎకరాలు) | 0.6677459 |
| 52 | 759-5B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.2300000 (ఎకరాలు) | 0.4977742 |
| 53 | 762-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9700009 (ఎకరాలు) | 0.3925536 |
| 54 | 851-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7600005 (ఎకరాలు) | 0.3075678 |
| గ్రామం: పులి ప్రొద్దుటూరు | | | | | |
| 1 | 132-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 2 | 132-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 3 | 132-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 4 | 132-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 5 | 133-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9000000 (ఎకరాలు) | 0.3642250 |
| 6 | 133-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.0000010 (ఎకరాలు) | 0.4046945 |
| 7 | 134-1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0400001 (ఎకరాలు) | 0.0161878 |
| 8 | 135-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.7000010 (ఎకరాలు) | 0.6879806 |
| 9 | 138-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8799997 (ఎకరాలు) | 0.3561311 |
| 10 | 138-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8799997 (ఎకరాలు) | 0.3561311 |
| 11 | 138-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6799994 (ఎకరాలు) | 0.2751922 |
| 12 | 138-D1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0800001 (ఎకరాలు) | 0.0323756 |
| 13 | 149-2 | ప్రభుత్వం | కుంట | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 14 | 150-2 | ప్రభుత్వం | కుంట | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 15 | 275-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6599992 (ఎకరాలు) | 0.2670983 |
| 16 | 276-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7200000 (ఎకరాలు) | 0.2913800 |
| 17 | 276-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7300001 (ఎకరాలు) | 0.2954270 |
| 18 | 276-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6799994 (ఎకరాలు) | 0.2751922 |
| 19 | 276-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7300001 (ఎకరాలు) | 0.2954270 |
| 20 | 280-A1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 21 | 281-C2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7500004 (ఎకరాలు) | 0.3035208 |
| 22 | 281-C3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8299990 (ఎకరాలు) | 0.3358964 |
| 23 | 281-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1500001 (ఎకరాలు) | 0.0607042 |
| 24 | 281-E2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 25 | 281-F2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.4000005 (ఎకరాలు) | 0.1618778 |
| 26 | 281-G2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 27 | 282-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 28 | 284-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0499999 (ఎకరాలు) | 0.0202347 |
| 29 | 284-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2099999 (ఎకరాలు) | 0.0849858 |
| 30 | 284-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3600000 (ఎకరాలు) | 0.1456900 |
| 31 | 291-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3499999 (ఎకరాలు) | 0.1416431 |
| 32 | 291-D1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1399999 (ఎకరాలు) | 0.0566572 |
| 33 | 291-D2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1100000 (ఎకరాలు) | 0.0445164 |
| 34 | 292-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7200000 (ఎకరాలు) | 0.2913800 |
| 35 | 292-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3900004 (ఎకరాలు) | 0.1578308 |
| 36 | 292-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2999992 (ఎకరాలు) | 0.1214083 |
| 37 | 292-B3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2700012 (ఎకరాలు) | 0.1092675 |
| గ్రామం: సజ్జలదిన్నె | | | | | |
| 1 | 1453-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1600000 (ఎకరాలు) | 0.0647511 |
| 2 | 1462-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 3 | 1463-2A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 4 | 1469-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 5 | 1470-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 6 | 1514-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 7 | 1515-1A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1100000 (ఎకరాలు) | 0.0445164 |
| 8 | 1516-1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2500010 (ఎకరాలు) | 0.1011736 |
| 9 | 1517-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 10 | 1518-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.5000010 (ఎకరాలు) | 0.6070417 |
| 11 | 1519-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.1000000 (ఎకరాలు) | 0.4451639 |
| 12 | 1520-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.1400010 (ఎకరాలు) | 0.4613517 |
| 13 | 1523-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3299996 (ఎకరాలు) | 0.1335492 |
| 14 | 1524-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 15 | 1524-C1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9100001 (ఎకరాలు) | 0.3682720 |
| 16 | 1524-D1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 17 | 1528-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0499999 (ఎకరాలు) | 0.0202347 |
| 18 | 1529-A1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 19 | 1530-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 20 | 1531-B1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| | | | మొత్తం | 67.2200 | 27.2036 |

[ఫైల్. సంఖ్య. RW/NH-12037/11/2022-23/AP/South-I, Date18.04.2022/3A]
రాజీవ్ గుప్తా, డైరెక్టర్

# అన్నదాతకు కరెంటు ఘోష

తెలంగాణలో అన్నదాతలను కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం యాసంగి సాగులో బిజీగా ఉన్నరైతులకు ఒకవైపుకరెంటు కోతలు మరోవైపు అదనపు ఆర్థికభారాలవడ్డన, ఇంకోవైపు కాలిపోతున్న పంప్‌సెట్లు, పాడవుతున్న ట్రాన్స్ఫర్మరు, వంగిపోయిన స్తంభాలు, ఊగిసలాడే కరెంటు తీగలు రైతులను సమస్యల వలయంలోకి నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారులు దాన్నిఅమలు చేయడంలేదు. రోజులో గంటల తరబడి వ్యవసాయానికి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయకుండా కోత పెడుతుండడంతో మోటార్ బోర్ల కింద నీరందక పంటలు ఎండిపోతున్నాయి. విద్యుత్ కోతలతో రాష్ట్రంలో యాసంగి పంటల సాగుకు ముప్పువాటిల్లే పరిస్థితులు ఉత్పన్నంకావడంతో వ్యవసాయానికి కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో కరెంటు కోతలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో రైతులు పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకో, విద్యుత్ కార్యాలయాల ముట్టడి, విద్యుత్‌శాఖ అధికారులను నిర్భంధించడం, ఆందోళనలు చేస్తున్నారు. కాగా వర్షాకాలంవస్తే విద్యుత్ తీగలతో ప్రజలు, జీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్ షాక్‌కు గురై ఏటా వందల సంఖ్యలో ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతూ వారి కుటుంబాల్లో తీవ్రవిషాదాన్ని మిగుల్చుతున్నాయి. ఇక విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గుత్తేదారులదే ఇష్టారాజ్యం కావడంతో వారికి కాసులవర్షం కురిపిస్తోంది. సబ్‌స్టేషన్ల నిర్వహణ, మరమ్మతు పనులు, స్తంభాల ఏర్పాటులో ప్రమాణాలు పాటించకపో వడం వంటి వాటితో విద్యుత్ సంస్థల కంటే రైతులకే ఆర్థిక భారంగా ఎక్కువగా తయారైంది. బోరుబావులకు కరెంటు కనెక్షన్‌ల కోసం దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.

రాష్ట్రంలో వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. సమర్థవంతంగా విద్యుత్‌ను సరఫరా చేయకపోవడం రైతుల పాలిట అశనిపాతమైంది. ప్రధానంగా ప్రస్తుతం యాసంగి సీజను ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో వేసవి ప్రారంభం కాకుండానే కరెంటు కోతలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరెంటు కోతలతో పాటు, కాల్వల ద్వారా అందక, బావులు, బోరుబావుల్లో అడుగంటిన నీటి ఊటలు వెరసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పొలాలకు సరిపడా నీరు సరఫరాకాక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పంటలు కాపాడుకునేందుకు అన్నదాతలు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. పంటలకు 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో ఇష్టారాజ్యంగా కోత విధిస్తున్నారు. రాష్ట్రంలో పీక్ డిమాండ్ 17వేల మెగావాట్లు ఉన్నా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించిన అధికారులు, ఇప్పుడు 12నుండి 13 వేల మెగావాట్ల డిమాండ్‌కే కోతలు పెడుతున్నారు. వివిధ జిల్లాల్లో ఎక్కడా 24 గంటల పాటు కరెంట్ సరఫరా కావడం లేదు. పలుప్రాంతాల్లో 6 నుండి 13 గంటలు, మరికొన్ని జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పగటి పూట 5గంటలు మాత్రమే కరెంటు సరఫరా చేస్తున్నారు. రాత్రిపూట కూడా కలిపితే రోజుకు 8నుండి 10 గంటలు దాటడం లేదు. మరోపక్క విద్యుత్ అధికారులు జిల్లా, మండల వారీగా వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేసి రోజూ ఏ సమయానికి, ఏ ఫీడర్‌కు కరెంటు ఇవ్వాలి, ఎప్పుడు బంద్ చేయాలి అనే సమాచారాన్ని అధికారులు మెసేజ్ చేస్తున్నారు. ఫోన్‌కు మెసేజ్ వస్తేనే కరెంట్ సరఫరా చేస్తున్నామని, సప్లయ్ బంద్ చేయాలని మెసేజ్ వస్తే బంద్ చేస్తున్నట్లు ఏఈలు, లైన్‌మెన్లు చెబుతున్నారు. దీంతో బోర్లు, పంపులు నడవక వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు తదితర తోటలు ఎండిపోతున్నాయి. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్న క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని రైతులు సబ్ స్టేషన్లముట్టడి, అధికారుల నిర్బంధం, రాస్తారోకో, ధర్నాలు చేస్తున్నారు. పంటలను కాపాడుకునేందుకు గత్యంతరం లేని పరిస్థితుల్లో విద్యుత్ అధికారులను నిర్బంధిస్తున్నారు. పంట చేలకు

సిహెచ్ వి వి రఘుబాబు

కరెంటు ఇవ్వాలని జగిత్యాల జిల్లాలో రైతులు ధర్నా, ఆందోళనలు చేశారు. పంటలకు కనీసం 8 గంటలు కూడా కరెంట్ సరఫరా చేయకపోవడంతో, కళ్లముందే పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా అంటూ ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో రైతులు అంతరాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. గద్వాల జిల్లా గట్టుమండల సబ్ స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. హన్మకొండ జిల్లా ఐనవోలు సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నాచేశారు. కొత్తగూడెంజిల్లా ఇల్లందు మండ



లంలోని కొమరారం సబ్‌స్టేషన్, రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పంటలకు సరిపోయినంతగా కరెంటు ఇవ్వకుండా బిల్లులకు ఎలా వస్తారంటూ విద్యుత్ అధికారులను నిర్బంధించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో వ్యవసాయానికి ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని, పొలాలు ఎండిపోతూ, మరోపక్క మోటార్లు కూడా కాలిపోతున్నాయని రైతులు విద్యుత్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఇక వివిధ చార్జీల పేరుతో విద్యుత్ శాఖ రైతులపై భారాలు మోపుతోంది. కస్టమర్ సర్వీస్ చార్జీల పేరుతో వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) చెందిన అధికారులు కరెంట్ సరఫరాను కట్ చేస్తున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పంప్ సెట్‌ల వివరాలను సంబంధిత రైతుల ఇంటి కనెక్షన్‌ల వివరాలతో అనుసంధానం చేస్తున్నారు. పాత బకాయిలతో సహా చెల్లించకపోతే ఇంటికి వచ్చే కరెంట్ బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నారు. బావుల దగ్గరికి వెళ్లి మోటర్ల ఫ్యూజులు పీక్కుపోతున్నారు. ట్రాన్‌ఫార్మర్ల వద్దకు కరెంట్ రాకుండా సబ్ స్టేషన్ల వద్దే ఫీడర్లను బంద్ చేస్తున్నారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి గాను ఏడాదికి ఒక వ్యవసాయ మోటార్ పంప్ సెట్‌పై కస్టమర్ సర్వీసు చార్జీల కింద 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలుజిల్లాల్లో ఇష్టారాజ్యంగా తీసుకుంటున్నారు. ఒక చోట 500 రూపాయలు, మరో చోట 600 రూపాయలు, ఇంకొన్ని చోట్ల 700 ఇలా లెక్కా పత్రం లేకుండా కొందరు సిబ్బంది సర్వీసు చార్జీలను వసూలు చేస్తున్నారు. వీటిని చెల్లించకుంటే వాటితో పాటు, సంబంధిత ఇంటి కరెంట్‌ను కూడా నిలుపుదల చేస్తున్నారు. కాగా విద్యుత్ తీగలతో ప్రజలు, జీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్‌షాక్‌కు గురై ఏటావందలసంఖ్యలో ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతూ వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగుల్చుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2017 నుండి 2022 మధ్య కాలంలో దాదాపు 5,800 మూగ జీవాలు విద్యుత్ ప్రమాదాల్లో చనిపోయాయి. ఒక్క కొత్తగూడెం జిల్లాలోనే 2020-21 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో 79పశువులు, 29మంది వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఇదే సంవత్సరంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 5 ఉమ్మడి జిల్లాల్లో విద్యుత్ తీగలు, స్తంభాలు విరిగిపోవడం, ఎర్తింగ్‌లు సక్రమంగా లేకపోవడం తదితర కారణాలతో 175 మంది రైతులు, ఇతరులు మరణించగా, మరో 471 మూగ జీవాలు బలియ్యాయి. కరెంట్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఎర్తింగ్‌లు సక్రమంగా లేకపోవడం వంటి లోపాలు ప్రతీరోజూ ఎక్కడో చోట ఏర్పడుతున్నాయి. పొలం పనులకు వెళితే విద్యుత్ స్తంభం ఎప్పుడుపడిపోతుందో, ఏ తీగలు తగిలి మృత్యువాత పడతారో తెలియని పరిస్థితి ఉంది. తక్కువ ఎత్తులో హైటెక్షన్, లోటెక్షన్ విద్యుత్ తీగలు వేలాడడం, తెగిపోవడం, స్తంభాలు వంగిపోవడం, విరిగిపోవడం, ఎర్తింగ్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, స్తంభాలకు సపోర్టుగా ఉండే స్టే వైర్లకు కరెంటు సరఫరా కావడం, రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు వంటి వాటితో 70శాతానికి పైగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. స్తంభాలు నేలకొరగడానికి సిద్ధంగా ఉన్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సరఫరా చేసే ఎల్‌టీ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడంతో పరిసర ప్రాంత రైతులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళనతో బిక్కుబిక్కుమంటూ వ్యవసాయం చేస్తున్నారు. ఇక ముందస్తు చర్యలు లేకపోవడంతో హైదరాబాద్‌లో గాలివానలకు ప్రతీసారీ విద్యుత్ వ్యవస్థ వణికిపోతోంది. చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపడిపోతున్నాయి. ఇక వ్యవసాయం నిమిత్తం బోరు బావులకు కరెంటు కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే కన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నావిద్యుత్ పంపిణీ సంస్థలు వాటిని పట్టించుకోవడం లేదు. దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోంది. కాగా విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. సబ్ స్టేషన్ల నిర్వహణ, మరమ్మతు పనులు, స్తంభాల ఏర్పాటులో ప్రమాణాలు పాటించకపోవడం వంటివాటితో అటు విద్యుత్ సంస్థకు, ఇటు రైతులకు ఆర్థిక భారంగా తయారైంది. రైతు నుండి సొమ్ము కట్టించుకుంటూ విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నిర్వహణలో శాస్త్రీయ ప్రమాణాలను గాలికి వదలివేస్తున్నారు. స్తంభాలు వేసే సమయంలో 4.5 అడుగుల నుండి 5 అడుగుల లోతువరకూ గుంతలు తవ్వాలనే నిబంధనలు పాటించడం లేదు. నేల స్వభావాన్ని బట్టి అవసరమైతే సిమెంట్, కంకరతో గుంతలను పటిష్టంగా చేసి వాటిని పూడ్చాల్సి ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. విద్యుత్ లైన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నప్పుడు అదనపు స్తంభాలు సరఫరా చేయకపోవడంతో ఉన్న వాటితోనే సరిపెట్టుతుండడంతో వాటి మధ్య దూరం పెరిగి తీగలు నేలకు వేలాడుతుండడం మామూలు అయిపోయింది. ఇష్టం వచ్చిన తీరులో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా తీగలను కూడా కిందికి వేలాడేలా వదలివేస్తున్నారు. ఫలితంగా స్వల్ప కాలంలోనే ప్రధానంగా స్తంభాలు వంగిపోవడం, తీగలు కిందికి వేలాడుతూ రైతులకు ఆర్థిక భారం పెరగడమే కాకుండా, విద్యుత్ ప్రమాదాలు జరిగి రైతుల ప్రాణాల మీదకు వస్తోంది. ప్రాణాలు కోల్పోతున్నారు. ●

# లాభం ఎంత?

కాశ్మీర్

నడక మారింది.. నడత కూడా మారింది. కన్యా కుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసిన సుదీర్ఘయాత్రతో రాహుల్‌గాంధీ ఆలోచనా విధానం కూడా చాలా మారినట్లే కనిపించింది. శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి బహిరంగ సభలో ప్రసంగించడంతో గత సోమవారం (30,జనవరి)తో ఆయన తలపెట్టిన యాత్ర పూర్తయింది. గత ఐదు నెలలుగా పన్నెండు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిపి దాదాపు 4,100 కి.మీ సుదీర్ఘంగా నడక సాగించారు. కాశ్మీర్ దాకా ఆయన వచ్చేసరికి చాలామార్పు కనిపించిందనే చెప్పాలి. అయితే ఈ యాత్రవల్ల రాహుల్ ఇమేజ్ పెరిగిందా, కాంగ్రెస్ ఇమేజ్ పెరిగిందా? అన్నది ఆలోచించవలసి ఉంది. ఆయన సమస్యల గురించి పెద్దగా పట్టించుకోరనీ, కాంగ్రెస్ ఎన్నో కష్టాలలో ఉన్నప్పటికి దానిని కాపాడే చర్యలు ఆయన తీసుకోవడంలేదనీ గట్టిగా విమర్శించే వారున్నారు. అనారోగ్యంతో ఉన్నా, శ్రీమతి సోనియా గాంధీ తీసుకొనే చొరవకూడా రాహుల్‌లో కనిపించదనే విమర్శలు కూడా ఉన్నాయి. అయితే రాహుల్ జరిపిన ఈసుదీర్ఘ పాదయాత్రతో ఆ రెండు విమర్శలకు తొలుత ఆయన సమాధానం చెప్పినట్లయింది. భారత్‌జోడో యాత్రపేరుతో తాను జరిపిన ఈ పాదయాత్ర తనకెన్నో పాఠాలునేర్పిందనీ, అనేక రాష్ట్రాలలో స్థానికప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను తాను అర్థంచేసుకోగలిగాననీ ఆయనే చెప్పడాన్ని బట్టి భవిష్యత్తులో ఆయనతీసుకొనే చర్యలకు, చేపట్టే కార్యక్రమాలకు ఇదిపునాది వేస్తుందని భావించవచ్చు. నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రిఅయిన ఫరూక్అబ్దుల్లా మరో అడుగు ముందుకువేసి రాహుల్‌ను ఆదిశంకరాచార్యతో పోల్చడంవిడ్డూరమే అయినా, దానిలో ఒకఅంశాన్ని మాత్రం ఒప్పుకోవలసి వస్తుంది.. రాహుల్ నడకపై కొన్ని సంస్థలు జరిపిన సర్వేల ప్రకారం పార్టీ ఇమేజ్ కంటె రాహుల్ ఇమేజ్ ఓ30 శాతందాకా పెరిగినట్లే కనిపి స్తుంది. పార్టీఇమేజ్ తగినంతగా పెరగలేదనే ఈ సర్వే లు చెబుతున్నాయి. రాహుల్ పాదయాత్ర మధ్యప్రదేశ్

ఎ.వి.వి ప్రసాద్

దాటి ముందుకు వచ్చేసరికి పార్టీలోని కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఎపివరకు అంతా సజావుగానే సాగినా, మహారాష్ట్రలో కూడా అక్కడ క్కడ అపస్వరాలు విని పించాయి. రాజస్థాన్ చేరేసరికి అవి మరింత ఎక్కువయ్యాయి. రాజేష్ పైలట్, అశోక్ గెహ్లాట్ వర్గాలపోరు ప్రభావం రాహుల్ యాత్రపై కూడా కనిపించింది. అయితే పార్టీ ఇమేజ్‌కు మరింత దెబ్బ తగలకుండా ఆయన ఆ రాష్ట్రాన్ని దాటి ముందుకు వెళ్లారు. పార్టీలో పెరిగిపోయిన అంతర్గత కలహాల ప్రభావం ఇలా మరికొన్ని రాష్ట్రాలలో కూడా కనిపించింది.



రాహుల్‌గాంధీ

తొలుత పరిష్కరించవలసిన ప్రధాన సమస్య ఇది. రాహుల్ యాత్ర జరుగుతుండగా హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. ఆ విజయంలో రాహుల్ పాత్ర ఎంతన్నది త్వరలో జరిగే మూడు రాష్ట్రాలు, తర్వాత మరోఆరురాష్ట్రాలలో జరిగే ఎన్నికల ఫలితా లనుబట్టి విశ్లేషించవలసి ఉంది. ఏపాదయాత్ర లక్ష్య మైనా, అంతిమంగా ఎన్నికల్లో గెలుపేగనుక, త్వరలో జరిగే ఎన్నికల ఫలితాలను బట్టి అంచనా వేయవలసి ఉంటుంది. రాహుల్ పార్టీని ఎంత సమైక్య పరచగలిగా రన్నదే ఈ యాత్ర నుంచి కలుగుతున్న సందేహం. ఆయన పర్యటనలో పార్టీయేతర వ్యక్తులు కనిపించి నట్లుగా, పార్టీనేతలు కనిపించలేదనే విమర్శ కూడా వినిపిస్తోంది. దానికి కారణం కూడా పార్టీలో పెరిగిన అంతర్గతకలహాలే అనిచెప్పాలి. రాహుల్‌తో పాటు ఆయా రాష్ట్రాలలో నడిచిన వారిలో కొన్నిచోట్ల సీని యర్‌నేతలు కనిపించినా, మరికొన్నిచోట్లజూనియర్ నేతలు మాత్రమే కనిపించారు. కొన్నిచోట్ల పార్టీయేతర ప్రముఖులు చేసిన హడావిడే ఎక్కువగా కనిపించింది.

అయితే కాశ్మీర్‌లో మాత్రం అనూహ్యమైన ప్రజాస్పందన కనిపించింది. దానిని చూసి రాహుల్, ప్రియాంకలే ఆశ్చర్యపోయినట్లు మీడియా కథనాలు వినిపించాయి. కానీ 14రాష్ట్రాలలోను రాహుల్ వెంట నడిచిన జనాన్ని బట్టిచూస్తే, ఆయన ఇలా ప్రజల మధ్యకు రావడం, వారితో కలిసి ఆటా, పాటలో పాల్గొనడం, సాధారణ ప్రజలతో కలిసి భోజనం చేయడం చాలా మందిలో ఆసక్తినిపెంచాయి. ఒక ఆరితేరిన రాజకీయ నాయకుని తరహాలో ఆయన జనంమధ్య మెలిగారనే అభిప్రాయం చాలామంది నుంచి వ్యక్తమైంది. ఇలా రాహుల్ ఇమేజ్ గతంలో కంటె ఓ 30 శాతం దాకా పెరిగిందనీ, దానివల్ల కాంగ్రెస్‌కు మరికొన్ని సీట్లు లభించినా, అధికారంలోకి రావడానికి ఈ ప్రయత్నం చాలదనీ విశ్లేషకుల నుంచి వినిపిస్తోంది. గత రెండు సాధారణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అతి తక్కువ సీట్లు మాత్రమే పొందగలిగింది. 2014లో కేవలం 44సీట్లు మాత్రమేరాగా, 2019లో 52వరకేపెరిగాయి. ఈ పాదయాత్రవల్ల పార్టీ ఇమేజ్ బాగా పెరిగి ఉంటే సీట్ల సంఖ్య 100 వరకు వెళ్లేదనీ, కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదనీ విశ్లేషకులు అంటున్నారు. పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను నివారించడానికి రాహుల్ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప సీట్లుపెరిగే అవకాశం తక్కువ. పార్టీ నుంచి సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలోనే జారిపోయారు. బిజెపి ఆకర్షణ వారిపై చాలా ఎక్కువే పనిచేస్తోంది. అందుకే కాంగ్రెస్‌కు సీట్లు పెరగాలంటే జనం మధ్య తిరగడంతోపాటు, పార్టీలో కుమ్ములాటలను తగ్గించడానికి రాహుల్ ఎక్కువ కృషి చేయవలసి ఉంటుంది. ప్రతిపక్ష ఐక్యతకు రాహుల్ చేసిన యత్నాలు కూడా పెద్దగా ఫలించినట్లు లేదు. మొత్తం మీద రాహుల్ మొదటిసారి జరిపిన ఈ సుదీర్ఘ పాదయాత్ర ఆయన ఇమేజ్‌ను పెంచిందిగాని, పార్టీ ఇమేజ్‌ను తగినంత పెంచలేకపోయిందనే అభిప్రాయమే వినిపిస్తోంది. పార్టీ ఇమేజ్ పెంచాలంటే రాహుల్ మరింత వ్యూహాత్మకంగా ముందుకు కదలవలసి ఉంది. ●

# 'సెంచరీ' డేస్ ప్రధానికి ముందున్న సవాళ్లు!

బ్రిటన్

ప్రపంచదేశాలను ఒకప్పుడు ఏలిన సామ్రాజ్యం ఇపుడు సంస్కరణల బాటపట్టి అంతర్గతంగా రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడుతోంది. ఆర్థికరంగ నిపుణుడు, మేధో సంపత్తి పుష్కలంగా ఉన్న వ్యక్తిని ఎన్నుకున్న బ్రిటన్‌లో ఇపుడు వేతనాలు చెల్లింపులు, తమకు బకాయిలు చెల్లించాలంటూ రోడ్డెక్కేపరిస్థితి తలెత్తింది. ఒకప్పుడు వలస రాజుల పేరిట బ్రిటన్ రాజరిక పాలకులు దేశాలకు దేశాలే ఏలిన వ్యవస్థలను కలిగి ఉన్నారు. ప్రపంచంలోని మూడొంతుల భాగాన్ని తమ గుప్పెట్లో సంధించుకుని పాలన సాగించిన ఘనత బ్రిటన్ రాజరిక వ్యవస్థకు ఉంది. ఎప్పుడయితే యూరోపియన్ కూటమి నుంచి వేరుపడి స్వతంత్ర దేశంగా భాసిల్లాలని బ్రిటన్ భావించిందో అప్పటినుంచి ఆ దేశంలో అంతర్గత సంక్షోభం మొదలయింది. డేవిడ్ కామెరూన్ ఆపై థెరిస్సామే, ఆ తర్వాత బోరిస్‌జాన్సన్ వెనువెంటనే లిజ్‌ట్రస్ ఇపుడు భారతీయ మూలాలున్న రిషిసునక్‌లు ఇలా వరుసవెంబడి పాలన పగ్గాలు చేపట్టారు. బ్రిటన్ ఆర్థిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతోపాటు దేశంలో కొన్ని సంస్కరణల ద్వారా పన్నులు తగ్గిస్తామని, పన్నుల్లో కోతలు విధిస్తామని చెప్పిన గత ప్రధాని లిజ్‌ట్రస్‌పట్ల పాలకపక్ష పార్టీ కన్సర్వేటివ్‌ల్లోనే అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఫలితంగా ఆమె తనంతతానుగానే రాజీనామా సమర్పించి ప్రధాని పదవిని వదులుకుంది. అసలు ప్రధాని ఎన్నికకు సుదీర్ఘ విధివిధానాలున్న బ్రిటన్‌లో ఇపుడు రాజకీయ అస్థిరతతోపాటు ఆర్థిక అస్థిరత కూడా చోటుచేసుకుంది. బ్రిటన్ కరెన్సీ పౌండ్ గణనీయంగా తగ్గుతున్నది. ఉక్రెయిన్ మద్దతుగా ప్రకటించిన తర్వాత బ్రిటన్ ఆర్థిక పరిస్థితి కొంతమేర బీటలు వారినట్లే భావించాలి. యూరోపియన్ కూటమి దేశాల్లో యుద్ధవాతావరణం, పౌండ్ విలువలు పడిపోవడం, ఎన్నికల్లో పార్టీ ఓటమి, ఆర్థిక సంక్షోభం వంటి సవాళ్లు ఉన్నా ప్రధాని పదవిని చేపట్టిన రిషిసునక్ దేశానికి సేవచేయడమే నాధర్మం అంటూ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా పాలనా పగ్గాలు చేపట్టి వందరోజులు పూర్తిచేసుకున్న ఆయన

గన్ని మోహన్

ఇపుడు బ్రిటన్ ఆర్థికవ్యవస్థలోను, పాలనాపరంగాను సంస్కరణలవైపే మొగ్గుచూపిస్తున్నారు. బ్రెగ్జిట్ అనంతరం ఇపుడు బ్రిటన్‌కు సొంత పారిశ్రామిక విధానంతోపాటు పెట్టుబడుల సమీకరణ కూడా అవసరం. అలాగే ప్రత్యేకించి ఐరోపా కూటమితో ఉన్న సంబంధాలను కూడా పునరుద్ధరించుకోవాలి. గత వైభవాలు ఇప్పటికీ కొనసాగుతాయన్నది రిషిసునక్‌కు సందేహమే. అయినా కూడా ప్రధానిగా తన విద్యుక్త ధర్మం పాటించాల్సిందే. ప్రధాని అంటేనే ఇపుడున్న



రిషిసునక్

పరిస్థితుల్లో పీడకల ఉద్యోగం అయినా కూడా తాను ఒక వైవిధ్యంతో పనిచేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చ గలనన్న నమ్మకం నాకుందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కన్సర్వేటివ్ పార్టీలోని ఇద్దరు అగ్రనేతల పన్నుల వ్యవహారాలపై వివాదాలు చెలరేగుతున్న సమయంలో రిషిసునక్ వైఖరికి ప్రాధాన్యత ఏర్పడింది. తన పన్ను వివరాలను వెల్లడించడానికి, తన ఆర్థిక వివరాలను పారదర్శకంగా ఉంచుతానని ఆయన స్పష్టం చేస్తూ ఇతర ఎంపిలను కూడా అదేతరహాలో వెళ్లాలన్న సంకేతాలిచ్చారు. దీనితో ఇపుడు కన్సర్వేటివ్ ఎంపిల్లో కొందరికి ఈ విధానం సుతరామూ ఇష్టంలేదు. గత ఏడాది అక్టోబరు 25న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ వచ్చే ఏడాదికి ప్రధానంగా ఐదు లక్ష్యాలే తనముందున్నాయని ప్రకటించారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆర్థికరంగం వృద్ధి, రుణభారం తగ్గింపు, జాతీయ ఆరోగ్యసేవల నిరీక్షణ జాబితాను తగ్గించడం, అక్రమ వలసల నిరోధం వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. అంతేకాకుండా బ్రిటన్‌లో ఉపాధి కల్పన పెంపు, విదేశీయులకు విద్యావకాశాలకు వీసాలను పెంచడం వంటి వాటితో రాబడులను పెంచుకోవడం కూడా ఆయన ముందున్న కర్తవ్యంగా నిలిచింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్‌ఆఫ్ కామన్స్‌కు ఎంపిగా ఎన్నికైన సునక్ భగవద్గీతపై ప్రమాణం చేసారు. తనకు హిందూత్వంపై ఎంతో నమ్మకం ఉందని అన్నారు. ప్రజల్లో పారదర్శకతను పెంచేందుకు ముందు తానే పాటిస్తానని చెప్పారు. ముందు ఆరోగ్యరంగంలో పనిచేసే నర్సులకు జీతాలు పెంచాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా బ్రిటన్ కార్మికరంగం కూడా ఇపుడు రోడ్లపైకి వస్తోంది. తమకు జీతాలు పెంచాలని కొందరు, తమకు వేతనాలు చెల్లించడం లేదని మరికొంద రు రోడ్డెక్కారు. ఇలాంటి పరిస్థితులు సర్వసాధారణమే అయినప్పటికీ బ్రిటన్ ప్రజలకు ఎంతో సున్నితమైన అంశాలు. ప్రతిసారి బడ్జెట్‌లో ప్రజలకు ఏమేమి మౌలికసదుపాయాలు కల్పించారన్నదే అందరూ ఆసక్తితో చూస్తుంటారు. కరోనా సమయంలో ఆనాటి ఆర్థిక మంత్రిగా అమలుచేసిన ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. బ్రిటన్ వ్యవస్థలో అతిస్వల్ప కాలం అంటే కేవలం 45 రోజులు మాత్రమే పని చేసిన లిజ్‌ట్రస్ స్థానంలో అటు పార్టీ ఎంపిలు, ఇటు పౌరులు కూడా రిషిసునక్ అయితేనే సమంజసంగా ఉంటుందని భావించారు. ఎలాంటి పోటీలు ఎదురైనా కూడా కన్సర్వేటివ్ పార్టీ ఎంపిలు సమావేశంలో రిషిసునక్‌కే మొగ్గుచూపించారు. అంతేకాకుండా పార్టీపరంగా కూడా సుమారు మూడులక్షలకుపైగా ఉన్న కేడర్ రిషిసునక్ వైపే మొగ్గుచూపించింది. ఇపుడున్న విపత్కర పరిస్థితుల్లో రిషిసునక్ అమలు చేసే విధానాలే కీలకం కానున్నాయి. బ్రెగ్జిట్ అనంతర వ్యవస్థను పరిరక్షించుకోవడంతోపాటు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించి మళ్లీ ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భాసిల్లాలంటే ఇపుడు ప్రధాని పదవిలో కొనసాగుతున్న భారతీయ మూలాలున్న ఆర్థిక మేధావి ముందడుగులే కీలకం అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ●

# పెరుగుతున్న ఆర్థిక అసమానతలు.. తరుగుతున్న జీవన ప్రమాణాలు

ప్రపంచంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇది ఏ ఒక్క దేశానికో పరిమితం కాలేదు. అగ్రరాజ్యాల్లో కూడా ఇదేధోరణి కొనసాగుతున్నది. కొవిడ్ తర్వాత అనేక దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. పేద, మధ్య తరగతి ప్రజలు చాలా దారుణమైన ఆర్థిక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తితగ్గిపోయింది. ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరుకుంటున్నది. అనేక దేశాలు ఆహారసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. అప్పులుపుట్టక కొన్నిదేశాలు అగచాట్లు పడుతున్నాయి. ఐ.ఎమ్.ఎఫ్ లాంటి సంస్థల చెంత దాసోహమంటున్నాయి. ఇంతటి తీవ్రమైన ఆర్థికసంక్షోభ సమయంలో ప్రజలంతా దిక్కుతోచని స్థితిలో గుప్పెడు మెతుకుల కోసం నానాఅగచాట్లు పడుతుంటే ప్రపంచంలో కుబేరుల సంఖ్యమాత్రం పెరిగిపోతున్నది. ఇది ఎలాసాధ్యమో అర్థంకావడం లేదు. తమ తెలివి తేటలే తమ వ్యాపారానికి పెట్టుబడిగా అభివర్ణించుకునే అతికొద్ది మంది స్వయం ప్రకటిత మేధావులు 800కోట్ల జనాభాను, విద్యాధికుల మేధా సంపత్తిని, యువశక్తిని ప్రశ్నార్థకం చేస్తున్నారు. ప్రపంచంలోని సంపదంతా కేవలం అతి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం రాబోవు విపత్కర పరిస్థితులను తేటతెల్లంచేస్తున్నది. 2020వ సంవత్సరం నుండి ఇప్పటివరకు పెరిగిన అదనపు సంపద 42 ట్రిలియన్ల డాలర్లకుపైగా ఉంది. ఈ సంపదంతా కేవలం ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకరించబడింది. ప్రపంచంలోని కుబేరులు చెల్లించే స్వల్పశాతం పన్నులతో దాదాపు200కోట్ల మంది ప్రజల పేదరికాన్ని పారద్రోలవచ్చని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడిస్తున్నది. 99 శాతం ప్రజల వద్ద ఉండవలసిన సంపదకేవలం ఒక శాతం కుబేరుల గుప్పెట్లో ఉండడం అత్యంత అమానుషత్వం. భారతదేశంలో కూడా ఇలాంటి పరిస్థితులే కానవస్తున్నాయి. వీటిని సరిదిద్ది ప్రజలను ఆర్థిక అసమానతల నుండి కాపాడాలి. భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించి ఏడున్నర దశాబ్దాలు గడిచినా ఇంకా వర్ధమాన దేశంగానే పరిగణించబడుతున్నది. దేశంలో కుబేరుల సంఖ్య పెరుగుతున్నది. త్వరలో వీరి సంఖ్య 200లకు చేరుకునే అవకాశంఉంది. 140కోట్ల జనాభాకు సరిపడా సంపదలో అత్యధిక భాగం కేవలం ఒక్కశాతం మంది కుబేరుల భోషాణాల్లో మూలుగుతున్నది. భారతదేశంలో ట్రిలియన్ల కొద్దీసంపద పోగేసుకున్న కుబేరులు దేశానికి ఒరగబెడుతున్నదేమిటి?దేశ అభివృద్ధిలో వీరి భాగస్వామ్యమెంత? వీరుప్రభుత్వానికి కడుతున్న పన్నులు మూడుశాతానికి మించిలేవు. మూడొంతుల జనాభా పేదరికంలోకి జారిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. కేంద్రప్రభుత్వానికి లభిస్తున్న పన్నుల్లో సగానికిపైగా పేదలు, మధ్య, దిగువ మధ్యతరగతి ప్రజలే భరిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడల్లా పేదలే వివిధ రూపాల్లో అత్యధికంగా పన్నులు కడుతున్నారు. ప్రభుత్వాలు తమ తప్పిదాలతో ఆర్థికంగా దివాలా తీస్తే దానికి మూల్యం సామాన్య ప్రజలు చెల్లించవలసి వస్తున్నది. ప్రపంచంలో అత్యంత ధనికుల జాబితాలో మూడవస్థానం సంపాదించిన అదానిపై నిజాయితీగా పన్నులు వసూలు చేస్తే లక్షన్నర నుండి రెండు లక్షల కోట్ల సంపద సేకరించవచ్చునని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఎల్.ఐ.సి వంటి ప్రభుత్వరంగ సంస్థలు కూడా అదానీ గ్రూపులో పెట్టుబడులు పెట్టిన సంగతి విదితమే. ప్రజలు పన్నుల రూపంలో కట్టే ధనమంతా వివిధ రూపాల్లో కుబేరుల హస్తగతం కావడం దురదృష్టకరం. ఒకవైపు అధికశాతం మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. సన్న, చిన్నకారు రైతులు అప్పుల బాధపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు రుణాల మాఫీచేస్తే నానా యాగీ చేస్తున్న ఆర్థిక మేధావులు కుబేరులకు అప్పనంగా లక్షల కోట్ల బాకీలను మాఫీ చేస్తుంటే నోరు మెదపరెందుకు? కార్పొరేట్ సంస్థలు దివాలా తీస్తున్నప్పుడల్లా వారికి రుణమాఫీలు, ప్రోత్సాహకాలు, వివిధ రూపాల్లో రాయితీలు కల్పించడం ఎంతవరకు సబబు?

సుంకవల్లి సత్తిరాజు

అడ్డదారుల్లో అడ్డగోలుగా సంపాదించడం, తమ కంపెనీ షేర్ల ధరలు పెరిగినట్లు కృత్రిమ వాతావరణం సృష్టించి వాటిని కొనేట్టు ఆర్థికవ్యూహాలు పన్ని తర్వాత షేర్లు పతనం కావడంతో షేరుహోల్డర్లు మునిగిపోవడం, మోసంచేసిన ప్రబుద్ధులు విదేశాలకు చెక్కేయడం సహజంగా జరిగే తంతు. భారతదేశానికి త్వరలో ముగియనున్న ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకు లభించిన జిఎస్టీ ఆదాయం సుమారు 15 లక్షల కోట్ల రూపాయల్లో



50 శాతం సామాన్యులు చెల్లించిన పన్నుల నుండే లభించింది. ఇందులో టాప్ 10కుబేరుల నుంచి లభించింది కేవలం మూడు శాతం మాత్రమే. ఇదేనా ఈ కుబేరులు దేశానికి చేస్తున్న సేవ? వీరు నిర్వహిస్తున్న వ్యాపార సౌధాల్లో పనిచేసే ఉద్యోగులకు చెల్లిస్తున్న వేతనమెంత? శ్రమదోపిడీ ఎంత? ప్రభుత్వానికి చెల్లించే పన్నులను కూడా ఎగవేసే వీరు కేవలం పేరుకు మాత్రమే కుబేరులు. మానసికంగా కుచేలురు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. కృత్రిమ సంపద సృష్టించి ప్రజలను మాయచేసి, షేర్లను అధికధరలకు విక్రయించి, అంతిమంగా అమాయక ప్రజలను బలిచేసే క్రీడావిన్యాసం విశృంఖలంగా కొనసాగుతున్నది. పేకమేడ లాంటి వ్యాపార సామ్రాజ్యాలను చూసి భ్రమించి, బ్యాంకులు ఇబ్బడిముబ్బడిగా అప్పులివ్వడం ప్రభుత్వాలు అప్పనంగా వారి రుణాలను మాఫీచేయడం ప్రజల పన్నులతో సమకూరిన వేలాది కోట్ల రూపాయల సంపదను కుబేరుల హస్తగతం చేయడం, ప్రజల ఆర్థిక స్థితిగతులను గమనించకుండా ఎడాపెడా పన్నుల భారంమోపడం వలన దేశం ఏరకంగా ప్రగతి సాధిస్తుంది? ప్రజల కష్టాలు ఎలా తీరుతాయి? ఇది బిలియన్ డాలర్ల ప్రశ్న.కాదు, కాదు ట్రిలియన్ డాలర్ల ప్రశ్న. ట్రిలియన్ల కొద్దీ డాలర్లను సంపాదించిన కుబేరులు దేశంలో కూటికోసం నానా అగచాట్లు పడే సగటు జీవుల ఆక్రందనలు వినే వారెవరు? వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే వారెవరు? కుబేరుల సంఖ్య పెరిగితే దేశంగాని, ప్రపంచ గాని అభివృద్ధి సాధించినట్లా? ప్రజలు జీవించడానికి కనీస సౌకర్యాలు లేనిపరిస్థితుల్లో విద్యకు, ఉపాధికి దూరమైన నేపథ్యంలో అభివృద్ధి ఎలాసాధ్యం? ఒకసారి మేధావులు ఆలోచించాలి. ప్రభుత్వ పెద్దలకు తగిన సూచనలు అందించాలి. నిజమైన సంపద సృష్టించడానికి ప్రయత్నించాలి. ప్రశ్నించే గొంతులను నులిమేస్తే చైతన్యాన్ని చంపేస్తే మరో 75ఏళ్లు గడిచినా దేశం జనాభాపరంగా ముందంజలో ఉండవచ్చునేమో కానీ అభివృద్ధిపరంగా అగ్రరాజ్యాల సరసన చేయడం అసాధ్యం. కృత్రిమ సంపద సృష్టించి, ప్రపంచ కుబేరుల్లో మూడవస్థానం సంపాదించి, తీరా లోగుట్టు తెలిసిన తర్వాత 11వ స్థానానికి దిగజారిపోయిన అదానీవంటి వారిని నమ్మి మోసపోవడం ప్రజల అమాయకత్వం కావచ్చు. కాని నిజానిజాలు గ్రహించకుండా అదానీ గ్రూపులో పెట్టుబడులు పెట్టడం ప్రభుత్వరంగ సంస్థ ఘోరమైన తప్పిదం. ఇకనైనా ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించరాదు. హవాలమార్గంలో విదేశాలకు తరలిస్తున్న నల్లధనం వెలికి తీయాలి. మనీ ల్యాండరింగ్‌కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. కుబేరుల వద్ద మూలుగుతున్న సంపదకు సక్రమంగా పన్నులు వసూలు చేస్తే దేశంలో పేదరికం కొద్ది సంవత్సరాల్లోనే మాయమవుతుంది. ట్రిలియన్ల డాలర్లసంపదతో తులతూగుతున్న అక్రమార్జనపరుల సంపదతో దేశంలో అందరికీ విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించవచ్చు. కేంద్రం 2023-24 సంవత్సరానికి నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పెద్దగా ఆశాజనకంగా లేదు. రుణసహాయాన్ని పెంచడం మినహా ఒరిగింది శూన్యం. తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితులే లేని నేటి కర్షక జీవితంలో నూతన బడ్జెట్‌రైతులకు అనుకూలంగా ఉంటుందనిఆశించి, భంగపడిన మాటవాస్తవం. వ్యవసాయంలో యాంత్రీకరణ జరగాలని అనుకోవడంలో తప్పులేదు. యాంత్రీకరణ వలన పెరిగే ఖర్చులను తట్టుకునే శక్తి రైతులకులేదు. కార్పొరేట్ రంగాలకు ఎలా రాయితీలు కల్పిస్తున్నారో అదేవిధంగా కర్షకులకు భారీ ప్రోత్సహకాలు అందించాలి. వ్యవసాయరంగంలో వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టే ముందు రైతులను బ్యాంకు రుణాల నుండి పూర్తిగా విముక్తి కలిగించాలి. ప్రస్తుతం రైతులకు ఇచ్చే కొద్దిపాటి సహాయం వలన ఎలాంటి ప్రయోజనం లేదు. ఆరు వేల నుంచి పదివేలు అంటూ ఊరిస్తూ చేసే ఇలాంటి సహాయాలు రైతులను అవమానించడమే. ఇకనైనా రైతాంగానికి చేసే సహాయాల్లో భారీతనం కనిపించాలి. ఒకవైపు వేలకోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్ రంగాలకు ధారబోస్తూ ఎందుకూ కొరగాని స్వల్ప విదిలింపులతో అన్నదాతకు ఏదో ఒరగబెడుతున్నామనే భావన ప్రజల్లోకల్పించవద్దు. ప్రపంచమంతా ఆర్థికమాంద్యంతో సతమతమవుతున్నా ఒక్కపూట పొట్టకోసం వివిధ దేశాల్లో అరాచక పరిస్థితులు ఏర్పడినా, ఆహార సంక్షోభంతో పలు దేశాలు అల్లాడుతున్నా, భారతదేశం మాత్రం ఇలాంటి పరిస్థితులను అధిగమిస్తూ చాలావరకు భద్రంగాఉందంటే దానికికారణం వ్యవసాయరంగం. ప్రజలకు ఆహార ధాన్యాలకు లోటు లేకుండా చేస్తూ, తాను ఆర్థికంగా చితికిపోయినా దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతను విస్మరించడం తగదు. ప్రభుత్వ విధానాలుమారాలి. కుబేరులకు కొమ్ముకాసే ధోరణి విడనాడాలి. ధరలను నియంత్రించాలి. పేదలపై పన్నుభారం తగ్గించాలి. విదేశాల్లో మూలుగుతున్న అవినీతి సంపదను వెలికి తీయాలి. ఆర్థిక అసమానతలు లేని భవిష్య భారతానికి రూపకల్పన చేయాలి. ●

# సింగపూర్‌కు తరలి వెళుతున్న చైనా సంపన్నులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అలీ బాబా గ్రూప్ అధినేత జాక్‌మా చైనా కుబేరుల్లో ఒకరు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపై మాట తూలినందుకు అక్కడి ప్రభుత్వం కక్షగట్టింది. ఆయన వ్యాపారాలపై ఉక్కుపాదం మోపింది. దీంతో భారీగా సంపదను కోల్పోవడమే గాక పరాయి దేశమైన జపాన్‌లో తలదాచుకోవాల్సి వచ్చింది. రేపు ఇదే పరిస్థితి తమకెందుకని చైనా కుబేరులు సందేహిస్తున్నారు. దీంతో సింగపూర్‌కు మకాం మార్చేస్తున్నారు. వ్యాపారాల్లో ఇన్నాళ్ల కూడబెట్టుకున్న సంపదను కాపాడుకునేందుకు సింగపూర్‌కు వెళ్లిపోతున్నారు. ఇటీవల చైనాకు చెందిన సంపన్న వర్గాలు సింగపూర్ తరలిపోతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. టెక్ బిలియనీర్లు, కుబేరులపై అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండడం, అణచివేతలకు పాల్పడుతుండడం, మూడేళ్ల జీరో కొవిడ్ పాలసీ కారణంగా వారు పన్నుల స్వర్గధామంగా ఉన్న సింగపూర్‌కు పయన మవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు సింగపూర్కుఉ టికెట్లు బుక్ చేసుకున్నారని తెలిసింది.

సింగపూర్‌లో గత ఆరు దశాబ్దా లుగా ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంది. అక్కడ కార్మిక సమ్మెలు, వీధుల్లో ఆందోళ నలపై నిషేధం ఉంది. పన్నుల శాతం కూడా చాలా తక్కువ. దీనికి తోడు చైనా వాసులే ఎక్కువగా సింగపూర్‌లో నివసిస్తుండడం కలిసొచ్చే అంశం. దీంతో ఎక్కువ మంది సంపన్నులు సింగపూర్‌ను గమ్యస్థానంగా మార్చుకుంటున్నారట. సింగపూర్‌లో ఖరీదైన గృహాల్లో నివసిస్తూ, ఖరీదైన కార్లలో తిరుగుతూ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్నారని సింగపూర్‌లోని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపై అక్కడి బిలియనీర్లకు నమ్మకం లేకపోవడమే సింగపూర్ తరలిపోవడానికి ముఖ్య కారణమంటున్నారు. జాక్‌మా వంటి పరిస్థితి తమకొద్దని రాబోయే తరాల వారికి సంపదను అందించిన వారమవుతామని చైనా సంపన్నులు భావిస్తున్నారు. నేను ఇక్కడే ఉంటే నా సొమ్ము నాదే అవుతుంది అని ఓ చైనా సంపన్నుడు వ్యాఖ్యానించడం బట్టి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చైనాకు చెందిన అతిపెద్ద హాట్‌పాట్ చైనా హైదిలావ్ వ్యవస్థాపకుల్లో ఒకరు ఇటీవలే సింగపూర్‌లో కుటుంబ కార్యాలయాన్ని తెరిచారు.

సాధారణంగా కోట్ల రూపాయల వ్యాపారాలు చేసే సంపన్న కుటుంబాలు, తమ కోసం ఏర్పాటు చేసుకునే ప్రైవేట్ వెల్త్ మెనేజ్‌మెంట్ కంపెనీలనే కుటుంబ కార్యాలయాలుగా పేర్కొంటారు. ఆ కుటుంబానికి దేశ, విదేశాల్లో ఉన్న పెట్టుబడులను ఈ కార్యాలయం పర్యవేక్షిస్తుంది. కుటుంబ సంపదను మరింత పెంచి తర్వాతి తరాలకు అందించటం వీటి అసలు లక్ష్యం. 2020లో సింగపూర్‌లో 400 కుటుంబ కార్యాలయాలు ఉండగా, 2021 నాటికి ఆ సంఖ్య 700కు చేరింది. త్వరలోనే ఈ సంఖ్య 1500కు చేరబోతోందని సింగపూర్‌లోని ఓ ప్రైవేట్ వెల్త్ మెనేజ్‌మెంట్ కో హెడ్ అంచనా వేశారు. కొత్తగా ఏర్పాటయ్యే ప్రతి రెండు కుటుంబ కార్యాలయాల్లో ఒకటి చైనాకు చెందిన సంపన్నులే ఏర్పాటు చేసినా తాను ఆశ్చర్యపోనని పేర్కొన్నారు. మరోవైపు చైనా, వాషింగ్టన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు సైతం చైనా కుబేరులను కలవరపెడుతున్నాయని పలువురు ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.

# బాల్యవివాహాలపై అసోం ఉక్కుపాదం

## 2259 మంది అరెస్టు, నాలుగువేలకు పైగా కేసులు నమోదు




**గువాహతి, ఫిబ్రవరి 4:** బాల్యవివాహాలపై అస్సోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భారీ ఎత్తున అరెస్టుచేస్తుండటంతో ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయింది. ఇప్పటివరక 2250 మందిని పోలీసులు అరెస్టులుచేసారు. ధుబ్రిజిల్లాలోమరింత ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మహిళలే పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలుచేపట్టారు. వెంటనే అరెస్టుచేసిన తమ భర్తలు, కుమారులను విడుదలచేయాలనివారు పట్టుబట్టారు. తమర్హపోలీస్‌స్టేషన్ ఎదుట తీవ్రనిరసన వ్యక్తంచేసారు. ఇప్పటికిప్పుడు ఒక్కశనివారంరోజునే అస్సోం పోలీసులు 139 మందిని అరెస్టులుచేసారు. వెంటనే తమకుటుంబసభ్యులను విడుదలచేయాలనికోరారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ముందురోజే బాల్యవివాహాలపై ఉక్కుపాదంమోపుతామని, వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మరో ఆరురోజులపాటు ఈ కఠిన కార్యాచరణ అమలవుతుందన ఇకూడాప్రకటించారు. ఇప్పటివరకూ 2257 మందిని పోలీసులు అరెస్టుచేసారు. కేవలం పురుషులనే ఎందుకు అరెస్టులుచేస్తున్నారని, దీనివల్ల మాకు రోజువారి భృతి కొరవడుతోందని మహిళలు నిరసన తెలుపుతున్నారు. బార్పేటనుంచి వచ్చిన మహిళ నిరసనలో పాల్గొంటూ తన కొడుకు ఒక మైనర్ బాలికను లేపుకుని పోయాడని, ఆతడు తప్పుచేసాడని, అయితే నా భర్తను ఎందుకు అరెస్టుచేయాలని ప్రశ్నించింది. మాకోడలికి పెళ్లినాటికి 17 ఏళ్ల వయసుందని, ఇపుడు ఆమెకు 19 ఏళ్ల ఐదునెలలవయసుందని, ఇపుడు గర్భవతి అని భర్తను అరెస్టుచేస్తే ఇపుడు ఆమెను ఎవరుచూస్తారని ప్రశ్నించారు. మొత్తం 2257 మందిని అరెస్టుచేసిన అస్సోం పోలీసులు 4004 కేసులునమోదుచేసారు. ఈ జాబితాలో ఎనిమిదివేలమందికిపైగా నిందితులున్నారని, ఈ స్పెషల్‌డ్రైవ్ కొనసాగుతుందని ప్రకటించారు. అలాగేపోలీసులు 51 మంది పురోహితులు, ఖాజీలను కూడా అరెస్టుచేసినట్లు తెలిపారు. వీరంతా మతపరంగా ఈ శుభకార్యాలునిర్వహించారన్నారు. బిశ్వనాథ్‌జిల్లాలోనే 137 మంది అరెస్టుకాగా ధుబ్రిలో 126, బక్సాలో 120, బార్పేటలో 114, కోక్రజార్‌లో 96 మందిని అరెస్టులుచేసినట్లు తెలిపారు. 14 ఏళ్లలోపు మైనర్లను వివాహంచేసుకుంటే వారిని పోక్సో చట్టంకింద చర్యలు తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. 2006 బాల్యవివాహాల రద్దుచట్టం కింద 14నుంచి 18 ఏళ్లలోపు వారిని పెళ్లిచేసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలనినిర్ణయించారు. మహిళలకు జరుగుతున్న ఈ అన్యాయంపై సిఎం హిమంత బిశ్వశర్మ కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నారు. శిశుమరణాలు అస్సోంలోనే ఎక్కువ సంభవిస్తున్నాయి. బాల్యవివాహాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. రాష్ట్రంలో రిజిష్టరు అవుతున్న వివాహాల్లో 31శాతం బాల్యవివాహాలేనని తేలింది.

# భారత్‌తో సవాల్ వద్దు

## అదానీ పతనంపై పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా



**ముంబయి, ఫిబ్రవరి 4:** ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటారు. వర్తమాన అంశాలు, హాస్యం పండించే దృశ్యాలు, స్ఫూర్తి నింపే వాక్యాలు నెట్టింట్లో షేర్ చేస్తుంటారు. తాజాగా అదానీ గ్రూప్ షేర్ల పతనంపై స్పందించారు. పరోక్షంగా ఆ సంస్థకు మద్దతుగా మాట్లాడారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా ఉండాలని భావిస్తున్న ఆశయాలను ప్రస్తుతం వ్యాపార రంగంలో ఎదురవుతున్న సవాళ్లు దెబ్బతీస్తాయా? అని అంతర్జాతీయ మీడియా ఊహాగానాలు చేస్తోంది. నేను నా జీవిత కాలంలో భూకంపాలు, కరవుకాటకాలు, యుద్ధాలు, ఉగ్రదాడులు, మాంద్యం పరిస్థితులను చాలినన్ని చూశాను. వాటిని చూసిన అనుభవంతో నేను చెప్తున్నాను. ఎప్పుడూ భారత్‌కు సవాళ్లు విసరకండి అని మహీంద్రా ట్వీట్ చేశారు. వేల సంవత్సరాల నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న భారతదేశం ఏనాడు చెక్కుచెదరకుండా ముందుకు దూసుకుపోతున్న విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి.

ఈ వ్యవహారం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపేందుకు గౌతమ్ ఆదానీ పలు చర్యలకు ఉపక్రమించినట్లు బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. ఈ మేరకు రుణదాతలతో చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. రుణ చెల్లింపులను ముందుగానే చేసేసి తనఖా పెట్టిన షేర్లను విడిపించుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు - 21 మందితో కాంగ్రెస్ జాబితా

**కోహిమా, ఫిబ్రవరి 4:** నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రధాన రాజకీయపార్టీ కాంగ్రెస్ 21 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. దిమాపూర్‌వన్‌నుంచి రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌కె.థేరిని పోటీకి దించుతోంది. కేంద్రఎన్నికల కమిటీ సమావేశం అనంతరం పార్టీ చీఫ్ మల్లి ఖార్జున్‌ఖర్గే ఈ జాబితాను రాష్ట్ర కమిటీకి విడుదలచేసారు. కేంద్ర ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలోనే రాష్ట్రంలో ఎన్నికలకు జాబితాను రూపొందిస్తున్నట్లు వెల్లడయింది. పిసిసి చీఫ్‌తోపాటే ఇతర అభ్యర్థులు ఎస్ అమెంతో చిస్టిని దిమా పూర్‌రెండో నియోజకవరనం లాసుష్‌ను దిమా పూర్ మూడో నియోజ కవర్గం, అకవి జిమ్మోమిని ఘాస్పాని ఒకటో నియోజకవర్గం, రోజి థామ స్‌ను ఎస్‌టి నియోజకవర్గం టెన్నీ నుంచి పోటీకి దించుతున్నట్లు ప్రకటించింది.

# ప్రపంచదేశాల్లో 67.61కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 67.70 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 4:** ప్రపంచదేశాల్లోకరోనా తన జూలు విదిలిస్తూనే ఉంది. చిన్న చిన్న దేశాల్లో అయితే వాక్సిన్ సక్రమంగా పంపిణీ కాకపోవడంతో ఈ వైరస్ భయాలు మరింతపెరిగాయి. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 67.61 కోట్లమందికికరోనాసోకి 67.70 లక్షలమంది చనిపోయారు. మరో 41,705 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.49 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.07లక్షలమందిచనిపోయారు. మరో 6501 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.88 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.36 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16 లక్షలమందిచనిపోయారు. మరో 8520 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.95 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.31 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 15.30 లక్షలవరకూ మరణాలు సంభవించాయి. మరో 15,832 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా కేసులునమోదుకాగా మరో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,227 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.58కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,29,925 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి వైరస్ సంక్రమించి 2,58,523 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,56,673 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్ల మందికిపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 25,446 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాక మరో 1.36 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# అమెరికాలో రెండో నిఘా బెలూన్

## గుబులు పుట్టిస్తున్న చైనా గూఢచర్యం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** చైనాకు చెందిన నిఘా బెలూన్లు అగ్రరాజ్యం అమెరికాకు గుబులు పుట్టిస్తున్నాయి. మోంటానా రాష్ట్ర గగనతలంలో ఓ భారీ బెలూన్ కనిపించగా తాజాగా లాటిన్ అమెరికాలో మరో దాన్ని గుర్తించినట్లు పెంటగాన్ వెల్లడించింది. లాటిన్ అమెరికా గగతలం మీదుగా ఓ బెలూన్ ప్రయాణిస్తున్నట్లు సమాచారం అందింది. అది చైనాకు చెందిన మరో గూఢచర్య బెలూన్ అని మేం అంచనా వేస్తున్నాం. ప్రస్తుతానికి ఇంతకంటే సమాచారం లేదు అని పెంటగాన్ మీడియా కార్యదర్శి బ్రిగేడియర్ జనరల్ ప్యాట్ రైడర్ వెల్లడించారు. బెలూన్ మూడు బస్సుల పరిమాణంలో ఉన్నట్లు పెంటగాన్ తెలిపింది. ఇది మరికొన్ని రోజుల అమెరికా గగనతలంలోనే ప్రయాణించే అవకాశాలున్నట్లు వెల్లడించింది. బెలూన్ ప్రయాణాన్ని ట్రాక్ చేస్తున్నాం. ఇందులో నిఘా సామర్థ్యమున్న పేలోడ్‌లు ఉండవచ్చని అంచనా వేస్తున్నాం. ప్రస్తుతం ఇది తూర్పు వైపుగా పయనిస్తోంది అని రైడర్ వెల్లడించారు. ఈ బెలూన్‌ను కూల్చేయాలా లేదా అన్నదానిపై చర్చలు జరుగుతున్నట్లు పెంటగాన్ వెల్లడించింది. ఈ బెలూన్ ఉత్తర అమెరికా రాష్ట్రాల్లోని భద్రతాపరంగా సున్నితమైన స్థావరాల మీదుగా ప్రయాణిస్తుండటం కలవరపెడుతోంది. బెలూన్ ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్‌కు పెంటగాన్ సమాచారమిచ్చింది.



పరిస్థితులను ఆయన ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అయితే ఈ వివాదంపై స్పందించిన చైనా అది ఒక పౌర గగననౌక అని తెలిపింది. వాతావరణ పరిశోధనల కోసం దానిని తామే ప్రయోగించామని, గాలుల ప్రభావంతో దశ తప్పి అమెరికా గగనతలంలోకి వచ్చిందని వివరించింది. దీనిపై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కెరీన్ జీన్ పెర్రీ స్పందిస్తూ చైనా పొరబాటును అంగీకరించొచ్చు. కానీ మా గగనతలంలోకి ఈ బెలూన్ రావడం మా సార్వభౌమ త్వాన్ని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే. దీన్ని మేం ఎన్నటికీ అంగీకరించబోం అని వెల్లడించారు. అమె రికా, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ఈ నిఘా బెలూన్ ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. అణు క్షిపణుల ప్రయోగ కేంద్రం ఉన్న మోంటానాలో ఈ బెలూన్ కనిపించడంతో అమెరికా దీన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ తన చైనా పర్యటనను అర్థాంతరంగా వాయిదా వేసుకోవడం గమనార్హం. దీంతో ఇరు దేశాల మధ్య పరిస్థితులు మరింత తీవ్రంగా మారే ప్రమాదముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



# ఉచిత చీరెలపంపిణీలో తొక్కిసలాట

## నలుగురు మృతి పలువురికి గాయాలు

**చెన్నై, ఫిబ్రవరి 4:** తమిళనాడులో విషాదం చోటుచేసుకుంది. ఉచిత చీరెలకోసం వెళ్లిన నలుగురు మహిళలు మృత్యువాతపడ్డారు. తిరువత్తూరులో జిల్లా వాణియంబాడిలోని జిన్నాపాలెం వద్ద మురుగన్ తైపుసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓప్రైవేటుసంస్థ మహిళలకు ఉచిత చీరెల పంపిణీచేపట్టింది. చీరలకోసం ఉచిత టోకెన్లుపొందేందుకు చుట్టుపక్కల గ్రామాలనుంచి సుమారు రెండువేలమంది మహిళలు తరలివచ్చారు. అయితే టోకెన్లకోసం మహిళలు ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఊపిరాడక 16మంది మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. వీరిని వెంటనే వాణియంబాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురు మహి ళలు చికిత్సపొందుతూ ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలపాలయిన మరో 12 మంది మహిళలు ఆసుపత్రిలోచికిత్సపొందుతున్నారు.

# చిలీ అటవీప్రాంతంలో కార్చిచ్చు - 13 మంది సజీవదహనం

**శాంటియాగో, ఫిబ్రవరి 4:** దక్షిణ అమెరికా దేశం చిలీ అటవీప్రాంతాల్లో కార్చిచ్చు చెలరేగింది. భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతోప్రాణాలు కోల్పోతున్నారు. వేసవి వేడిగాలులు కారణంగా దక్షిణమధ్య చిలీ అటవీప్రాంతంలో చెలరేగిన మంటల్లో 13 మంది కాలిబూడిద అయ్యారు. రాజధాని శాంటియాగోకు దక్షిణంగా సుమారు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయోబియోలోని శాంటా జువానా పట్టణంపరిసరప్రాంతాల్లో మంటలను అదుపుచేసేక్రమంలో అగ్నిమాపక సిబ్బందితో సహా 11 మంది చనిపోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. లా అరౌకానియా దక్షిణప్రాంతంలో మంటలను అదుపుచేసే క్రమంలో అత్యవసర సర్వీసెస్ హెలికాప్టర్ కూలిపోయింది. ఈఘటనలో పైలట్ మెకానిక్ ఇద్దరుమరణించారు. అడవుల్లో కార్చిచ్చు కారణంగా 13 మందిమరణించినట్లు చిలీ ప్రభుత్వంప్రకటించింది. ఇప్పటివరకూ 14 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అడవికి మంటలు వ్యాపించినట్లు పేర్కొంది. బయోబియో పొరుగున్న ఉన్న నబుల్‌రాష్ట్రాల్లోని వ్యవసాయం, అటవీప్రాంతాలకు విపత్తు పొంచి ఉందని ప్రకటించిన ప్రభుత్వం సైనికులు, అదనపు వనరులను మొహరిస్తోంది. వేసవి తీవ్రత ఎక్కువగ ఆఉండటంవల్ల దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మంటలు చెలరేగాయని, వందలాది గృహాలు దెబ్బతిన్నాయని చిలీ ప్రభుత్వంప్రకటించింది. రాబోయే రోజుల్లోపరిస్థితులు మరింతప్రమాదకరంగా మారేసూచనలున్నాయని అధికారులు ఆందోళన చెందుతున్నారు. దేశంలోని 151 ప్రనాంతాల్లో మంటలు చెలరేగగా 65 చోట్ల అదుపులోకి వచ్చాయి. 39 ప్రాంతాల్లో భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపుచేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషిచేస్తున్నారు. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ కార్చిచ్చు వ్యాపించిన న్యూబుల్, బయోబియోల్‌ప్రాంతాల్లో పర్యటించారు. ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు ఈకుట్రలుచేసినట్లు ఆయన అనుమానాలు వ్యక్తంచేసారు. మంటలను అదుపుచేసేందుకు బ్రెజిల్, అర్జెంటీనా సహకారంతో 63 విమానాలను సిద్ధంచేసారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి స్తుండగా పునరావాసకేంద్రాల్లో ఉండేందుకు కొందరు నిరాకరిస్తున్నారు.



# మూడో దశ ఇ - కోర్టు ప్రాజెక్టుకు ఏడువేల కోట్లు

## చీఫ్ జస్టిస్ డా.డి వై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** దేశవ్యాప్తంగా ఈకోర్టులప్రాజెక్టుకోసం కొత్త బడ్జెట్‌లో ఏడువేల కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపినట్లు చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ తెలిపారు. న్యాయస్థానాలు దేశంలోని ప్రతి పౌరునికి చేరువ అవుతున్నాయన్న భావనతో న్యాయవ్యవస్థలోని సంస్థలను మరింత సమర్థవంతంగానిర్వహించేందుకు ఈకోర్టులప్రాజెక్టు ఎంతో మేలుచేస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు 73వ వార్షికోత్సవం సందర్భంగా సిజె మాట్లాడుతూ కొవిడ్ 19 మహమ్మారికాలంలో సర్వోన్నత న్యాయస్థానం విడియోకాన్ఫరెన్సింగ్ విదానంలోకేసులు విచారించిందని, దీనివల్ల న్యాయవ్యవస్థ సత్వరమే ప్రజలకు చేరువయినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి బడ్జెట్‌లోనే కేంద్ర ప్రభుత్వం ఏడు వే లకోట్లు కేటాయించింది. మూడోదశ ఈకోర్టులప్రాజెక్టుకు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. 2020 మార్చి 23నుంచి అక్టోబరు 2022 వరకూ సర్వోన్నత న్యాయస్థానం 3.37 లక్షలకేసులు విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా విచారణచేసినట్లు చెప్పారు. విడియోకాన్ఫరెన్సింగ్ విచారణ వ్యవస్థను మరింతగా ఆధునీకరించామని సాంకేతిక మౌలికవనరులను వినియోగించి హైబ్రిడ్ విధానంలోకేసులు విచారణచేస్తున్నట్లు తెలిపారు. సింగపూర్ చీఫ్‌ఝస్టిస్ సుందరేశ్ మీనన్ ఈ వార్షికోత్సవంలో ప్రనత్యేక అతిథిగాపాల్గొన్నారు. మారుతున్న ప్రపంచంలో న్యాయవ్యవస్థ పాత్ర అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. సింగపూర్‌సుప్రీంకోర్టు కూడా 1950 జనవరి 28వ తేదీనే భారత్ సుప్రీంతోపాటే ఆవిర్భవించింది. దేశానికిజనవరి 26వ తేదీ గణతంత్ర వ్యవస్థ ఏర్పడిన రెండురోజులకే భారత్ సుప్రీంకోర్టు ఏర్పాటుజరిగింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 124

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,250

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 124 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,250కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,713 మంది కోలుకోగా 1792 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,181కి చేరగా,79,88,684 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,810కి చేరింది.అందులో 67,57,036మంది కోలుకున్నారు. 71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.005 చేరింది.అందులో 40,32,554మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,671కి చేరింది.అందులో 35,56,593 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.




# సన్నీలియోన్ ఫ్యాషన్ షో వేదిక వద్ద బాంబుపేలుడు

**ఇంఫాల్, ఫిబ్రవరి 4:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో శక్తిమంతమైన బాంబు పేలుడుసంభవించింది. రాజధాని ఇంఫాల్‌లో ఓ ఫ్యాషన్ షో జరుగుతున్న వేదికకు సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇదే ఫ్యాషన్ షోలో బాలీవుడ్ నటి సన్ని లియోన్ పాల్గొనాల్సి ఉంది. వేదికకు కేవలం 100 మీటర్ల దూరంలోనే బాంబు పేలుడు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి హానీ జరగలేదని తెలిపారు. పేలింది ఐఇడినా లేదా గ్రనేడా అన్నది ఇంకా స్పష్టం కాలేదని చెప్పారు. కాగా ఈ పేలుడుకు బాధ్యత వహిస్తూ ఇంతవరకు ఏ తీవ్రవాద సంస్థ ప్రకటనలు చేయలేదని అధికారులు వెల్లడించారు. మణిపూర్, ఖాదీ, చేనేత వస్త్రాలతో పాటు రాష్ట్ర పర్యాటకాన్ని ప్రచారం చేసే ఉద్దేశంతో ఈ ఫ్యాషన్ షో ఏర్పాటు చేసింది. ఇందులో సన్నీ లియోనీ పాల్గొననున్నారు. అయితే ఈ ఫ్యాషన్ షోను కొన్ని అతివాద సంఘాలు నిషేధించాయి. అవే ఈ బాంబు పేలుడుకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిదండ్రులు అవుతున్న తొలి ట్రాన్స్‌జెండర్ జంట

**తిరువనంతపురం, ఫిబ్రవరి 4:** కేరళకు చెందిన ఓ ట్రాన్స్ జెండర్ జంట తాము తల్లిదండ్రులం కాబోతున్నామంటూ సోషల్ మీడియాలో ఘనంగా ప్రకటించుకుంది. దేశంలో ఓ ట్రాన్స్ జెండర్ పురుషుడు గర్భం దాల్చడం ఇదే తొలిసారని వారు పేర్కొన్నారు. జియా, జహాద్‌లు గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. వైద్య ప్రక్రియల ద్వారా జియా మహిళగా మారారు. ఇక ఆమె సహచరుడు జహాద్ పిల్లలు కనడం కోసం లింగమార్పిడి శస్త్ర చికిత్సను వాయిదా వేసుకున్నారు. తల్లిదండ్రులు అవుదామని వారు నిర్ణయించుకున్నాక వైద్యులను సంప్రదించారు. అప్పటికి జహాద్ వక్షోజాలను వైద్యులు శస్త్రచికిత్స చేసి తొలగించారు. కానీ గర్భసంచి ఇంకా తొలగించకపోవడంతో జహాద్ గర్భం దాల్చొచ్చని డాక్టర్లు చెప్పారు. దీంతో జహాద్ లింగమార్పిడి ఆపరేషన్‌ను వాయిదా వేసుకున్నారు. జహాద్ గర్భంతో ఉన్న ఫొటోలు ఆ జంట సోషల్ మీడియాలో పంచుకుంది. మార్చిలో ప్రసవం ఉంటుందని వైద్యులు డేట్స్ ఇచ్చారు. ఇక బిడ్డకు మిల్క్ బ్యాంక్ నుంచి సేకరించిన ఆపలను పడతామని ఆ జంట పేర్కొంది. జియా, జహాద్‌లు తమ జీవితాలకు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. తాను పుట్టుకతో పురుషుడినైనా తల్లి కావాలనే స్త్రీ సహజవాంఛ చిన్నప్పటి నుంచే ఉండేదని జియా పేర్కొన్నారు. ఇక జహాద్ తండ్రి కావాలని కోరుకునే వాడని చెప్పుకొచ్చారు. తొలుత తాము ఓ బిడ్డను దత్తత తీసుకుందామని ప్రయత్నించినా చట్టపరమైన సమస్యలు ఎదురుకావడంతో తామే గర్భం దాల్చేందుకు నిర్ణయించుకున్నామని జహాద్ పేర్కొన్నారు. ఇంతకాలం తమకు మద్దతుగా నిలిచిన స్నేహితులు, శ్రేయోభిలాషులకు వారు సోషల్ మీడియా వేదికగా ధన్యవాదాలు తెలిపారు.



# ఆర్‌వీఎంల ప్రతిపాదన ఏదీలేదు

## లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి కిరన్ రిజిజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** రానున్న ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగించాలన్న ప్రతిపాదన ఏదీ కూడా పరిశీలనలో లేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు పేర్కొన్నారు. అలాగే ఈ మెషిన్లను ప్రవాసభారతీయులకోసం అమలుచేయాలన్న ప్రతిపాదన కూడా చర్చించలేదని మంత్రి లోక్‌సభలో ప్రశ్నోత్తరాలమధ్య జవాబిచ్చారు. ఎన్నికల సంఘం అందచేసిన వివరాలప్రకారం ఇప్పటివరకూ ఎలాంటి రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాలను వినియోగించాలన్న ప్రతిపాదన ప్రభుత్వానికి రాలేదని, ఈ ఏడాది కొన్ని అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయని, 2024లో లోక్‌సభ ఎన్నికలు కూడా జరగనున్నాయని, అయితే ఆర్‌ఆవిఎం ప్రతిపాదనలు మాత్రం ఇప్పటివరకూ ఏమీ లేవని ఆయన వివరించారు. ఎన్‌ఆర్‌ఐ ఓటర్లకోసం ఆర్‌విఎం ప్రతిపాదనలు ఎన్నికలసంఘం పంపించలేదని కూడా స్పష్టంచేసిందని రిజిజు చెప్పారు.



ప్రభుత్వరంగంలోని ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎన్నికలసంఘం మార్గదర్శకాలను, సాంకేతికనిపుణుల కమిటీ సూచనల ప్రకారమే ప్రోటోటైప్ బహుళ నియోజకవర్గాల రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌మెషిన్‌ను అభివృద్ధిచేస్తోందని చెప్పారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలకు కూడా నోట్ సర్క్యులేట్‌చేసిందన్నారు. వలస ఓటర్లు, ప్రాదేశికప్రాంతంలో లేని ఓటర్లు ఈ ఆర్‌విఎంలద్వారా ఓటుహక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆర్‌విఎంలను అమలుచేయడంవల్ల బోగస్ ఓట్లు రానేరావని చెప్పారు. ప్రోటోటైప్ ఆర్‌విఎం ఇసిఐఎల్ వృద్ధిచేసిందని, ప్రస్తుత ఇవిఎంల స్థానంలో ఎంతో పటిష్టమైన ఇవిఎంలన్నారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1950 ప్రకారం వివిధ నిబంధనలను అనుసరించి వీటిని రూపొందించినట్లు అన్ని తనిఖీలు, ప్రామాణిక పరీక్షలను కూడా పూర్తిచేసినట్లు రిజిజు చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆరవిఎంల ప్రతిపాదన పరిశీలనలో ఉందని, అయితే మరికొంత సమయం పడుతుందని చెప్పారు. రిమోట్ ఓటింగ్‌పరంగా ఇటీవల నిర్వహించిన అన్నిపార్టీల సమావేశంలో అభిప్రాయాలు వచ్చాయన్నారు. రోజుమొత్తం చర్చల్లో పాల్గొన్నారన్నారు. మొత్తం 30 కోట్ల మిస్సింగ్ ఓటర్లపైనే చర్చలునడిచాయన్నారు. కుమార్‌మాట్లాడుతూ యువత, దేశీయ వలస ప్రజలు ఈ 30 కోట్ల ఓటర్లలో ఉన్నట్లు తెలిపారు.

## యలమంచిలిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



యలమంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తులసినగర్ సచివాలయ పరిధిలో వినాయ కుడు గుడి దగ్గర నుండి మూడవరోజు శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ రామా కుమారి పాల్గొన్నారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు గడపగడపకు పర్యటిస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వచ్చేలా వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రధానంగా వినాయకుడి గుడి దగ్గర, ప్రక్క ఉన్న వీధుల్లో భవనాలు ముందు వరకు వచ్చి నిర్మించడం వల్ల వీధులు చాలా చిన్నవిగా ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు వీధుల్లోకి రాకుండా ఉండడంతో అక్కడ నివసించేవారు కొందరు ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో తక్షణమే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆక్రమించి ఉన్న కట్టడాలను తొలగించా లని ఆదేశాలు జారీ చేశారు. కొక్కరపల్లి వద్ద ఏర్పాటుచేసిన జగనన్న లేఔట్ వద్ద ఇళ్ల స్థలాలు మంజూరైన వారు ఇల్లులు నిర్మించుకోవాలని అక్కడ అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని యలమంచిలి పట్టణంలో స్థలములు లేక వలనే కోట్ల రూపాయలు విలువతో అక్కడ స్థలాన్ని కొనుగోలు చేసి లేఅవుట్లు వేశారని లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ ఎంపీపీ బోధపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్త, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి శానిటరీ విభాగం అధికారి పల్లా శ్రీనివాసరావు టౌన్ ఎస్ఐ పాపినాయుడు మాజీ జడ్పిటిసి మెంబర్ ఆర్డర్ శ్రీధర్ యలమంచిలి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు దొర కో-ఆప్షన్ నెంబర్ దూది నరసింహమూర్తి బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ వైఎస్ఆర్సిపి నాయకులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది సచివాలయం మహిళా పోలీసులు మున్సిపల్ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి మైక్రో ఫైలేరియా రక్త పరీక్షల సర్వే



పాడేరు, ఫిబ్రవరి4, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పాడేరు సచివాలయం పరిధిలోని సుంద్రుపుట్టు, చాకలిపేట వీధుల్లో ప్రజా నిజానికి రాత్రి 10గం. నుండి 12గం.ల వరకు ఫైలేరియా నిర్ధారణ పరీక్షల సర్వేను మినుములూరు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా మలేరియా అధికారి గురుమూర్తి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సుంద్రు పుట్, చాకలిపేట గ్రామాల్లో నాలుగు ఫైలేరియా కేసులు నమోదు అయిందని దాని మూలంగా వ్యాధి వ్యాపించకుండా ఉండడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకునే చర్యల్లో భాగంగా చుంద్రు పుట్టు చాకలిపేట గ్రామాల్లో రాత్రి 10గం.ల నుండి 12గం.ల వరకు నిద్రలో ఉన్న ప్రజలను లేపి ఫైలేరియా నిర్ధారణ రక్త పరీక్షల సర్వే నిర్వహిస్తున్నామని ఈ పరీక్షల్లో ఎవరికైనా ఫైలేరియా ఉందని నిర్ధారణ అయితే వారికి ప్రభుత్వం తరఫున ఉచితంగా మందులు సరఫరా చేస్తామని, వ్యాధి ప్రబలకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటామని ప్రజలకు ఫైలేరియాపై అవగాహన కల్పిస్తున్నామని, లోపు పిల్లలకు గర్భిణులకు సమస్యలు పైబడిన వ్యక్తులకు ఫైలేరియా టెస్టులు చేయమని మిగిలిన వారందరూ రక్త పరీక్షలు చేసుకునేలా తమకు తాముగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మా సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంది సేవలు అందిస్తున్నారని ఆయన చెప్పారు. ప్రజలందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ఇంటి చెట్టు మురుగు కాలువలు ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతిరోజు ఇంటి చుట్టు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునేలాగా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలను వాడాలని, సంభవిస్తే వెంటనే స్థానికంగా ఉన్న ఆశ వర్కర్ల ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, నిర్లక్ష్యం చేయరాదని, వ్యాధి నివారణకు ప్రజలందరూ సహకారం అందించాలని. ప్రతి ఒక్కరూ తనకు తానుగా రక్త పరీక్షలు చేయించుకోవాలని ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు జిల్లా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ధనుంజయ మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.ప్రవీణ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ శెట్టి నాగరాజు, ఎలీషారావు, లక్ష్మణరావు, చలం నాగరాజు, శంకర్రావు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంపై అవగాహన : డా.కుప్పిలి సురేష్ బాబు



పీఎం పాలెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

క్యాన్సర్ వచ్చిన రోగం కంటే ఆరోగ్యం మీద భయమే మనిషిని మరింత కుంగదీస్తుంది. ప్రపంచ కేన్సర్ దినం ఒక ముఖ్య ఉద్దేశం క్యాన్సర్ పై అపోహలను తొలగించి, ప్రజలకు అవగాహన కలిగించి, సరైన చికిత్స, అందించి, మరణాలను నివారించడం, ఒకసారి శరీరంలో క్యాన్సర్ వస్తే జీవితాంతం నరకమే. ప్రారంభంలో క్యాన్సర్ను గుర్తిస్తే చికిత్స సాధ్యమే, క్యాన్సర్ అంటే ఏమనగా – సాధారణంగా మన శరీరంలో కణ విభజనలు ఒక క్రమ పద్ధతిలో నియంత్రించబడుతుంది. కొన్ని సందర్భాలలో కణాల పెరుగుదలలో నియంత్రణ లేనందువల్ల చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన చెంది ఏర్పరిచే కణ సమూహాలను ట్యూమర్ లేదా కనితి అని అంటారు. ఈ రకమైన పెరుగుదలకు ఒక స్పష్టమైన విధి ఉండదు. ఈ కేన్సర్ ప్రపంచంలో అత్యంత ఖరీదైన వ్యాధి, మూడింట రెండు వంతుల మరణాలు క్యాన్సర్ మరణాలు, పేద మధ్యతరగతి దేశాల్లోనే సంభవిస్తాయి. క్యాన్సరు శరీరంలో ఏ భాగానికైనా రావచ్చు అనగా నోరు, గొంతు, ఎముకలు, చర్మం, థైరాయిడ్, గర్భాశయం మొదలగునవి. దీనికి లింగ భేదం గాని వయో భేదం గాని లేదు. కారణాలు ఏమనగా – వైరస్ ఆంకో జన్యువుల ప్రభావం వలన, ట్యూమర్ అణచివేత జన్యువులను కోల్పోవడం, వాటిలో ఉత్పరివర్తనాలు కలగటం, క్రోమోజోములు అరుదుగా స్థానభ్రంశం చెందడం, కొన్ని రకాల కాలుష్యం, రేడియేషన్, రసాయనాలు, మద్యం, పొగ త్రాగడం, ఆహార పదార్థంలో రంగులు, రసాయనాలు, వాడడం హార్మోన్లు అధికంగా వాడడం, అధిక బరువు, కాలుష్యం, క్రిమిసంహారకాలు, తరచూ వేధించే ఇన్ఫెక్షన్స్, గర్భాశయ ముఖద్వారం మనకు వచ్చే క్యాన్సర్ కారణమైన హెచ్పీవీ వైరస్ కాబట్టి దీనికి వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చు, లక్షణాలు ఏమనగా – శరీరం మీద మానని పుండు, ఆసహజ రక్తస్రావం, కనితి పెరుగుతుండడం, తగ్గని వేధించే దగ్గు, గొంతు బొంగురు పోవడం, మింగడం కష్టంగా ఉండడం, మలంలో రక్తం పడడం, మలవిసర్జనలో మార్పు రావడం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఏమనగా – క్యాన్సర్ నివారణకు భౌతిక, శారీరక పరీక్ష, వ్యాధి సంబంధిత పరీక్షలు, ఎండోస్కోపీ, లారెంజ్ స్కోపీ, బ్రాంకో స్కోపీ, వ్యాధి దశను తెలుసుకొనుటకు జీవాణు పరీక్ష లేదా బయాప్సి, పెట్ స్కాన్, ఎంఆర్ఐ, సిటి స్కాన్, ఎక్స్రే తదితర పరీక్షలు. చికిత్స ఏమనగా – శస్త్ర చికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ, ఇమ్యూనో థెరపీ, మొదలగు చికిత్సలు ఆరోగ్యకరమైన జీవన శైలి, మార్పులు చేసుకోవడం. క్యాన్సర్ ఏదో ఒక శరీర భాగానికి పరిమితమై ఉంటే దానిని బెనిన్ ట్యూమర్ అంటారు. అలా కాకుండా ఒక కణితి చుట్టుపక్కల అవయవాలను కూడా ప్రభావితం చేస్తే దానిని మాలిగ్నెంట్ ట్యూమర్లు అంటారు. దేహంలో ఏర్పడిన ప్రాంతం నుంచి వేరొక ప్రాంతంలోకి చేరి ద్వితీయ ట్యూమర్లను ఏర్పడడాన్ని మేటస్టాసిస్ అంటారు, ప్రారంభంలోనే క్యాన్సర్ను గుర్తించి తగిన చికిత్స చేస్తే క్యాన్సర్ను నివారించడం పెద్ద కష్టమేమీ కాదు. పై విధంగా క్యాన్సర్పై అవగాహనను లక్షణాలను చికిత్సను సమాజ సేవలో భాగంగా ది పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా – విశాఖ జిల్లా కన్వీనర్ – ప్రజా వైద్యులు – డా.కుప్పిలి సురేష్ బాబు తెలిపారు.

## వాసవి క్లబ్, వనిత క్లబ్ నూతన కార్యవర్గాలు ఎన్నిక



మాడుగుల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మాడుగుల వాసవి క్లబ్, వనిత క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం సాయంత్రం జరిగాయి. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 2023 సంవత్సరానికి సంబంధించి రెండు క్లబ్బులకు నూతన కార్యవర్గాలను ఎన్నుకు న్నారు. వాసవి క్లబ్ అధ్యక్షునిగా పాలకుర్తి సర్వారావు, కార్యదర్శిగా పుట్టా సంతోష్, కోశాధికారిగా పుట్టా సప్తగిరి ఎనికయ్యారు. అలాగే వనిత క్లబ్ అధ్యక్షురాలుగా పుట్టా మాధవి, కార్యదర్శిగా పుట్టా స్వాతి, ప్రసాద్ పాలకుర్తి పద్మ ఎన్నికయ్యారు. త్వరలో ఈ కార్యవర్గాలకు పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తామ న్నారు. క్లబ్బు పూర్వ అధ్యక్షుడు పి బలరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వాసవి క్లబ్ మల్టిపుల్ ఉపాధ్యక్షుడు ఉడా త్రినాధరావు పాల్గొని క్లబ్బు కార్యక్రమాలను వివరించి నూతన పాలకవర్గాలు మరింత ఉత్సాహంతో పని చేయాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన జిల్లా గవర్నర్ వరహాలరావు నూతన పాలకవర్గాలు చేత పదవి ప్రమాణ స్వీకారం చేయించి కాలర్స్ అందజేశారు. అలాగే వచ్చే ఏడాది నాటికి సభ్యుడు సంఖ్య రెట్టింపు చేయాలని తద్వారా తగు పారితోషకం తనవంతు క్లబ్కు లభిస్తుందినీ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కేబినెట్ కార్యదర్శి ఎస్ మధు క్లబ్ చేయవలసిన కార్యక్రమాలను వివరించారు. రీజనల్ సెక్రటరీ పి మురళి, జోన్ చైర్మన్ ఎస్ కన్నయ్య శెట్టి, పూర్వపు వనిత క్లబ్ అధ్యక్షులు జాగాని లక్ష్మి పాల్గొన్నారు. గవర్నర్ దంపతులను మిగిలిన అతిథులను క్లబ్ తరఫున సత్కరించారు. నూతన క్లబ్ అధ్యక్షులను కూడా పలువురు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



జలకాలాటలలో కలకల పాటలతో
ఏమి హాయిలే అలా... పర్యాటకుల
మనసు దోసుకుంటున్న సీలేరు నది..
మోతుగూడెంలో పచ్చని ప్రకృతి ఆపై
ఎత్తైన కొండలు అటు ఒడిస్సా ఇటు
ఆంధ్రా రాష్ట్రాల సరిహద్దులు మధ్య గల
గల పారే పాలపొంగు నురగలతో
పారే సీలేరునది పర్యాటకులను
ఆహ్లాదపరిచే దృశ్యాలు సీలేరు
మన్యంలో ఎన్నెన్నో రారమ్మంటూ
ఆహ్వానిస్తున్నాయ్.. మరి మనం కూడా
అలా వెళ్లి చూసొద్దామా..
(మోతుగూడెం, ప్రభాతవార్త)

## కళా తపస్వికి మాస్టర్ ఎం.ఎన్ అవార్డ్



మాధవధార, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

కళాతపస్వి కె.విశ్వనాధ్కు 1996 సం.లో ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ ( జగద్గురు పీఠం) మాస్టర్ ఎం.ఎన్ అవార్డ్ నిచ్చి ఘనంగా సత్కరించిందని మాస్టర్ ఇ.కె సంస్కృతి సదన్ నిర్వాహకులు చింతలపాటి సత్యదేవ్ చెప్పారు. 1996సం.లో జగద్గురుపీఠం సింహాచలంలో నిర్వహించిన గురుపూజా ఉత్సవాలలో ఈ అవార్డును సంస్థ అంతర్జాతీయ గౌరవ అధ్యక్షుడు కె.పార్వతీకుమార్ ఆయనకు అంద జేశారు. ఒక మహాత్ముని పేరిట తనకు ఈ అవార్డ్ లభించడం దైవానుగ్రహంగా భావిస్తున్నానని ఆనాటి సభలో విశ్వనాధ్ అన్నారు. దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ కె.ఎస్.శర్మ, విశాఖ జిల్లా కలక్టర్ ఎం.జి. గోపాల్ ముఖ్య అతిథులుగా ఈ సభలో పాల్గొన్నారని కూడా సత్యదేవ్ తెలిపారు.

## అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవంపై అవగాహన ర్యాలీ

### విద్యార్థి దశ నుండే ఆరోగ్యం పట్ల సరైనటువంటి శ్రద్ధ వహించాలి



మాధవధార, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవం సందర్భంగా నగరంలో గల మాధవధార ప్రాంతంలో క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఓ ప్రైవేట్ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువు తున్న మూల దీపేష్ ఆధ్వర్యంలో కాన్సర్ వ్యాధిపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం కార్య క్రమంలో భాగంగా శనివారం పాఠశాల విద్యార్థులతో కలిసి మూల దీపేష్ చొరవ తీసుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సంబంధించిన వివరాలను తన తండ్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకట్ రావు వెల్లడిస్తూ, కరోనా మహమ్మారి సమయంలో వివిధ వర్గాల ప్రజలకు మూల దీపేష్ గ్లౌజులు, శానిటైజర్లు, మాస్క్లను పంపిణీ చేసారని, దీపే ష్ ఆధ్వర్యంలో విద్యార్థులు 100 మంది సభ్యులతో, క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారని అన్నారు. ఈ సందర్భంగా మూలదీపేష్ మాట్లాడుతూ జీవనశైలి మార్పులు, రెగ్యులర్ చెకప్లు, ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం గురించి కొంచెం అవగాహన ఉంటే ప్రపంచవ్యాప్తంగా ఈ మరణాలలో 40 శాతం నివారించవచ్చని, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం థీమ్ క్లోజ్ ది కేర్ గ్యాప్ అనేక రకాల క్యాన్సర్లను ముందుగానే గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్స ద్వారా నయం చేయవచ్చని అన్నారు. ఆరోగ్యకరమైన బరువును ఉంచుకోవడం, పొగాకుకు దూరంగా ఉండటం, ఆల్కహాల్ను పరిమితం చేయడం, చర్మాన్ని రక్షించుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లతో క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించుకోవ చ్చని ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. దీపేష్ నిర్వహించిన ఈ కార్యక్రమంను పలువురు అభినందించారు.

## శ్రీ విద్యా ఉపాసనలో మహత్తరమైనది సౌందర్యలహరి

### బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ



మాధవధార, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

జగద్గురువు ఆదిశంకరాచార్య రచించిన సౌందర్యలహరిలోని వంద శ్లోకాలున్నాయని, ప్రతీది మహత్తరమైనదేనని, శ్రీ విద్యా ఉపాసనలో విశిష్ట మైనదని, నిరంతర ప్రసారించే అఖండచైతన్యమే అమ్మని, ఆమెనే సౌందర్యలహరిగా కీర్తించిన ఋషులు ఆరాధనీయులని వాగ్దేవి వరపుత్ర బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ పేర్కొన్నారు. ఎంవిపి కాలనీ, సెక్టార్-6 లోని ఎబిసి పార్క్ ప్రాంగణంలో శ్రీ పంచాయతన యాగ పూర్వక సౌందర్యలహరి ప్రవచన మహోత్సవాలను శనివారం ఆయన ప్రారంభించారు. దౌర్భల ప్రభాకరశర్మ మాట్లాడుతూ భారతీయ స్థితికి, గతికి భారతీయ సంస్కృతి, సాంప్రదాయ పరిరక్షణకు మహాత్ముల ఆచరణాత్మకమైన సందేశాలే మానవాళికి మార్గదర్శక మని పేర్కొన్నారు. కందాళ వేంకట సత్య శ్యామ్, అరుణాగాయత్రి దంపతుల నేతృత్వంలో నిర్వాహకులు వివి.ఆదినారాయణ, దొంతకుర్తి శ్రీనివాస్, శ్రీ మాత భక్త బృందం యాగాది క్రతువులు ప్రత్యేక విశేష పూజలను భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. గౌరీ రామమోహన్ బృందం తమ భక్తి సంగీతంతో అలరించారు. ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డా.వి.కృష్ణమోహన్, శివరామరాజు, డా.చల్లా రామకృష్ణ, మాస్టర్ ఇ.కె జనకులం-శ్రీవారి సేవాబృందం కో-ఆర్డినేటర్ సిహెచ్ శ్రీనివాసరాజు భక్తులు పాల్గొన్నారు.

## మోదకొండమ్మను దర్శించుకున్న బిజెపి నాయకులు



మాడుగుల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మాడుగుల శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని జిల్లా బిజెపి నాయకులు శనివారం దర్శించుకున్నారు. మాడుగుల జరిగిన బిజెపి సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన వారు ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా బిజెపి అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన తొలిసారి మాడుగులు వచ్చిన ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి పార్లమెంట్ విస్తారకు లక్ష్మణ్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి వివి రామరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎం.సుబ్బలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. స్థానిక బిజెపి నాయకులు ఎం.వాసు పి.నానాజీ, వీరునాయుడు పాల్గొన్నారు.

## సీఐ గణేష్ ఆధ్వర్యంలో బెల్లం పులుపు ధ్వంసం

నర్సీపట్నం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

సీఐ గణేష్ ఆధ్వర్యంలో బెల్లం పులుపు ధ్వంసం నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి కృష్ణాపురం గ్రామ శివారులలో నాటు సారా తయారీకి ఉపయోగిస్తున్న సుమారు 1500 లీటర్ల బెల్లం పులుపును టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ ఆధ్వర్యంలో శనివారం ధ్వంసం చేశారు. ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. నాటు సారా తయారీ, రవాణా చర్యలకు పాల్పడిన వారి సమాచారం ప్రజలకు తెలిసి ఉంటే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

## క్యాన్సర్పై అవగాహన



ఎస్.రాయవరం. ఫిబ్రవరి4 ప్రభాతవార్త

మండలంలోని సర్వసిద్ధి పెనుగొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా పలు గ్రామాల్లో అవగాహన శిబిరాలు నిర్వహించినట్లు వైద్యాధికారులు ఎస్.ఎస్.శక్తి ప్రియ, ఎన్.వాసంతి సంయుక్తంగా శనివారం తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమానికి హాజరైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు క్యాన్సర్ వ్యాధి ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎటువంటి జీవన శైలి అలవాటు పడాలి, ఎటువంటి ఆహారపు అలవాట్లను పాటించాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల గర్భసంచి క్యాన్సర్ రాకుండా ఏ విధంగా నిరోధించవచ్చు అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఫ్యామిలీ డా.కాన్సెప్ట్ క్లస్టర్ పర్యవేక్షకులు పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్ పి.హెచ్.ఎన్.ఎం.రత్న సఖి, ఎం.పి.హెచ్.ఈ.ఒటి.నాగేశ్వరరావులు మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిసరాల పారిశుధ్యం మెరుగు పరుచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జి.కొండబాబు, స్థానిక సచివాలయం హెల్త్ సెక్రటరీ పి.నూకరత్నం, అంగన్వాడి టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీని బలపరుద్దాం కార్యక్రమం



భీమునిపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చేయి చేయి కలుపుదాం రాహుల్ గాంధీని బలపరుద్దాం. కాంగ్రెస్ను గెలిపిద్దాం రాహుల్ గాంధీ బలపరుద్దాం అనే ప్రోగ్రాంలో భాగంగా శనివారం జాతీయస్థాయి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోఆర్డినేషన్ కన్వీనర్ కొప్పుల రాజు విచ్చేసిన సందర్భంగా భీమిలి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తెడ్డు రాందాస్ వారిని కలసి మర్యాదపూర్వకంగా సాధన స్వాగతం తెలిపారు.

## కార్పొరేషన్ చైర్పర్సన్కి వినతిపత్రం



భీమునిపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

విజయవాడ (గొల్లపూడి) బిసి భవనంలో పద్మశాలి కార్పొరేషన్ అధికారులు, పర్సన్ ఇన్చార్జి చినబాబు, కార్పొరేషన్ చైర్పర్సన్ అధ్వర్యంలో శనివారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏ.పి.పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మిన రామ లక్ష్మణరావు కార్పొరేషన్ చైర్ పర్సన్ జింకా విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. 50 సం.లు దాటిన చేనేతలకు పింఛన్ అమలు చేయాలని, ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న నవ్వారు (పట్టి) నేత వారికి నేతన్న నేస్తం వర్తింపు చేయాలని, విశాఖ జిల్లాలో ఉన్న పద్మశాలీలకు సామాజిక భవనం, వృద్ధాశ్రమం, విద్యార్థులకు వసతి గృహం నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం 1ఎకరం కేటాయించాలని, దర్జీ పని చేసుకునే పద్మశాలీలకు చేనేత పింఛను వర్తించినట్లు చేయాలని వినతి పత్రంలో కోరారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం



భీమునిపట్నం, ఫిబ్రవరి, 4, ప్రభాతవార్త

క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీయేట ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా జరుపుకుంటారని ఈ రోజును యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ చే స్థాపించబడిందని క్యాన్సర్ వల్ల అనారోగ్యం, మరణం గణనీయంగా తగ్గించటమే దీని లక్ష్యమని జి.వి. ఎం.సి. ప్రాథమిక పాఠశాల బంగ్లామెట్ట ఒకటవ వార్డు ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ప్రార్థన సమయంలో ఉపాధ్యాయులకు విద్యా ర్థులకు తెలియజేశారు. విద్యార్థులకు వ్యాస రచన, డిబేట్ నిర్వహించి పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఊడికల మానసా దేవి చే బహుమతులు ఇప్పించారు. ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి, నాంది టీచర్ పందిరి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అనంత పద్మనాభ స్వామి కళ్యాణ మహోత్సవాలు



భీమునిపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం శ్రీ అనంత పద్మనాభ స్వామి వారి ఆలయంలో స్వా మివారి కళ్యాణోత్సవాల సమావేశం పద్మనాభం ఎంపీపీ, కె.రాంబాబు ఆధ్వర్యంలో జరిగింది. స్వామివారి కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 3 నుంచి 8 వరకు జరగనున్నాయి. ఇందులో భాగంగా 3న స్వామి వారి కళ్యాణం, 5న ప్రభుత్వ అతిధి గృహం ఎదురుగా ఉన్నా కన్నయ్యా కోనేరులో తెప్పోత్సవం, 6న రథయాత్ర, 8న స్వామి వారికి పుష్పాంజలి, సాంఘిక నాటికలు వివిధ రకాల కార్యకలాపాలు నిర్వహించనున్నారు. ఆలయ ఈఓ, అర్చకులు, గ్రామ సర్పంచ్ పద్దు, పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై అవగాహన అవసరం



ఆనందపురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

విశాఖ జిల్లా, ఆనందపురం మండలం, వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ కేనేశ్వరరావు క్యాన్సర్ డే సందర్భంగా దానికి విలేకరులతో మాట్లాడుతూ రోజు రోజుకీ మనిషి జీవన శైలిలో అనేక మార్పులు వస్తున్నాయి. ఆ మార్పులకు తగ్గట్లు కొత్తకొత్త రోగాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. అయితే మనిషి ప్రాణాంతకమైన రోగం బారిన పడితే భయం తోడైతే రోజులు దగ్గరపడ్డట్టే. క్యాన్సర్ విషయంలో దాదాపు ఇదే జరుగుతోంది. ఈ రోగంకన్నా, దానిపై అవగాహన లేక ఏర్పడే భయం రోగిని కుంగదీస్తోంది. ఫలితంగా ప్రాణాలమీదకు వస్తోంది. చక్కటి ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ, మెరుగైన జీవనశైలిని అలవర్చుకుని అన్నారు. ప్రస్తుత రోజుల్లో వయసుతో, అలవాట్లతో సంబంధం లేకుండా క్యాన్సర్ బారినపడుతున్నారని తెలిపారు.

## ఉత్తరాంధ్ర గ్రామీణవైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ డే ర్యాలీ



ఆనందపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా స్థానికంగా ఉన్న ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కార్యాలయం నుండి గాయత్రి కాలేజ్ వరకు జిల్లా సెక్రెటరీ కె నారాయణ రావు ఆధ్వర్యంలో క్యాన్సర్పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్, అప్పలరాజు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ క్యాన్సర్ మహమ్మారిని తరిమేయడానికి స్వచ్ఛంద సంస్థలు ప్రజా అవగాహన కల్పించడానికి ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం నారాయణరావు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు బానిసై విద్యార్థులు అనేక రోగాలకు గురవుతున్నారని విద్యార్థి దశ విలువైన వజ్రం లాంటిదని ఆయన అన్నారు. మండల అధ్యక్షులు కార్యదర్శి, పి సుధాకర్ రెడ్డి, జె నాగేశ్వరరావు, కోశాధికారి పి కనకారావు, విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి రామకోటేశ్వరరావు, స్థానిక నాయకులు మండల ట్రెజరర్ జీ రఘు, వెంకటరమణ, భాస్కరరావు, కన్నారావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు పెద్దవీధి కాల్వ విషయంపై దద్దరిల్లిన సభ



నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు పెద్ద వీధి మురుగు కాల్వ విషయంపై మండల పరిషత్ సమావేశంలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ కాలువ సర్వే పనుల నిర్లక్ష్యంపై ఒక్కసారిగా సభ దద్ధరిల్లింది. ఈ కాలువ మురుగు సమస్యతో ఏడు సంవత్సరాలుగా వీధి ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఎట్టకేలకు జిల్లా కలెక్టర్, డిపివో చొరవతో సర్వే చేసి సమస్య పరిష్కరించమని చెప్పితే ఎందుకు సర్వే సక్రమంగా చేయలేదు నివేదిక ఎందుకు ఇవ్వలేదంటూ వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావులు సర్వేయర్ మూర్తిని నిలదీశారు. ఒకానొక పరిస్థితిలో పెద్ద వీధిలో ప్రజలు బాధపడుతున్న పరిస్థితిని ఈశ్వరరావు చెబుతూ రాళ్ల ఏర్పాటు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని సర్వేయరు చెప్పాలని నానాజీ డిమాండ్ చేశారు. సోమవారం నాటికి నివేదిక అందజేస్తామని సర్వేయర్ మూర్తి చెప్పారు. ఇది సాధ్యం కాకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళతామని నానాజీ ఈశ్వరరావులు చెప్పడంతో లేదు సోమవారం నాటికి తహశీల్దార్ ద్వారా అందజేస్తామని చెప్పడంతో సభ్యులు శాంతించారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఏనుగు పల్లి రత్నం, ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, ఇవో పివిపి రాజశేఖర్లు ఉన్నారు

## నక్కపల్లి మండల పరిషత్ బడ్జెట్ ఆమోదం



నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశ పెట్టిన బడ్జెట్ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎండివో దెందుకూరి సీతారామరాజు 2022-23 సంవత్సరానికి 30,21,477 ముగింపు నిల్వలు చూపించగా, 2023-24 సంవత్సరానికి 33,14,550 ముగింపు నిల్వలుగా చూపించారు. ప్రధానంగా 51,81,54,250 కోట్లు రాబడులుగా 2023-24 సంవత్సరానికి చూపించగా 51,48,39,700 కోట్లు ఖర్చుగా భావించి ముగింపు నిల్వలు చూపించి బడ్జెట్ను ఆమోదం తెలిపారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ జ్యోతి, ఇవో ఆర్టీ వెంకట నారాయణ, మూర్తిలు ఉన్నారు.

## నక్కపల్లిలోనే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయాలి : కొప్పిశెట్టి



నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార

పాయకరావుపేట నియోజకవర్గంలో పెట్టదలచుకున్న మోటారు వాహనాల తనిఖీ కేంద్రాన్ని (ఎంవీఐ) మండల కేంద్రమైన నక్కపల్లిలో ఏర్పాటు చేస్తే పాయకరావుపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అభిప్రాయపడ్డారు. శనివారం సాయంత్రం ఆయన నక్కపల్లిలో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఎస్.రాయవరం మండలం జేవీ పాలెం, సైతారుపేట, సర్వసిద్ధి గ్రామాల నుంచి ప్రజలు నక్కపల్లి రావడానికి సులభంగా ఉంటుందని వెంకటేష్ సూచించారు. ప్రజలకు ఇబ్బందుల్లేకుండా నక్కపల్లిలో ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే అందుకు అనువైన స్థలం లేదా భవనాలను తాము చూడగలమని చెప్పారు. ఇందులో టీడీపీ నాయకులు పెద్దిరెడ్డి రమేష్, దార్ల కృష్ణ, ఎం.నానాజీ, అడ్డూరి లోవరాజు అప్పారావు, పక్క నాగు, శ్రీను, పి.బుజ్జి పాల్గొన్నారు. జిల్లా మారిన తర్వాత అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం కేంద్ర కార్యాలయం అయ్యిందని, తద్వారా నర్సీపట్నం డివిజన్ కార్యాలయం అయి ్యంది కనుక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఈ ప్రాంతంలో పెడితే అటు కోటవురట్ల ఇటు మిగతా ప్రాంతాలకు నక్కపల్లి ఏర్పాటు చేస్తే ఎంఐ ఇన్స్పెక్టర్ కార్యాలయం అందుబాటులో ఉంటదని వెంకటేష్ అన్నారు.

## గిరిజనులకు రగ్గులు పంపిణీ చేసిన సీఆర్పీఎఫ్ జవాన్లు



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం దారపల్లి గ్రామంలో శనివారం సీఆర్పీఎఫ్ 198 బెటాలియన్ జవాన్లు 130 మంది గిరిజనులకు చలి రగ్గులను పంపిణీ చేశారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్కుమార్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగా ఈ ఏడాది కూడా గిరిజనులకు చలి రగ్గులను పంపిణీ చేసినట్లు చెప్పారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా గతంలో రేడియోలు, గొడుగులు సైతం పంపిణీ చేశామన్నారు. యువత అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండి కేంద్ర ప్రభుత్వం ద్వారా భర్తీ చేస్తున్న ఉద్యోగాలకు యువత ముందుకు రావాలన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. సీఆర్పీఎఫ్ 198 బెటాలియన్ సిబ్బంది, ఎఎస్ఐ తిరుపతి, స్థానిక సర్పంచ్ సుభాష్ చంద్ర, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు పిపిఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 4 ప్రభాతవార

గొర్రెలు, మేకలకు పిపిఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని కిలగాడ పశువైద్యాధికారిణి ఎం.సౌజన్యదేవి అన్నారు. మండలంలో గల కిలగాడ పంచాయితీ దారపల్లి కేంద్రంలో శనివారం పీపీ ఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. 87 గొర్రెలకు, మేకలకు పీపీఆర్ (చిన్న పారుడు వ్యాధి నివారణ టీకాలు) వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారిణి సౌజన్య దేవి మాట్లాడుతూ చిన్న పారుడు వ్యాధి వల్ల నోటిలో పుల్లు, ముక్కు నుంచి చీమిడి రావడం, జ్వరం బరువు తగ్గిపోవడం జరుగుతాయని దీని వల్ల రైతులు మేకలు, గొర్రెలుఅమ్మకాలు చేసేటప్పుడు ధర తగ్గిపోయి నష్టాలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. 23700 పిపిఆర్ వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయని, రైతులంతా సహకరించి వ్యాక్సినేషన్చేయించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రఘునాథ్, రాఘురాం, తిరుపతి రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ గెలుపే ధ్యేయం



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని వైసీపీ నేతలు అన్నారు. మండల కేంద్రంలోని శనివారం వారపు సంతలో వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ ప్రచార పోస్టర్ను వైసీపీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల నేతలు సుభాష్ చంద్ర, అర్జున్, నానిబాబులు మాట్లాడుతూ వైసీసీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ గెలుపుకు వైసీపీ శ్రేణులంతా గ్రామ స్థాయిలో కలిసి కట్టుగా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నేతలు రాంప్రసాద్, వెంకట్, దామోదరం, తిరుపతి, బాబూరావు, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.




# రక్తదానం ప్రాణ దానంతో సమానం

## పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

వాల్తేర్ క్లబ్, సేవాసంస్థ 41 ఇఆర్ఎస్ క్లబ్ 87 సంయుక్తంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సభ్యులలో ఒకరైన కెఆర్ అండ్ సన్స్ డైరెక్టర్ కెఆర్‌బి ప్రకాష్ 100వ రక్తదానం శనివారం వాల్తేర్ క్లబ్‌లో రక్తదాన శిబిరం, సన్మాన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ కెఆర్‌బి ప్రకాష్ ఒక ఉదాత్తమైన లక్ష్యం కోసం ఈ అరుదైన ఘనత సాధించారని అభినందించారు. నిత్యం రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఆయన సూచించారు. విశాఖపట్నం కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ కె ఇంజనీర్ ఐఆర్ఎస్ ప్రత్యేక అతిథిగా హాజరై గత 40 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్నందుకు ప్రకాష్‌ని అభినందించారు. 20కి పైగా సంస్థలతో కలిసి ఈ శిబిరాన్ని నిర్వహించారు. కె ఇంజనీర్ మాట్లాడుతూ కెఆర్‌బి ప్రకాష్ ల్యాండ్‌మార్క్ విరాళం సందర్భంగా మిగతా 11లో

# ఊహల లోకంలో తెదేపా అగ్రనేతలు చంద్రబాబు, లోకేష్

## : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

యుద్ధం మొదలైందని నారా లోకేష్ చెబుతుంటే, రానున్న ఎన్నికల్లో విజయానికి దగ్గర్లో ఉన్నామని చంద్రబాబు జోష్యం చెబుతూ భ్రమాజనిత లోకంలో తండ్రీకొడుకులు విహరిస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి ఏద్దేవా చేశారు. శనివారం సామాజిక మాధ్యమాల వేదికగా ఈ అంశంపై తనదైన శైలిలో స్పందిస్తూ చంద్రబాబు, లోకేష్‌ల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టారు టీడీపీ గెలవకపోతే అదే ఆఖరి ఎన్నికల పోరాటం అని ప్రకటించి చంద్రబాబు 2024 ఏపీ శాసనసభ ఎన్నికల్లో తమదే గెలుపని కర్నూలు జిల్లా రోడ్ షోల్లో తన మాటలు వినడానికి వచ్చిన జనాన్ని చూసి ఉప్పొంగిపోయి మాట్లాడాడని అన్నారు. సభలో కొచ్చే ప్రేక్షకుల సంఖ్యను కొలమానంగా తీసుకొని ఏడాది తర్వాత జరిగే ఆంధ్రా ఎలక్షన్లలో టీడీపీ దే గెలుపని ఆయన చెప్పుకొస్తుండడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఎన్నికలకు ఏడాది ముందు రగిలే రాజకీయ వేడి కారణంగా బహిరంగ సభలకు వచ్చే జనాలు బట్టి పార్టీల జయాపజయాలు తేల్చి చెప్పడం సాధ్యం కాదని అనేక రాష్ట్రాల ఎన్నికలు నిరూపించాయని అన్నారు. తెలుగు ప్రజలను బోల్తా కొట్టించే పన్నాగంలో భాగంగా చంద్రబాబు ఇలా మాట్లాడుతున్నారని ఇప్పటికే ఆంధ్రులు గ్రహించారని విజయసాయిరెడ్డి అన్నారు. మరోవైపు పాదయాత్రపై బయల్దేరిన నారా లోకేష్ కూడా తండ్రి బాణీలోనే మాట్లాడుతున్నాడని, పలమనేరు సభకు వచ్చిన జనాన్ని లెక్కిస్తే వచ్చే మిగతా11లో

# హామీలు నెరవేర్చాము కాబట్టే ప్రతి గడపకు వెళ్ళగలుగుతున్నాం

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం మాడుగుల మండలం సత్యవరం సచివాలయం పరిధిలో రెండవ రోజు జంపెనా గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఆయన శనివారం నూతనంగా 12 లక్షల రూపాయలతో





నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని చిన్నారులతో ఆయన ప్రారంభించారు. మాడుగుల మండలం ఘాట్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటుకు 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. తొలుత సీతారాముల ఆలయంలో స్వామి వారికీ ప్రత్యేక పూజలు చేశారు. వివిధ సంక్షేమ ద్వారా జంపెనా గ్రామంలో 789 మంది లబ్ది దారులకు 4,18,70,160 కోట్ల రూపాయలు ప్రజల ఖాతాలో జమ చేశారు. జంపెనా గ్రామానికి జిల్ జీవన్ మిషన్ ద్వారా 72.50 లక్షల రూపాయలతో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు అదనపు నీటి ఎగువ ప్రాంతకాలనీ వాసుల అవసరాలు మిగతా11లో

# తహాశీల్దార్ కార్యాలయంలో అవినీతిపై 14400కు ఫిర్యాదు

- ఏసిబి అధికారుల దాడిలో పట్టుబడ్డ రావాడ విఆర్ఓ చలపతిరావు -తహాశీల్దార్ కార్యాలయం పక్కనే విఆర్ఓల ప్రైవేటు కార్యాలయం - గతంలో కూడా ఏసిబి అధికారులకు పట్టుబడ్డ విఆర్ఓ చలపతిరావు
- శనివారం రాత్రి వరకు తహాశీల్దార్ కార్యాలయంలో ఏసిబి అధికారుల సోదాలు

*పరవాడ మండలంలో ఏసిబి దాడుల విషయమై రావాడలో చర్చనీయంశమైన విషయం తమ రెవెన్యులో గల కొత్త వెన్నలపాలెం దగ్గర తనకు గల 80 సెంట్ల భూమిని యలమంచిలి మండలం ఎల్.కొత్తురు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మ్యూటేషన్ చేయడానికి దరఖాస్తు చేయగా మొదటి విడతగా 30 సెంట్లు భూమిని మ్యూటేషన్ చేసి మిగిలిన భూమికి మ్యూటేషన్ చేయడానికి తహాశీల్దార్ కార్యాలయంలో లంచం ఇవ్వనిదే పని జరగదు అంటు పలుమార్లు విఆర్ఓ చలపతిరావు లంచం అడిగారని ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేశారని అంటున్నారు. రావాడ విఆర్ఓగా చలపతిరావు బదిలీపై వచ్చినప్పటి నుంచి 2, 3 రోజులకు ఒకసారే కార్యాలయంకు రావడం చేస్తు ఉంటారని అక్కడివారు అంటున్నారు. విఆర్ఓతో ఏదైనా పని ఉంటే పరవాడ తహాశీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న విఆర్ఓల ప్రైవేటు కార్యాలయంకు వెళ్లాల్సి వచ్చిందని పలువురు అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో విఆర్ఓలు ఒక భాగం అయినప్పటికిని వారు తమకు అనేక పనులు ఉన్నాయంటూ సచివాలయంలో మొక్కుబడిగానే ఉద్యోగం సాగిస్తున్నారు.*





పరవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

వ్యవసాయ భూమి మ్యూటేషన్ చేయడానికి లంచం అడుగుతున్నారని 14400 ఫోన్ నెంబర్‌కు వచ్చిన ఫోన్ ఆధారంగా ఏసిబి అధికారులు నిర్వహించిన దాడుల్లో అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ గ్రామ సచివాలయం విఆర్ఓ జివి చలపతిరావ మిగతా11లో

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- కెజిహెచ్‌లో ఒక కోటి 25 లక్షలతో నవీకరించిన పలు విభాగాలను ప్రారంభోత్సవాలు
- ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య, విద్యాశాఖ మంత్రి విడదల రజని



11లో

# మాఘపౌర్ణమి జాతరకు సర్వంసిద్ధం



ఎస్‌రాయవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రేవుపోలవరం సముద్రతీరం వద్ద జరిగే మాఘపౌర్ణమి జాతరకు సర్వం సిద్ధంచేసినట్లులక్ష్మీమాధవ ఆలయధర్మకర్త పిశ్రీరామమూర్తిరాజు తెలిపారు. ఆదివారం జరిగే జాతరకు శనివారం అర్ధరాత్రి నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లుచేస్తున్నామని గ్రామ యువకులు స్వచ్ఛంద వాలంటీర్లుగా భక్తులకు సహాయం అందిస్తారని తెలిపారు.అధికసంఖ్యలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక పోలీస్, రెవెన్యూ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నామని భక్తుల సహాయార్థం ఆలయ కమిటీ అలాగే సత్యసాయి సేవాసమితి రెండుగ్రామాల ప్రజల సహకారంతో భక్తులకు మంచినీళ్ళు భోజనాలు ఏర్పాట్లు చేస్తున్నటుఆయన తెలిపారు. భక్తులు పుణ్యస్నానమాచరించి ఆలక్ష్మీమాధవుడిని దర్శించుకోవాలని కోరారు.

# ఉపమాక వెంకన్న సన్నిధిలో జైల్ శాఖ డిఐజి



## స్వాగతం పలికిన ఆలయాధికార్లు

నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామివారిని ఉత్తరాంధ్రా రీజియన్ డిఐజి ఎంఆర్ రవికిరణ్ శనివారం దర్శించుకున్నారు. దర్శనానికి వచ్చిన డిఐజి రవికిరణ్‌కు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయాధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను డిఐజి రవికిరణ్‌కు వివరించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలతో బహూకరించి ఆయనకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆయన వెంటన జైలు శాఖ డీఎస్పీ కృష్ణారావు, జైలర్ డి.రాజు, డిప్యూటీ జైలర్ కనకరాజులతో పాటు డిఐజిని కలసినవారిలో ఉపమాక ఎంపీటీసీ కొల్నాటి పార్వతి భర్త బుజ్జి, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, ఉపమాక గురుభవాని పీఠం, పీఠాధిపతి దవరసింగిరాంబాబు ఉన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా.వేపాడు చిరంజీవిరావు ప్రకటన



విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరావు అచ్చునాయుడు అధ్యక్షతన గాడు చిన్న కుమారి లక్ష్మీ అప్పలనాయుడు అంగీకారంతో విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పారీ మిగతా11లో




# గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి





విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో జగన్మోహన్‌రెడ్డి పేదల కళ్ళల్లో ఆనందమే చూడాలన్నదే ఆయన ధ్యేయమం అని ఆయన పాలనలో ఉన్నోడు ఏడుస్తున్నాడు పేదోడు సంతోషంతో ఉన్నాడు రాజన్న రాజ్యం రావాలని కోరుకున్న ప్రతి ఒక్కరి కళ నెరవేర్చడం లో వివక్షత లేకుండా పథకాలు అమలు చేస్తున్నారని అని నిరంతరంప్రజల సేవలు అందించాలనే తపనతో ఎక్కువ పని చేసి తక్కువ మాట్లాడే నాయకుడని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూ లో భాగంగా భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు మొదటిరోజు 313 ఇళ్ళు గడపగడపకు తిరిగి జగనన్న మూడేళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్త కంఠంతో చెప్పారన్నారు. ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడుగగా అందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అయోధ్య నగర్ పరిధిలో వైయస్సార్ నగర్‌లో ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు బ్లాక్‌కి బ్లాక్‌కి మధ్య ఇంటర్నేషనల్ రోడ్లు చాలాకాలం నుంచి పాడైపోయాయి. మరమ్మత్తులు చేపట్టాలని సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కారంపై సంపూర్ణ హామీ ఇచ్చిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు, వార్డు ప్రెసిడెంట్‌లు సచివాలయం కన్వీనర్లుత, ఆయా పదవుల్లో ఉన్నవార్డు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.

# గిరిజనుల మనుగడకు తీవ్ర ప్రమాదం

## హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదనలు విరమించుకోవాలి

## మాజీ ఎంపి, సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎం.మధు

పాడేరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వంలో గిరిజనులు మనుగడకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడిందని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపి ఎం.మధు తీవ్రస్థాయిలో విమర్శించారు.శనివారం పాడేరు అటవీశాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపి మధు మాట్లాడారు.జిఓ నెంబర్-3 రద్దు చేయడం వలన గిరిజనులకు ఉన్న కొద్దిపాటి ఉద్యోగ అవకాశాలు కూడా గిరిజనులకు దూరంఅయ్యాయని ఆయన అన్నారు.ఈ మధ్య ఇరిగేషన్ శాఖలో తీసిన ఉద్యోగాల భర్తీలో 440 మందిని నియమిస్తే అందులో నలుగురు గిరిజనులు మాత్రమే రిక్రూట్ అయ్యారని మాజీ ఎంపి మధు ఆందోళన వ్యక్తం చేసారు.1/70 భూదలాయింపు చట్టంపై సుప్రీంకోర్టులో కేసు వేయగా జనవరి నెలలో అడ్మిట్ అయిందని రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌క్లూడ్ కాలేదని 1/70 చట్టం రద్దయితే గిరిజనుల మొత్తం గిరిజనులంతా లేకుండా ఉండే పరస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని మాజీ ఎంపి మధు స్పష్టం చేసారు.ప్రస్తుతం గిరిజనులకోసం ఎన్నో రక్షణ,హక్కులు చట్టాలు ఉంటున్నా గిరిజనులకు రక్షణ లేకుండా పోతుందన్నారు.గిరిజన ప్రాంతంలో వ్యాపారాలు,హోటళ్ల తదితర వ్యాపారాలు అన్నీ కూడా గిరిజనేతరులే అనుభవిస్తున్నారని మధు అన్నారు.గిరిజనులకు ఒరిగే చాలా స్వల్పం మాత్రమేనని మాజీ ఎంపి మధు అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు హైడెల్ పవర్ ప్రాజెక్టు పేరుతో గిరిజనప్రాంతాల్లో ఒక్క అల్లూరి జిల్లాలోనే నాలుగు ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రకటించిందని ఆయనతెలిపారు.ఈ నాలుగు ప్రాజెక్టులను అమలు జరిపితే 97 గిరిజన గ్రామాలు 15వేల మంది గిరిజనప్రజలు 20వేల ఎకరాల సాగు భూములు ప్రామాదంలో పడతాయని మాజీ ఎంపి మధు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్టానికి రాజదాని లేకుండా చేసిందని,రైల్వే జోన్‌కు అవసరమైన నిధులు ఈ బడ్జెట్‌లో కూడా కేటాయించలేదన్నారు. గిరిజన యూనివర్సీటీ లేదని అలాగే కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్టంలో 13 విద్యసంస్థలు నిర్మిస్తామని చెప్పినా కేంద్ర ప్రభుత్వం అంతంత మాత్రంగానే ఉన్నాయని మాజీ ఎంపి మధు తెలిపారు.విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రమాదంలో పడతాఉందని విశాఖ ఉక్కు ఒక్కటీ విశాఖపట్నంలో ప్రభుత్వ రంగంలో ఉంటే దానివలన ఎంతో మంది గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని ఆయన అన్నారు.విశాఖ ఉక్కును ప్రైవేటీ పరం చేస్తామని బిజెపి ప్రయత్నిస్తుంటే అది కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు.కడప ఉక్కులేదని వెనుక బడిన ప్రాంతాలకు మద్దతుగా నిధులు ఇచ్చిసహకరిస్తామనే మద్దతు లేదని మాజీ ఎంపి మధు అన్నారు.ప్రత్యేక విభజన హామీలు అమలు జరగక రాష్టానికి రాజదానిలేక గిరిజనులకు రక్షణ లేక రాష్టంలో వైసిపి ప్రభుత్వం పరిపాలన దిక్కుమాలిన పాలనగా ప్రజలకు తయారు అయిందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు.వైసిపి ప్రభుత్వం విద్యారంగంలో తీసుకున్న నిర్ణయాలు అంగన్‌వాడీలను తీసుకువచ్చి విద్యరంగంలో కలిపి క్రీడల్లో మార్పులు తీసుకువచ్చి అఖరికి ఆశ్రమాల్లో హెల్త్ అసిస్టెంట్లను కూడా రద్దు చేసి గిరిజన విద్యార్థులకు తీరని అన్యాయ ం ప్రభుత్వం చేస్తుందని ఆయన ఆరోపించారు.గిరిజన ప్రాంతంలో మలేరియా,టైయిఫాడ్ తదితర వ్యాధులు ఎక్కువగా ఉంటాయని సెలిబ్రియల్ మలేరియా భారతదేశం మొత్తంలో విశాఖ,తూర్పుగోదావరి మన్య ప్రాంతాల్లోనే ఎక్కువగా వస్తాయని ఇది వచ్చిందటే చనిపోవడమే తప్పా బ్రతకడం కష్టం అని మధు అన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆశ్రమాల్లో హెల్త్ అసిసె ంట్లను రద్దు చేయడం విద్యార్థులకు తీవ్రమైన నష్టం విద్యార్థుల భవిష్యత్‌కు తీవ్రమైన ప్రమాదం పడుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఇప్పటికైనా మారలని మాజీ ఎంపి మధు డిమాండ్ చేసారు.సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికైనా మించిపోయింది ఏమీలేదని మూడు రాజదానులకు స్వస్తి చెప్పి ప్రత్యేక హోదా విభజనహామీ కోసం ఆందోళనకు బలపరుస్తూ డిల్లీ పార్లమెంట్‌లో రెండు రోజులుగా పార్లమెంట్‌ను 16 రాజకీయపార్టీలు స్థంభింపజేస్తూ ఆందోళన చేస్తుంటే జగన్మోహన్‌రెడ్డి ఉలకుడు పలకడూ అంటూ అదానీకి గంగవరం పోర్టు దారాదత్తత చేసారని ఇక్కడ హైడల్ పవర్ ప్రాజెక్టు కూడా అదానీకే ఇచ్చారని మదు తెలిపారు.అదానీ దొంగలెక్కలు చెప్పి ప్రభుత్వం దగ్గర ,స్టేట్ బ్యాంకు ఆప్ ఇండియా దగ్గర అప్పులు తీసుకొని ప్రజలను మోసం చేసి దేశాన్ని ఆర్థికంగా దివాలా తీసేలా అదానీ చేస్తున్నారని అంతర్జాతీయ పరిశోధన సంస్థలు చెబుతున్నాయని ఆరోపణలు చేస్తున్నాయని మాజీ ఎంపి మధు అన్నారు.దానిపై విచారణ చేయాలని కోరినా సిఎం నుంచి స్పందన లేదన్నారు.రాష్టానికి ద్రోహం చేసిన బిజెపి జగన్మోహన్‌రెడ్డి మద్దతు ఇస్తున్నారని మధు ఆరోపించారు.విపక్షాలు చేస్తున్న ఆందోళనలకు సిఎం మాతో కలిసి రావాలని ఆయన డిమాండ్ చేసారు.జగన్మోహన్‌రెడ్డి,బిజెపి కలిసిచేస్తున్న రా ష్టానికి చేస్తున్న ద్రోహాన్ని బట్టబయలు చేసి త్వరలో అన్ని ప్రతిపక్ష పార్టీలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర బంద్‌కు కూడా పిలుపు నివ్వనున్నామని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి,మాజీ ఎంపి మధు స్పష్టం చేసారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో నిర్మించనున్న హైడల్ ప్రాజెక్టు నిర్మాణాల ప్రతిపాధనలు తక్షణమే ఉప సంహరించుకోవాలని మధు డిమాండ్ చేసారు.గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలమీద 1/70 భూబదలాయింపు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలని,జిఓ నెం 3,హైడల్ పవర్ ప్రాజెక్టు నిర్మాణాలపై రాష్ట్ర గవర్నర్ కు ఫిర్యాదు చేయనున్నామని మాజీ ఎంపి మధు స్పష్టం చేసారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స,కార్యవర్గ సభ్యులు ఎల్.సుందరరావు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువులోగా ఆక్రమించిన డ్రైనేజీలపై ఉన్న దుకాణాలు తొలగించాలి

పాడేరు, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణంరోడ్డుకు ఇరువైపులా షాపులను అలాగే డ్రైనేజీలను సైతం ఆక్రమించి దుకాణాలు,షాపులు వ్యాపారులు పెట్టడం వలన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని కావునా వ్యాపారులు స్వచ్ఛందంగా వాటిని నిర్దేశించిన సమయం లోపు తొలగించాలని లేదంటే పంచాయితీ,రెవెన్యూ సిబ్బంది సహకారంతో తొలగిస్తామని పాడేరు పోలీస్ సబ ఇన్స్పెక్టర్ జి.లక్ష్మణరావు హెచ్చరించారు.శనివారం పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి కళ్యాణమండపంలో పాడేరు పట్టణానికి చెందిన చిరు వ్యాపారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి పాడేరు ఎంపిడిఒ సాయి నవీన్,పాడేరు సర్పంచ్ కొట్టగుళ్ళి ఉషారాణి,గ్రామ పెద్ద కొట్టగుళ్ళి సుబ్బారావు,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడేరు ఎస్ఐ లక్ష్మణరావు మాట్లాడుతూ జిల్లా కేంద్రం కావడంతో పాడేరులో వాహనాలు రద్దీ పెరుగుతున్నాయని,దీనికారణంగా తరుచూ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.పాడేరు పట్టణం రహదారికి ఇరువైపుల బడ్డీలు,దుకాణాలు అలాగే డ్రైనేజీలను సైతం ఆక్రమించి దుకాణాలు పెట్టడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని కావునా ఆక్రమణలు వేసిన దుకాణాలు,బడ్డీలు పెట్టిన వారంతా నిర్దేశించిన రోజుల్లోగా వాటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని లేదంటే పంచాయితీ,రెవెన్యూ సిబ్బంది ద్వారా తొలగించడం జరుగుతుందని ఎస్ఐ లక్ష్మణరావు హెచ్చరించారు.అలాగే రోడ్డు ప్రక్కనే అమ్ముతున్న కాయగూరలు దుకాణాలను అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న రైతు బజార్లో వ్యాపారాలు దుకాణాలు పెట్టుకొని వ్యాపారాలు సాగించాలని ఎస్ఐ స్పష్టం చేసారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు,పాడేరు చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కార్యకర్తలను వేదిస్తే ఉపేక్షించేది లేదు

## మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

కశింకోట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో అధికారపార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను వేదిస్తున్నారని, పార్టీ కార్యకర్తల జోలికొస్తే తాటతీస్తామని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ హెచ్చరించారు. జగన్‌రెడ్డి కేవలం తమ కార్యకర్తలకు కోసమే నవరత్నాలు సర్వే పధకాలను ఇస్తున్నారని ఆరోపించారు.గ్రామాల్లోని పార్టీ శ్రేణుల యోగక్షేమాలు తెలుసుకోవడానికే కాశీంకోట క్యాంప్ కార్యాలయమును ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్నామని అన్నారు. శనివారం మండలంలోని ఎస్పి.పాలెంలో క్యాంప్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ పాల్గొన్నారు.వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని,దానికి ప్రతీఒక్క కార్యకర్త సన్నద్దం కావాలని కోరారు. టీడీపీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయలమురళి,మాజీ సర్పంచ్ యలమంచిలి వెంకటరావు, కలిగట్ల మహాలక్ష్మినాయుడు,మాజీ ఎంపీటీసీ కలిగట్ల సరస్వతి,కలిగట్ల సంజీవ్,కొండా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటఅప్పారావును పరామర్శించిన ప్రముఖులు

కశింకోట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



సీనియర్ పాత్రికేయులు అళ్ల వెంకట అప్పారావు మాతృమూర్తి అళ్ల లక్ష్మీకాంతం ఇటీవల స్వర్గస్తులయ్యారు. శనివారం కర్మ కార్యక్రమం సందర్భంగా ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, రాష్ట్ర గవర బోర్డు చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, తెలుగురైతు ప్రధానకార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపి, ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు, జెడ్పీటీసీ దంతులూరి ఎఫ్‌రాజు, సర్పంచ్‌లు,మాజీ సర్పంచ్‌లు పాల్గొని వెంకటఅప్పారావు కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపారు.

# చెరువులను బాగుచేయడమే లక్ష్యం

## ఎంపిపి కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు

కశింకోట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మండలంలోని చెరువులను బాగు చేయడమే లక్ష్యమని కశింకోట ఎంపిపి కలగా లక్ష్మీగున్నయ్యనాయుడు అన్నారు. జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు అధికారులతో మండలంలోని కన్నూరుపాలెం, తాళ్లపాలెం, ఉగ్గినపాలెం చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువులలో ఉన్న వ్యర్ధపదార్ధాలు, చెత్తను తొలగించి పరిశుభ్రంగా చేస్తామని తెలిపారు. చెరువుల చుట్టూ మొక్కలు నాటడం, సిసిరోడ్లు నిర్మిస్తామని తెలిపారు. అవసరమైతే ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం ఎమ్.పి.టి.సీలు లగిశెట్టి ఫణి, ఇంధల హేమలత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బత్తుల పరిమలదేవి పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను నాశనంచేసే విధంగా బడ్జెట్

నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త




కేంద్రం ప్రవేశపెట్టిన విద్యాబడ్జెట్ 2023-24 కార్పోరేట్ విద్యా సంస్థల ప్రయోజనాలకు దోహదపడుతుందని ప్రభుత్వవిద్యావ్యవస్థను నాశనం చేయాలనే ఉద్దేశ్యంతో రూపొందించినట్లుగఉందని అనకాపల్లి జిల్లాఉపాధ్యక్షులు బాబ్జి శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు భానత విద్యార్థిఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నక్కపల్లి సిఐటి యూ కార్యాలయంలోజరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో బాబ్జి మాట్లాడారు. దేశంలోని విద్యార్థుల విభాగా నిసంభందించి కేంద్రబడ్జెట్ 2023 పూర్తిగా నిరుత్సాహపరిచారన్నారు. గతబడ్జెట్‌లోకేటాయించిన నిదులు ఎంత ఖర్చుచేసారన్న దానిపై కూడా ప్రభుత్వంవద్ద సమాధానలేదన్నారు. స్వచ్ఛందసంస్థలతో కలిసి పనిచే యాలని బడ్జెట్‌లో పెట్టిన నిభందవిద్యాప్రైవేటీకరణ వ్యాపారీకరణ వరదగేటును తెరుస్తుందని ఆరోపించారు. విద్యారంగానిపూర్తిగా ప్రైవేటీకరించే ప్రణాళికను ఈబడ్జెట్ ప్రతిబింబిస్తుందన్నారు. ఈబడ్జెట్‌నుప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లానాయకులు సింహాద్రి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎండీఓ సీతారామరాజును సత్కరించిన ఎన్జీఓ నేతలు

నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ఉమ్మడివిశాఖజిల్లా పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులుసంఘం కార్యదర్శిగా ఏకగ్రీవంగఎన్నికకాబడిన నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరి సీతారామరాజును ఎన్జీఓనేతలఅభినందనలు తెలియ చేస్తూ సత్కరించారు. నక్కపల్లి ఎన్జీఓ సంఘం తరుపున ఆయననఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా యూనిట్ అధ్యక్షులు మజ్జిగణపతిరావు మాట్లాడుతవిశిష్టమైన వ్యక్తిత్వంతో ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించడంలో ముందుండిసీతారామరాజు లాంటి వ్యక్తి దగ్గర పనిచేయడం ఉద్యోగుల అదృష్టంగా చెప్పారు. యూనియఎనాయకునిగా ఎన్నో ఏళ్ళనుండి ఉద్యోగుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికిఅంకితభావంతో కృషిచేస్తున్నారని తెలిపారు. ఏపిఎన్జీఓ ఉపాధ్యక్షులు ఎంశ్రీను,ఎస్ఎస్‌బి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమఅధికారిగా పేరుపొందిన రాఉద్యోగుల సంఘం కార్యదర్శిగా ఎన్నిక కావడం ఉద్యోగుల అదృష్టంగా భావిస్తున్నామనిఈసందర్భంగా తెలియచేసారు. ఎండీఓ, ఎంఆర్‌ఓ కార్యాలయ సిబ్బంది జ్యోతి, మూర్తి,కన్నబాబు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# దెందుకూరికి ఘనసత్కారం

నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



జిల్లాలో నక్కపల్లికి మంచిగుర్తింపు తెచ్చిన నక్కపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరిసీ తారా మరాజును మండలంలో పాత్రికేయులు ఘనంగా సత్కరించారు. జిల్లాకలెక్టర్ చేతులమీదుగా ఉత్తమఅధి కారిగా గుర్తింపుతెచ్చుకోవడం సంఘంలో జిల్లాప్రధానకార్యదర్శిగా ఎన్నికవ్వడంతవారిని అభినందించారు. మండలపరిషత్ అధ్యక్షులు వీసం నానాజీ చేతులమీదుగాపాయకరావుపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఆచంటరామకృష్ణ సీనియర్ పాత్రికేయులదవరసింగిరాంబాబులు దుశ్వాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసిసభ్యులు కొల్నాటిబుజ్జి, మాజీఎంపీటీసి కొప్పిశెట్టిహరిబాబు, ఈవోపిఆర్‌డి వెంకటనారాయణసీనియర్ పాత్రికేయులు జిల్లాఎక్రిడేషన్‌కమిటీ సభ్యులు కోరాడచంద్రరావు, నర్సి హరిబాబుఉన్నారు.

# మహిళలకు కుట్టుమిషన్‌పై శిక్షణ



నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు గ్రామంలో ఎస్సీగ్రామంలో నక్కపల్లి ఎఫ్‌పిసి సీఈఓగింజాలఅప్పారావు ఆధ్వర్యంలో ఎస్సీ మహిళలు 20మందికి కుట్టుమిషన్ శిక్షణలభాగంగా కృషివిజ్ఞాన కేంద్రం బిసిటి వారి సహకారంతో మహిళలకు కుట్టుమిషన్‌శిక్షణ నిమిత్తం అవసరమైన కత్తెర తదితర కొలతపరికరాలను ఇచ్చారు. ఈశిక్షణాకార్యక్రమం6నెలలపాటు జరుగుతాయని తెలిపారు. ఈగ్రామంనుండే నైపుణ్యంగల టీచర్ పార్వతీదేవినిఎంపికచేసినట్లు తెలిపారు.

# పద్మశ్రీఅవార్డు గ్రహీత చింతలపాటి వెంకటరాజుకు సత్కారం

నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



భారతప్రభుత్వంనుండి పద్మశ్రీఅవార్డు అందుకున్న చింతలపాటి వెంకటరాజును శనివారం సత్కరించారు. ఏటికొప్పాకకు చెందిన చింతలపాటి వెంకటరాజు కళారంగంలో నిష్ణాతులుగా పేరొందారుఈయన తయారుచేసిన బొమ్మలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటాయనడంలఎటువంటి సందేహంలేదు. బొమ్మలను చక్కని ఆకృతిలో రూపొందించేందుకు విశిష్టమైనసవలు చేస్తున్న కళాకారులు చింతపా టివెంకటరాజును ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ అవార్డు బహూకరించింది. ఈసందర్భంగా అడ్డుకోడ్డులో శనివారం పాకలపాటిరవిరాజు, యేజర్లసీతారామరాజు, నల్లపురాజు వెంకటపతి రాజు,దాట్ల అప్పలరాజు, చింతపాటివ ఎణికృష్ణ, రంగరాజు, సాగిపాండురంగావర్మ, యేజర్లకిరణ్‌కుమార్‌వర్మ,వేగినాయుడు వీరంతా పద్మశ్రీఅవార్డు గ్రహీత చింతలపాటి వెంకటరాజును సత్కరించారు.

# సాయిలక్ష్మికి అండగా ఉంటాం

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అజయ్‌బాబు

పాయకరావుపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



లైంగికవేదింపులకు గురైన పిఎల్‌పురం గ్రామానికి చెందిన దళితవివాహిత మహిళ సాయిలక్ష్మికఅండగా ఉంటామని అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొక్కాఅజయ్ బాబు అన్నారుశనివారం పిఎల్‌పురం గ్రామంలో సాయి లక్ష్మి ఇంటికి వెళ్ళి దొక్కాఅజయ్‌బాబు ఆధ్వర్యంల ఎమ్మార్పీఎస్ నాయకులు సాయిలక్ష్మిని పరామర్శించారు. ఈ సంధర్భంగా సాయిలక్ష్మి తనను విఆర్వో నాయుడు ఇంటిస్థలం పక్కాగృహం ఇప్పిస్తానని ఏవిధంగా వేదించాంఎమ్మార్పీఎస్ నాయకులకు వివరించారు. అనంతరం అజయ్‌బాబు మాట్లాడుతూ ప్రభుతపథకాల పేరుతో మహిళలను ప్రభుత్వ ఉద్యోగులు వేదిస్తుంటే రాష్ట్రప్రభుత్వం ఏంచేస్తుందప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు పనులకు పాల్పడుతున్న ఉద్యోగులపై చట్టపరమైన చర్యలతీసుకోవాలని అన్నారు. ఎసీ స్సెల్ నియోజకవర్గకన్వీనర్ సత్యనారాయణ మాట్లాడుతూ సాయిలక్ష్మిని లైంగికంగా హింసించి పరువు తీసిన విఆర్వోనాయుడుపై తక్షణం ప్రభుత్వంచర్య తీసుకోవాలని అదేవిధంగా పరువునష్టం కింద సాయిలక్ష్మికి ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లానిదుల నుంచి ఆర్థికసహాయం అందచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ ఎపిఎమ్మార్పీఎస్ ఇంచార్జి పెదపూడిగౌరయ్య, ఎపి ఎమ్మార్పీఎస్ కాకినాడ జిల్లా ఆరగులమోసే, టిడిపి ఎస్సీసెల్ కన్వీనర్ ఏడిదసత్యనారాయణ, ఎపి ఎమ్మార్పీఎస్ వర్కింగ్‌ప్రెసిడెంటు ఏడిదసురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు జోరుగా సాగిన గడపగడపకు వైసీపీ ప్రభుత్వం





గాజువాక, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

జీవీఎంసీ 67వ వార్డు పెంటయ్యనగర్‌లో శనివారం గడపగడపకు వైసీపీ ప్రభుత్వం రెండవ రోజు కూడా జోరుగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి హాజరయ్యారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం ఏ ఒక్క ఇంటిని ఏ ఒక్క లబ్దిదారుడిని వదలకుండా అందరినీ కలవాలనే ఎమ్మెల్యే ఆలోచనలకు అనుగుణంగా కార్యక్రమం ముందుకు సాగింది. డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు గౌస్, పల్లా పెంటారావు, అచ్చినాయుడు, దాడి రమేష్, ఇషాక్, గణేష్, లక్ష్మీ, అన్నపూర్ణ, వార్డు కన్వీనర్ పల్లా సురేష్‌కుమార్, పెంటయ్యనగర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కార్మికులను మభ్యపెడుతూ పబ్బంగా గడుపుకుంటున్నారు

గాజువాక, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



కార్మికులను మభ్యపెట్టిన గత ప్రస్తుల గుర్తింపు యూనియన్‌లు కార్మికుల వేతన విషయంలో సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక వర్గాన్ని మభ్యపెట్టి మోసం చేసాయని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్‌లో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేతన ఒప్పందంలో ప్లాంట్‌లో బోర్డు ఒప్పందం అయ్యిందని కబుర్లు చెబుతూ కార్మికులను మోసం చేశారన్నారు. ఇప్పుడు కార్మికులకు గత గుర్తింపు సంఘం, ప్రస్తుత గుర్తింపు సంఘం ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కార్మికులను మోసం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వేతన సవరణ విషయంలో కార్మిక వర్గం తీవ్ర అన్యాయానికి గురవుతుందన్నారు. గుర్తింపు సంఘం, యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేశాయన్నారు. ఈ విషయాన్ని ఉక్కు మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, కారు రమణ, గొందేశి ప్రభాకర్‌రెడ్డి, కొమ్ము ప్రసాద్, ఎస్‌పి నాయుడు, డి.మోహన్, మొల్లి ఈశ్వరరావు, సీహెచ్ సుదర్శన్‌రావు, గంగవరం గోపి, లోకేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ ఫౌండేషన్‌లో 16సం. విద్యార్థికి క్లిష్టమైన శస్త్రచికిత్సను నిర్వహించిన వైద్య బృందం

పీఎం పాలెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాలో ఉత్తమమైన కంటి వైద్య సేవలను అందించే శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి 16సం.ల పెండ్రా శాంసన్ అనే విద్యార్థికి అతి క్లిష్టమైన పిడియాట్రిక్ కంటి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో శంకర్ ఫౌండేషన్‌లో పిడియాట్రిక్ కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా.సువర్ణ మాట్లాడుతూ విశాఖపట్నానికి చెందిన పెండ్రా శాంసన్‌కు చిన్న తనం నుంచి కంటిలో పుట్టుకతో జన్యపరంగా ఏర్పడిన కాటరాక్ట్ కారణంగా కంటిలో నల్లగుడ్డ చాలా చిన్నదిగా ఉండడం వలన చూపు మందగించిందని ఆమెకు శుక్లాన్ని తొలగించి అద్దం అమర్చడం ద్వారా శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, సీఈఓ కెబిఎన్ మణిమాల శస్త్ర చికిత్స చేయడం ద్వారా ఆసుపత్రికి ఖ్యాతిని తెచ్చిపెట్టినందుకు డా.సువర్ణను ఆమె బృందాన్ని అభినందించారు.

# పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులకు సమీక్ష సమావేశం

పీఎం పాలెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయ సమావేశ మందిరం నందు జోన్-8లో గల పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు ఫ్యామిలీ ఫీజిషియన్ కాన్సెప్ట్ గురించి స్పెషలిస్ట్ డాక్టర్ సేవల మీద, పట్టణ హెచ్‌డిఎస్ కమిటీలు ఏర్పాటు మీద, సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ మీద సమీక్ష చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై సమీక్ష చేశారు. సిబ్బంది అందుకు కూడా సమయపాలన పాటించాలని ఎఫ్ఆర్ఎస్ హాజరు 100 శాతం సాధించాలని ఆదేశించారు.

# దెందుకూరి సీతారామరాజుకు ఘన సత్కారం





నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రజా ప్రతినిధుల మన్ననలను పొందిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరి సీతారామరాజును మండల పరిషత్ ఎంపీటీసీ, సర్పంచ్‌లు శనివారం ఘనంగా సత్కరించారు. ఇటీవల జిల్లా ఉత్తమ అధికారిగా జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంశలందుకోవడం, పంచాయితీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా (ఉమ్మడి)ల ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావుల ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా ఘనంగా సత్కరించారు. సీతారామరాజు ఇవో ఆర్డీ వెంకట నారాయణలాంటి అధికారులను ప్రతి ఒక్క అధికారి ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర కాపుకార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని వీసం, డిసీఎంఎస్ ఉపాధ్యక్షులు అయినంపూడి మణిరాజు, వైఎస్సార్ మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొండ్ర కాసులు, మేరుగు నాగేశ్వరరావు, ఒసిపల్లి అప్పలస్వామి గంటా తిరుపతిరావు, తంగెళ్ల కృష్ణ, బచ్చల రాజు, పకుర్తి వెంకటరమణ, కొల్నాటి పార్వతి, సర్పంచ్‌లు ఏడిద నూకరత్నం, చందిన కొండలరావు, వెదుళ్ల వరలక్ష్మి, వైకాపా నాయకులు వెదుళ్ల పాపారావు, వెదుళ్ల రమణి, సర్పంచ్ మైలపల్లి శ్రీనులు ఉన్నారు.

# మండల హౌసింగ్ అధికారిగా రాజు

నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మండల గృహ నిర్మాణ శాఖాధికారిగా రాజును నియమిస్తూ పిడి కూర్మినాయుడు నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు శనివారం రాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జగనన్న గృహ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు సహకరించాలని, ఉగాది నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేసేటట్టు కృషి చేయాలని రాజు కోరారు. గృహ నిర్మాణాల బిల్లు విషయంలో ఎటువంటి ఆలస్యం ఉండదని తెలిపారు.

# వైస్ ఎంపీపీ పదవికి లోవలక్ష్మి రాజీనామా

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండల పరిషత్ ఉపాధ్యక్షురాల పదవికి కోనవరలక్ష్మి శనివారం రాజీనామా చేశారు. ఇప్పటి వరకు ఉపాధ్యక్షురాలుగా ఉన్న లోవలక్ష్మి శుక్రవారం జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో కోన లోవలక్ష్మిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడంతో మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి ఆ మండల జెడ్పీటీసీ కాకరదేవి సమక్షంలో అందజేశారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన బోలిశెట్టి శారదాకుమారి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎంపీపీ గా కోన లోవలక్ష్మి ఎన్నిక కావడంతో ఈ రాజీనామా అనివార్యమైంది.

# మండల సమావేశంలో సమస్యలపై నిలదీత

## మట్టి, గ్రావెల్, అక్రమ తవ్వకాలపై గళమెత్తిన మండల సభ్యులు

నక్కపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



అక్రమాలు జరుగుతున్నప్పటికీ బాధ్యత కలిగిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం దారుణమని, ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ సమస్యలు పరిష్కారం కావడం లేదంటూ సర్పంచ్‌లు ఎంపీటీసీలు నిలదీశారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన ఎండివో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, రెవెన్యూ, ఇసిడిఎస్, హౌసింగ్, సివిల్ సప్లయ్, ఆరోగ్యశాఖతోపాటు సర్వే విభాగాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఉద్దండపురం సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, బ్యాగ్ సక్రమంగా లేవని,ధాన్యం కే ంద్రాల్లో కాకుండా బిక్కవోలు తీసుకువెళ్ళ మంటే ఎలాగని ఎవో ఉమాప్రసాదును ప్రశ్నించారు. గన్నీ బ్యాగ్స్ విషయం వాస్తవమేనని సరిచేసేందుకు ప్రయత్నిస్తానని బిక్కవోలు ధాన ్యం తరలింపు విషయంలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు. ఎంపీటీసీ (కో-ఆప్షన్) లొడగల చంద్రరావు, పీఎసీఎస్ అధ్యక్షులు (నక్కపలి ) యలమంచిలి తాతబాబు, బచ్చలరాజులు ఫిబ్రవరి 15వ తేదీతో ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని చెప్పారని మార్చి 15వ తేదీ వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు. స్పందించిన వైస్ ఎంపీపీ వీసంనానాజీ ప్రత్యేక తీర్మానం చేసి పంపిస్తామన్నారు. ప్రధానంగా చెరువులు, పంటకాల్వలు అనకుండా కొండలతో సైతం అక్రమంగా మట్టి, గ్రావెల్ త్రవ్వేస్తున్నారని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని చినతీనార్ల, తిప్పలవాని చెరువలో ఇదే పరిస్థితి. ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, ఎంపీటీసీలు మేరుగు అప్పలరాజు చెరువులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా మట్టి త్రవ్వేశారని వారిపై చర్యలు ఏమీ తీసుకున్నారని ఆర్ఐ ప్రసాదును నిలదీశారు. ఇప్పటికే కేసులు నమోదు చేశామని త్రవ్విన కాల్వవిషయమై సర్వే చేస్తామని, మట్టి క్యూబిక్ మీటర్ల ప్రకారం కొలతలు వేస్తామని చెప్పగా సంతృప్తి చెందలేదు. ఇరిగేషన్ అధికారి లోకేష్ ఈ విషయంపై కేసులు పెట్టామని అన్ని ఇరిగేషన్ ట్యాంకుల్లో బోర్డు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మండలంలో కొండలు హెచరీలకు, పరిశ్రమలకు గ్రావెల్ వ్యాపారులు రాత్రి చవుళ్ల గ్రావెల్ తరలించుకుపోతున్నారని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను నిలదీశారు. త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి పొటోలతో సహా ఫిర్యాదు చేస్తామని నానాజీ చెప్పారు. జలజీవన్ పనుల వల్ల సిమెంటు రోడ్లు పాడైపోతున్నాయని శివారు గ్రామాలకు పైపు లైన్లు వేయాలని ఎఇ నాగభూషణం దృష్టికి సర్పంచ్‌లు పొడగట్ల వెంకటేశ్వరరావు, అల్లు పార్వతి మైలపల్లి శ్రీను, ఎంపీటీసీలు, బచ్చల రాజు, కొండ్రకాసులు, మెరుగు నాగేశ్వరరావులు తీసుకురాగా స్పందించిన ఎఇ నాగభూషణం రోడ్లు పాడైన దగ్గర మళ్లీ రోడ్లు వేస్తామని చెప్పడంతో సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. బ్రతికి ఉంటుండగానే పింఛన్లు తీసేస్తున్నారని, ముందుగా వారి స్థితి గతులపై విచారణ చేయడం లేదని, ఇది దారుణమని, రేషన్ కార్డుల్లో లోపాలను సరి చేయాలని పిఎస్‌డిటి నాయుడును డిఎల్ పురం ఎంపీటీసీ కొండ్ర కాసులు నిలదీశారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని, లోపాలను సరిచేస్తామని చెప్పారు. పెదతీనార్ల అంగన్వాడీ భవనం లేక చిన్నపిల్లలు నానా అవస్థలు పడుతున్నారని సర్పంచ్ మైలపల్లి శ్రీను, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావులు ఇసిడిఎస్ అధికారిని ప్రశ్నించారు. జిల్లా అధికారులు దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు సూపర్ వైజరు తెలిపారు. సర్వే విషయంలో నివేదిక ఇవ్వడం ఆలస్య మవుతుందని, సచివాలయాల్లో సర్వేర్లు అందుబాటులో ఉండడం లేదని సభ్యులు మేరుగు నాగేశ్వరరావు, సర్పంచ్ శ్రీను, రాజేష్‌లు, సర్వే వారిని ప్రశ్నించగా అటువంటి సమస్య లేకుండా చూస్తానని, అధికారుల దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. దీంతో పాటు పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో వేంపాడు పీఎసీఎస్ అధ్యక్షులు సూరకాసుల రామలక్ష్మి, ఇవోఆర్పీ వెంకటనారాయణ, ఎఇ కృష్ణ, ఎంఇఒ డివిడి ప్రసాద్‌లతో పాటు పలువురు ఎంపిటిసి, సర్పంచ్‌లు ఉన్నారు.





# పవన్‌కళ్యాణ్ టిడిపి సీనియర్ కార్యకర్త

- కొడుకు రోడ్డున పడితే.. దత్తపుత్రుడు వెట్టిచాకిరి చేస్తున్నాడు - కాపులందరినీ టిడిపికి తాకట్టు పెట్టబోతున్నాడు
- రాష్ట్రంలోని పరిస్థితులను కాపులు నిశితంగా పరిశీలించాలి - రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభావం ఏమాత్రం ఉండదు
- శ్రీకృష్ణదేవరాయ కాపు సామాజిక భవన ప్రారంభోత్సవం : మంత్రి అమర్నాధ్ వ్యాఖ్యలు





విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త అని, యువగళం పేరుతో చంద్రబాబు సొంత కొడుకు రోడ్డు ఎక్కితే దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ పార్టీ జెండాలు మోస్తూ వెట్టిచాకిరి చేస్తున్నాడని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వ్యాఖ్యానించారు. పెందుర్తి నియోజకవర్గంలో కోటి 60 లక్షల రూపాయలతో నిర్మించిన కాపు సామాజిక భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రదెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజకీయంగా ఆర్థికంగా కాపు సామాజిక వర్గానికి ఎన్నో ప్రయోజనాలు చేకూర్చిందని అన్నారు. గత ఎన్నికల్లో వైఎస్ఆర్సిపీ తరపున 31 మంది కాపు అభ్యర్థులు పోటీ చేస్తే 27మంది గెలిచారని ఆయన చెప్పారు. రాష్ట్ర క్యాబినెట్లో 25 మంది మంత్రులు ఉంటే అందులో ఐదుగురు మంత్రులు కాపు సామాజిక వర్గానికి చెందిన వారిని ఆయన పేర్కొన్నారు. కాపు సామాజిక వర్గానికి జగన్మోహన్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యతను మరువరాదని మంత్రి అమర్నాధ్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టోచ్చు...పార్టీని స్థాపించిన వారు దానిని సుదీర్ఘకాలం నడపానుకుంటారు. పవన్ కళ్యాణ్ పెట్టిన పార్టీ వేరే వాళ్ల కోసం నడుపుతున్నాడు. అని అమర్నాధ్ విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి 2011లో పార్టీ స్థాపించారని 2019లో అధికారంతలోకి వచ్చారని పార్టీ పెట్టిన తర్వాత ఎనిమిదేళ్లపాటు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొని పోరాటాలు సాగించి ప్రజా బలంతో అధికారంలోకి వచ్చారని అన్నారు. అదే పవన్‌కళ్యాణ్‌కు పార్టీన నడిపే శక్తి, తపన లేదని కాపులందరినీ తీసుకువెళ్ళి తాకట్టు పెట్టాలనుకుంటున్నాడని అందుకు తాము సిద్ధంగా లేమని మంత్రి అమర్నాధ్ స్పష్టం చేశారు. సినిమాలలో అంతో ఇంతో సంపాదించిన పవన్‌కళ్యాణ్ కాపులకు ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. అటువంటి అప్పుడు కాపులు ఆయనకు ఎందుకు ఓటేయాని అమర్నాధ్ ప్రశ్నించారు. 175 స్థానాలకు పోటీ చేయలేని పవన్‌కళ్యాణ్ ఏ విధంగా



ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నారో అని ప్రశ్నించారు. ఈ అంశాలపై చర్చయ జరగాలని కాపులంతా రాష్ట్రంలో నడుస్తున్న రాజకీయాలను నిశితంగా పరివీలించాలని ఆయన కోరారు. పవన్ మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు కలిసి పోటీ చేసినా వైసీపీకి వచ్చే నష్టమేమీ లేదని తమ పార్టీ సింగిల్ గానే పోటీ చేస్తున్నది స్పష్టం చేశారు. ఇదిలా వుండగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇక్కడి సీనియర్ నేతలను కలుస్తున్న విషయమై విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్నాధ్ సమాధానం చెబుతూ వాళ్ళు ప్రయత్నం వాళ్ళు చేసుకుంటున్నారు. దానిని రాజకీయ అలజడి కింద చూడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ ప్రభావం ఏమాత్రం ఉండదని నోటాకి వచ్చే ఓట్లు కన్నా తక్కువే వస్తాయి అని ఆయన అన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ ట్రెండ్...2024లో కూడా కొనసాగుతుందని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

## నేడు శ్రీ ఆంజనేయస్వామివారి దేవాలయంలో మన్యుసూక్త హోమం

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



విశాఖ మెయిన్‌రోడ్డు నందు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామివారి దేవస్థానంలో ఆదివారం ఉదయం 9 గంటలకు మన్యుసూక్త హోమం జరుపడునని తెలిపారు. సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిది నాడు జరుగును ఈ హోమం రుసుము రూ.516/- గాను ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుగోషా, రుణభాద, గ్రహగోషా నివారణ కార్యసిద్ధి కలగును అని తెలిపారు. ఈ కార్యక్రమ వివరాలు దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ స్కూల్‌లో ముందుగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

చినవాల్తేరు మున్సిపల్ స్కూల్‌లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ఆదివారం పుట్టినరోజు వుండగా ముందుగా శనివారం ఉదయం తన పుట్టిన రోజు వేడుకలను స్కూల్ విద్యార్థులతో కలిసి ఘనంగా చేసుకున్నారు. ఒకరోజు ముందుగా పుట్టినరోజు స్కూల్ యాజమాన్యం కోరిక మేరకు సీలింగ్ ఫ్యాన్‌ను ప్రధానో పాధ్యాయులకు ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మధుపాడ రవికుమార్, కాశీ, విజయ, కమల్, శ్రీకాంత్, సత్యారావు, నాగరాజు, తౌఫిక్‌రఫి తదితరులు పాల్గొన్నారు.



## 31వ వార్డులో శ్రీకృష్ణుడి విగ్రహం పున:ప్రతిష్ఠలో పాల్గొన్న గండి బాబ్జీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



31వ వార్డు దక్షిణ నియోజకవర్గంలో గొల్లల పాలెం దగ్గర ఉన్న శ్రీ కృష్ణుడి విగ్రహం పున: ప్రతిష్ఠ కార్యక్రమంలో శనివారం టీడీపీ నాయకులు దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి 25000 రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది. వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, క్లస్టర్ ఇన్చార్జి వాణపల్లి ఫణి కుమారి, నాని, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సిజిఆర్‌ఎఫ్ సదస్సులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్ర వరం, ఏలూరు సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి సదస్సులు నిర్వహిస్తున్నామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిస్కార వేదిక (సిజిఆర్ఎఫ్) ఛైర్ పర్సన్ విశ్రాంతి జడ్జి బి సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం (జోన్-2, డివిజన్, తేదీ 6న ఫిబ్రవరి, రాజమహేంద్రవరం (అమలాపురం డివిజన్, తేదీ 7వ తారీఖు, ఏలూరు (ఏలూరు డివిజన్, తేదీ 9న ఫిబ్రవరి) శ్రీకాకుళం (పాలకొండ డివిజన్ లోని రాజాం సబ్ డివిజన్, తేది 15న ఫిబ్రవరి) విజయనగరం (విజయనగరం డివిజన్, తేది 17) కార్యాలయాల్లో ఉదయం 10.30నుంచి మధ్యాహ్నం 1.30వరకు జరిగే సదస్సుల్లో వినియోగదారులు నేరుగా పాల్గొని విద్యుత్ సరఫరాలో అంతరాయాలు హెచ్చుతగ్గులు, బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, పేరుమార్పిడి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం ట్రాన్స్ ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను ఛైర్‌పర్సన్ సిజిఆర్‌ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునన్నారు. అంతేకాకుండా విశాఖ సీతమ్మధారలోని ఏపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగ దారుల సమస్యల వివరాలను పరిశీలించి విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సదస్సుల్లో ఛైర్‌పర్సన్ బి సత్యనారాయణతో పాటు సిజిఆర్‌ఎఫ్ కమిటీ సభ్యులు ఎస్ హరిబాబు, పి శ్రీనివాస్, డా.రాయసం సురేంద్రకుమార్ పాల్గొంటారు.

## గీతంలో ఉత్సాహంగా షోర్ ఫెస్ట్-2023



రుషికొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శనివారం విశ్వవిద్యాలయం ఆవరణలో రెండోరోజు ఉత్సాహంగా షోర్ ఫెస్ట్ -23లో సినిమా హీరోహిన్ రెజీనా పాల్గొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి దాదాపు 5వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ సంప్రదాయ దుస్తులలో పెద్దఎత్తున హాజరైన విద్యార్థులు కేరింతల మధ్య గీతం ప్రాంగణం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. షోర్ ఫెస్ట్‌ను ప్రో-వైస్ ఛాన్స్‌లర్స్ ప్రొపెసర్ వై. గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ స్టూడెంట్ లైఫ్ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్‌సింగ్, స్పోర్ట్స్ డైరెక్టర్ అరుణ్‌కార్తిక్ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కంటి క్యాన్సర్‌పై అవగాహన అవసరం

### ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యులు ఆక్యులర్ ఆంకాలజిస్ట్ డా॥ నేహా ఘోష్

ఆరిలోవ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం హనుమంతవాక వద్ద ఉన్న ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆక్యులర్ ఆంకాలజిస్ట్ డా॥ నేహా ఘోష్ హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల్లో కంటి క్యాన్సర్ పై అవగాహన చాలా తక్కువగా ఉందని, కొద్ది మందికి కళ్ళల్లో కూడా క్యాన్సర్ రావచ్చు అన్నారు. కంటి క్యాన్సర్ అనేది కంటిలో మరియు కంటి చుట్టు ఉన్న టిష్యూలలో లేదా కనురెప్ప లేదా కంజంక్టివా వంటి కంటి బహిర్గత భాగాలలో ఏర్పడే అనేక రకాలైన క్యాన్సర్ లేదా కణుతులను వివరించే ఒక సాధారణ పదమని తెలిపారు. ఇది నవజాత శిశువులు, పిల్లలు, పెద్దలకు రావచ్చునన్నారు. క్యాన్సరులలో కంటి క్యాన్సర్ సంభావన తక్కువ అని అంచనా, కానీ దీనివలన చూపు అదేవిధంగా ప్రాణం పోవచ్చునని, కణితిని త్వరితరంగా గుర్తించగలిగితే నయమవుతుందని తెలిపారు. అవగాహనా వ్యాప్తి కంటి క్యాన్సర్ త్వరిత రోగనిర్ధారణ సముచిత చికిత్సలో సహాయకారి అవుతుందన్నారు.

## కాకినాడలో జరిగే కరాటే పోటీలకు అనకాపల్లి నుంచి 70 మంది క్రీడాకారులు



అనకాపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కాకినాడ జిల్లాలో జరిగే స్టేట్ కరాటే పోటీలుకు అనకాపల్లి జిల్లా నుంచి సుమారు 75 మంది క్రీడాకారులను కోచ్ చదరం సూరి అప్పారావు గత కొద్దికాలంగా శిక్షణ ఇచ్చి కరాటే పోటీలలో పాల్గొనేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ చదరం సూరప్పారావుకు సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు ఎన్‌హెచ్‌ఆర్‌పిఎఫ్ హోమన్ రైట్స్ అనకాపల్లి టౌన్ సెక్రటరీ కోరుబిల్లి పరమేష్(పరి) పూలమాల వేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు నియామకపత్రాలు అందజేసిన మంత్రి అమర్‌నాథ్



అనకాపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కశింకోట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో కొత్తగా నియమించిన అంగన్వాడీ ఆయాలకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ శనివారం నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా నియమితులైన ఏడుగురు అంగన్వాడీ ఆయాలకు మంత్రి ఈ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో అనకాపల్లి ఎపిపి గొర్లిసూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళబుల్లిబాబు, అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యఓఉడు మందపాటి జానకీరామరాజు, కలగా గున్నయ్య నాయుడు, మలసాల కిషోర్,రా ష్ట్రయువజన విభాగం కార్యదర్శి పలకారవి, రాష్ట్ర క్షత్రియ డైరెక్టర్ వర్మరాజు, జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయం డైరెక్టర్ పొలమరసెట్టిమురళీ, పెద్దిసెట్టి గోవింద్,ఆళ్ళ నాగేవ్వరరావు,పిడి ఉషారాణి, సిడిపిఒ శ్రీలత, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు చేసి స్ఫూర్తిదాయంగా నిలవాలి

### -ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాసయాదవ్

### -న్యూహోప్ ఫౌండేషన్ అవార్డుల ప్రదానం



జగదాంబ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

సామాజిక బాధ్యతతో ప్రతీ ఒక్కరూ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని, ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఎమ్మెల్సీ వంశీకృష్ణశ్రీనివాస్ యాదవ్ తెలిపారు. న్యూహోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాక్‌డేల్‌హోటల్‌లో శనివారం వారియర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులను ప్రదానంచేసారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ఈ విధంగా సత్కరించడం అభినందనీయమన్నారు. డబ్బు అందరూ సంపాదిస్తారు కానీ, ఆ డబ్బునుసమాజానికిఉపయోగపడేవారికిఖర్చు చేసు ంటారుఅటువంటి వారుఎటువంటి స్వార్థంలేకుండా పనిచేస్తారు. న్యూహోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మల్లీశ్వరి అందలో ఒకరు ఆమె చేసే ప్రతీ పనిస్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. విజెఎఫ్ అధ్యక్షుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సామాజిక సేవా రంగంలో విశేసస సేవలందించిన వారికి ఈ అవార్డులు ఇవ్వడంఅభినందనీయమన్నారు. వివిధ రంగాలలోతమ ప్రతిభను కనబరిచి ఇతరులకు స్ఫూర్తిగా నలిలిచిన వారిని గురించి ఈ అవార్డులు అందచేసిన నిర్వాహకులను అభనిందించారు.ప్రతి ఒక్కరు ఏదో ఒక దశలో తోటివారికి తగిన సహాయం అందించాలని శ్రీనుబాబు పిలుపునిచ్చారు. సంస్థ వ్యవస్థాపకురాలు మల్లీశ్వరి మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ప్రారంభించినప్పటి నుంచి నేటివరకు నిర్విరామంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్టు చెప్పారు. తాము చేస్తున్న మంచి కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా అనూహ్య స్పందనవస్తుందన్నారు. తమ ఫౌండేషన్ పనిచేస్తుందని చెప్పారు. పిలిచిన వెంటనే ఈ కార్యక్రమానికి హాజరైన అతిధులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్టు తెలిపారు. జివిఎంసి సిబ్బందికి, జర్నలిజంలో పనిచేస్తున్న ప్రముఖులకు, రిటైర్డ్‌ఆర్మీ ఉద్యోగులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు అతిధుల చేతుల మీదుగా ఈ అవార్డులను అందచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట శ్రీనివాస్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ ఆచార్యులు పరిశోధన పత్రానికి బెస్ట్ రీసెర్చ్ పేపర్ అవార్డు

### -ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్‌లో ప్రచురణ

### -అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి

ఏయూ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు పరిశోధన పత్రానికి బెస్ట్ రీసెర్చ్ పేపర్ అవార్డు నగదు పురస్కారం లభించాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ ప్రచురించే ప్రతిష్టాత మ్మక జర్నల్‌లో విభాగ ఆచార్యులు జి ఎం జె రాజు, జివిఎస్ శర్మ కె వి రమేష్, సి భాస్కర్ శర్మల పరిశోధన పత్రం ప్రచురితమైంది. ఈ పరిశోధన పత్రానికి మూడు విభాగాలలో కెమికల్ వీక్లీ అవార్డు ఐఐసిహెచ్‌ఈ ఎన్‌ఆర్‌సి అవార్డు, కూలూర్ మెమోరియల్ అవార్డులు లభించాయి. ఈ మేరకు దీనికి సంబంధించిన ధృవపత్రాలు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ ఏయూ ఆచార్యులకు అందించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి వి జి డి ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో ఆచార్యులు అభినందించారు. ప్రతిష్టాత్మక జర్నల్‌లో నాణ్యమైన పరిశోధన పత్రాలను ప్రచురించడం, అవార్డుల సాధించడం వర్సిటీకి గర్వకారణంగా నిలుస్తాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ జర్నల్స్‌లో పరిశోధన పత్రాలను ప్రచురించాలని సూచించారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**విశాఖపట్నం-3 బ్రాంచ్, 29-2-35, జిల్లా కోర్టు ఎదురుగా, విశాఖపట్నం. ఫోన్: 0891-2567558, ఇ-మెయిల్: ubin0532894@unionbankofindia.bank**

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం-3** బ్రాంచ్ వారికి దిగువ పేర్కొన్న ఋణగ్రహీత(లు) / కో-అప్లికెంట్స్ / తనఖాదారు(లు) / హామీదారు(లు) చెల్లించవలిసిన బకాయి **రూ. 5,21,734.61/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మరియు అరవై ఒకటి పైసలు)** + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తేది. 01.06.2022 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం-3** బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన **స్థిరాస్తిని తేది 23.02.2023** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఆన్‌లైన్ వెబ్‌సైట్ **https://www.mstcecommerce.com** ద్వారా అమ్మకం జరుపుటకు నిర్ణయించడమైనదని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / కో-అప్లికెంట్స్ / తనఖాదారు(లు) / హామీదారు(లు)కు ఈ నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు దిగువున పేర్కొనబడినవి.

1) ఋణగ్రహీత, కో-అప్లికెంట్స్ మరియు హామీదారుల పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి భోగవరపు కుమారి, ఎల్ఐజి-33, సెక్టార్-6, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-17, 2. శ్రీ భోగవరపు కె.వి.జి ప్రసాద్, ఎల్ఐజి-33, సెక్టార్-6, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-17.

2) సెక్యూర్డ్ క్రెడిటార్ పేరు మరియు చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం-3 బ్రాంచ్, 29-2-35, జిల్లా కోర్టు ఎదురుగా, విశాఖపట్నం. ఫోన్: 0891-2567558, 9564734771. ఇ-మెయిల్ ఐడి: ubin0532894@unionbankofindia.bank

3) అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, ఆనందపురం సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీసు, ఆనందపురం మండలం, గిడిజాల గ్రామ పంచాయితీ, మదుర వేము గొట్టి పాలెం, ఎస్.నెం 4/పి, 5/పి, 7/పి & 8/పి, ప్లాట్ నెం.126 & 127, ఎల్.పి. నెం. 48/2012, "సువర్ణ కుటీర్" ఫేజ్ III, బి-బ్లాక్ నందు 180 చ॥గ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. స్థలానికి హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్రహరీ గోడ, పడమర: ప్లాట్ నెం. 100 & 101, ఉత్తరం: ప్లాట్ నెం. 125.

| | |
|---|---|
| 4) సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎన్‌కంబ్రెన్స్ వివరాలు | ఏమీ లేవు |
| 5) ధరావత్తు చెల్లించడానికి ఆఖరు తేది | 22-02-2023, సా॥ 4.00 గం॥ లోపు |
| 6) వేలం తేది మరియు సమయం | 23-02-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ వరకు (10 ని॥లు అపరిమిత పొడిగింపుతో), ఇ-ఆక్షన్ వెబ్‌సైట్: www.mstcecommerce.com |
| 7) రికవరీ కొరకు సెక్యూర్డ్ డెబ్ట్ యొక్క స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించాలి | రూ. 5,21,734.61/- (అక్షరాల ఐదు లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ముప్పై నాలుగు రూపాయలు మరియు అరవై ఒక్క పైసలు) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తేది. 01.06.2022 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు. |
| 8.1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు ఆస్తి అమ్మబడదు | రూ.14,58,000/- (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల రూపాయలు) |
| 8.2) చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము | రూ.1,45,800/- (అక్షరాల ఒక లక్షా నలభై ఐదు వేల ఎనిమిది వందల రూపాయలు) |

బిడ్డరు ఇ-వేలం అమ్మకమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు మరియు ఇతర వివరములు కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్లు దాఖలు చేసే ముందు బ్యాంక్ వెబ్‌సైట్ : **www.unionbankofindia.co.in** చూడవలసినదిగా కోరడమైనది. బిడ్డర్ వారి మొబైల్ నెం. మరియు ఇ-మెయిల్ ఐడిని ఉపయోగించి **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** సందర్శించవచ్చు. వారు KYC పత్రాలు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది.

ఆసక్తి గల బిడ్డర్లు పై వివరములు తెలుసుకొనేందుకు, ఆస్తి తనిఖీ కొరకు **అధీకృత అధికారి, విశాఖపట్నం-3 బ్రాంచ్, ఫోన్:0891-2567558, 9564734771, ఇ-మెయిల్ ఐడి: ubin0532894@unionbankofindia.bank** ద్వారా బ్యాంక్ పనిదినములలోసంప్రదించగలరు.

తేది: 02.02.2023, స్థలం: విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**ఆశీల్‌మెట్ట బ్రాంచ్**
**10-4-18/ఎ, గ్రౌండ్ ఫ్లోర్, విమలా కాంప్లెక్స్, ఆశీల్‌మెట్ట, రామ్‌నగర్, విశాఖపట్నం-530002. ఫోన్: 0891-2740464, 9182655322, ఇ-మెయిల్ ఐడి: bm1343@unionbankofindia.com**

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6)/6(2) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆశీల్‌మెట్ట బ్రాంచ్** వారికి దిగువ పేర్కొన్న ఋణగ్రహీత(లు) / కో-అప్లికెంట్స్ / తనఖాదారు(లు) / హామీదారు(లు) చెల్లించవలిసిన బకాయి **రూ.20,75,391.61 (అక్షరములా ఇరవై లక్షల డబ్బై ఐదు వేల మూడు వందల తొంబై ఒక్క రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే) + తేది. 01.05.2021** నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆశీల్‌మెట్ట బ్రాంచ్** అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన **స్థిరాస్తిని తేది 23.02.2023** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన ఆన్‌లైన్ వెబ్‌సైట్ **https://www.mstcecommerce.com** ద్వారా అమ్మకం జరుపుటకు నిర్ణయించడమైనదని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) / కో-అప్లికెంట్స్ / తనఖాదారు(లు) / హామీదారు(లు)కు ఈ నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు ధరావత్తు వివరములు దిగువున పేర్కొనబడినవి.

1) ఋణగ్రహీత, కో-అప్లికెంట్స్ మరియు హామీదారుల పేరు మరియు చిరునామా: (1) మెస్సర్స్ శ్రీ సంజన ఎంటర్ ప్రైజెస్, డోర్ నెం. 49-3-1, మొదటి అంతస్తు, మారుతీ ఆశ్రమం రోడ్డు, లలితా నగర్, అక్కయ్యపాలెం ఏరియా, విశాఖపట్నం. (2) శ్రీ పి. నాగరాజు, డోర్ నెం. 49-3-1, మొదటి అంతస్తు, మారుతీ ఆశ్రమం రోడ్డు, లలితా నగర్, అక్కయ్యపాలెం ఏరియా, విశాఖపట్నం. (3). శ్రీమతి ఎం. నాగమణి, భర్త: శ్రీ పి. నాగరాజు, డోర్ నెం. 49-3-1, మొదటి అంతస్తు, మారుతీ ఆశ్రమం రోడ్డు, లలితా నగర్, అక్కయ్యపాలెం ఏరియా, విశాఖపట్నం.

2) . సెక్యూర్డ్ క్రెడిటార్ పేరు మరియు చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆశీల్‌మెట్ట బ్రాంచి, ఆశీలిమెట్ట, విశాఖపట్నం, ఫోన్ నెం. 0891-2740464, 91826 55322, ఇ-మెయిల్: bm1343@unionbankofindia.com

| | |
|---|---|
| 3) సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఎన్‌కంబ్రెన్స్ వివరాలు | ఏమీ లేవు |
| 4) ధరావత్తు చెల్లించడానికి ఆఖరు తేది | 22.02.2023, సా॥ 4.00 గం॥లకు |
| 5) వేలం తేది మరియు సమయం | 23-02-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి 5.00 గం॥ వరకు (10 ని॥లు అపరిమిత పొడిగింపుతో), ఇ-ఆక్షన్ వెబ్‌సైట్: www.mstcecommerce.com |
| 6) రికవరీ కొరకు సెక్యూర్డ్ డెబ్ట్ యొక్క స్థిరమైన సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించాలి | రూ. 20,75,391.61 పై॥ (అక్షరములా ఇరవై లక్షల డబ్బై ఐదు వేల మూడు వందల తొంబై ఒక్క రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే) + తేది. 01.05.2021 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు. |

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, జివిఎంసి లిమిట్స్, లక్ష్మీపురం గ్రామం, (సుజాతనగర్ దగ్గర), గొల్లవిల్లివాని పాలెం, సర్వే నెం. 93/1, మొత్తం 1029 చదరపు గజాలలో 28.52 చదరపు గజాల అవిభాజ్యపు మరియు అనిర్దేపు స్థలంతో "రాఘవేంద్ర రెసిడెన్సి" నాలుగవ అంతస్తులోని కామన్ ఏరియాలతో కలిపి **1150 చదరపు అడుగులు కలిగిన**, డోర్ నెం. 8-101-32 కలిగిన **ఫ్లాట్ నెం. 404** పొలకిర్తి నాగరాజు గారికి చెందినది. **నాలుగవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 404కు హద్దులు:** తూర్పు: ఫ్లాట్ నెం.403, దక్షిణం: ఈ అపార్టుమెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, పడమర: ఈ అపార్టుమెంట్‌కు చెందిన ఖాళీ ప్రదేశం, ఉత్తరం: కారిడార్ మరియు ఫ్లాట్ నెం. 405.

రిజర్వు ధర: రూ. 27,33,000/- ధరావత్తు: రూ. 2,73,300/-

బిడ్డరు ఇ-వేలం అమ్మకమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు మరియు ఇతర వివరములు కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్లు దాఖలు చేసే ముందు బ్యాంక్ వెబ్‌సైట్ : **www.unionbankofindia.co.in** చూడవలసినదిగా కోరడమైనది. బిడ్డర్ వారి మొబైల్ నెం. మరియు ఇ-మెయిల్ ఐడిని ఉపయోగించి **https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** సందర్శించవచ్చు. వారు KYC పత్రాలు మరియు బ్యాంక్ వివరాలను అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది.

ఆసక్తి గల బిడ్డర్లు పై వివరములు తెలుసుకొనేందుకు ఆస్తి తనిఖీ కొరకు అధీకృత అధికారి, **ఆశీలిమెట్ట బ్రాంచి, విశాఖపట్నం ఫోన్: 0891-2740464, 9182655322, ఇ-మెయిల్: bm1343@unionbankofindia.com** ద్వారా బ్యాంక్ పనిదినములలో సంప్రదించగలరు.

తేది: 02.02.2023, స్థలం: విశాఖపట్నం — సం/-అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## మారుమూల గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారించాలి : ఎంపిపి లక్ష్మి



వి.ఆర్.పురం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గ్రామాల్లో వేసవి రాక ముందే తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొందని, తక్ష ణమే గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడిని నివారించాలని ఎంపిపి కారం లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎంపిపి లక్ష్మి, సిపిఎం నాయకులతో కలిసి కుందులూరు గ్రామ పంచాయితీ పరిధిలోని గుల్లేటివాడ గ్రామంలో పర్యటించారు. గుల్లేటివాడ కొండరెడ్ల గ్రామంలోని రక్షిత నీటి పథకం ఓవర్ హెడ్ ట్యాంక్ పనిచేయటం లేదని, ఎవరికి చెప్పినా పట్టించుకోవటం లేదని ఎంపిపి లక్ష్మి ఎదుట వాపోయారు. దీనిపై స్పందించిన ఎంపిపి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని ఆమె వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వం గిరిజన గ్రామాల్లోని నీటి పథకాలు మరమత్తులను యుద్ధప్రాదిపదికన పూర్తి చేయాలని, అవసరమైన చోట్ల కొత్త పథకాలు మంజూరు చేయాలన్నారు. ఎంపిపి వెంట సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు పంకు సత్తిబాబు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

యలమంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను శనివారం అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఎస్సై పాపినాయుడు తెలిపారు. టౌన్ ఎస్సై పాపినాయుడు తెలిపిన వివరాలు ప్రకారం పెద్దపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి నాలుగు మద్యం సీసాలను, మంత్రిపాలెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నుండి నాలుగు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. చట్టవిరుద్ధంగా మద్యం తరలించిన లేదా విక్రయించిన వ్యక్తులపైన చర్యలు తీసుకుంటామని ఎస్సై పాపినాయుడు తెలియజేశారు.

## సబ్‌జైల్‌ను సందర్శించిన ఉత్తరాంధ్ర రీజియన్ జైలు శాఖ డీఐజీ

యలమంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో గల సబ్‌జైల్‌ను శనివారం ఉత్తరాంధ్ర రీజియన్ జైలు శాఖ డీఐజీ ఎంఆర్ రవికుమార్ పరిశీలించారు. సబ్ జైల్లో మొక్కను నాటారు. జైలు పరిసరాలు ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి వంటగదిని పరిశీలించారు. ఖైదీలకు పెడుతున్న ఆహారాన్ని రుచి చూశారు. మీడియాతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కోర్టులో శిక్ష పడే నిందితుల అందరికీ ఒక యూనిక్ ఐడీ ఇస్తారని దీనివల్ల శిక్ష అనుభవించి బెయిల్‌పై వేరొక ప్రాంతానికి వెళ్లి అక్కడ ఏదైనా చేసిన ఈ యూనిక్ ఐడిని ఓపెన్ చేస్తే ఆ నిందితుల తాలూకా మొత్తం బయోడేటా అంతా వస్తుందని దీనివల్ల కేసులు విచారించడానికి, నేరస్తులను పట్టుకోవడానికి సులభతరం అవుతుందని దీనికి సంబంధించి త్వరలోనే స్మార్ట్ జైల్లో సమావేశాన్ని ఏర్పాటు చేశారని పైలెట్ ప్రాజెక్టుగా ఒక రాష్ట్రాన్ని ఎంపిక చేస్తారని అది సమావేశంలో నిర్ణయిస్తారని తెలిపారు. త్వరలోనే దీనిని అమలు చేస్తారని తెలిపారు. ప్రస్తుతం జైల్లో గడుపుతున్న నిందితులు అందరికీ ఆరోగ్యశ్రీ అమలు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నారని తెలిపారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే తనిఖీల్లో భాగంగానే తాను ఈ జైలును సందర్శించినట్లు వచ్చానని తప్పని వేరేది ఏమీ లేదని తెలిపారు. యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్, టౌన్ ఎస్ఐ పాపినాయుడు జైలు శాఖ డిఐజి కలిశారు. ఈ జైలు శాఖ డిఎస్పి కృష్ణారావు, జైలర్ డి.రాజు డిప్యూటీ జైలర్ కనకరాజు యలమంచిలి ఉన్నారు.

## కోటఉరట్ల మండల కో-ఆప్షన్ సభ్యుని ఎన్నిక



కోటఉరట్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

కోటఉరట్ల మండల పరిషత్ కో-ఆప్షన్ ఎన్నిక శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. గతంలో కో ఆప్షన్ సభ్యురాలుగా పనిచేసిన సువర్ణలతకు ఉద్యోగ అవకాశం రావటంతో తను ఆ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసినదే. ఈ మేరకు ఆమె స్థానంలో మరో వ్యక్తిని కో ఆప్షన్ సభ్యులుగా ఎంపిక చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆ స్థానానికి ఎన్నిక జరిగింది. ఈ స్థానం మైనార్టీ కేటాయించడం వలన ఆ స్థానానికి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఉదయశ్రీ, ఎంపీడీఓ చంద్రశేఖర్‌లు ఎన్నికలు నిర్వహించారు. ఈ పదవికి నామినేషన్ ప్రక్రియలో ఆ షేక్ కుదా బాషా ఒక్కరు మాత్రమే నామినేషన్ వేయడంతో ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. ఎన్నికైన కుదా భాషాను ఎన్నికల అధికారి మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యులుగా ప్రకటించి తనచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎన్నికల అధికారి ధృవపత్రం అందించారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి సీతారామరాజు (దత్తుడుబాబు), ఎంపీపీ అప్పలనాయుడు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్ అనిల్ కుమార్ మండల నాయకులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీతకు సన్మానం

ఎస్.రాయవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మండలంలోని ఏటికొప్పాక లక్క బొమ్మల తయారీ కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతలపాటి వెంకటరాజుని స్థానిక నాయకులు సన్మానించారు. స్థానిక లక్క బొమ్మల కళాకారుడు అయిన చింతలపాటికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది. పురస్కారం ప్రకటించాక తొలిసారి స్వగ్రామం విచ్చేసిన ఆయనకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లపరాజు వెంకటరాజు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక కళాకారుడు అయినటువంటి చింతలపాటి వెంకటరాజుకి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించడం గర్వించదగ్గ విషయమని ఆయన ఇంకా మరెన్నో పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. భాజపా జోనల్ ఇన్చార్జ్ రవిరాజు, వేగి నాయుడు, వైఎస్ఆర్సీపీ నాయకులు మణి రాజు, యేజర్ల కిరణ్, శ్రీనురాజు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు పటిష్ట భద్రత



హుకుంపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఈనెల 17 18 19 తేదీలలో జరిగే శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి జాతర ఉత్సవాల సందర్భంగా పటిష్ట భద్రత కల్పిస్తున్నామని పాడేరు సిఐ సుధాకర్ తెలిపారు. శనివారం కుటుంబ సమేతంగా శ్రీ మత్స్యలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం జాతర సమయాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై కమిటీ సభ్యులతో చర్చించారు. అలాగే వాహనాలు పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సమయాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ ముందుగా గస్తీని ఏర్పాటు చేస్తామని అలాగే ప్రతీ వ్యక్తిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఎస్సై సతీష్ సంతకుమారి సింహాచలం నాయుడు గోపాల పాత్రుడు బాలయ్య ఈశ్వర్ హరినాథ్ పాల్గొన్నారు.

## బకాయి వేతనాలు చెల్లించండి

జి.మాడుగుల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



అంగన్వాడీలకు కనీస వేతనాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విజిటేల పేరుతో వేధింపులు ఆపాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, 2020-21 సంవత్సరంలో విధుల్లో చేరిన అంగన్వాడీ లకు 9 నెలల బకాయి వేతనాలు ఇవ్వాలని డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని జి.మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్టు జూనియర్ అసిస్టెంట్ చిన్నయ్య సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోరుతూ ఫిబ్రవరి 6న అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామని అంగన్వాడీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు మండల ఉపాధ్యక్షులు వి.మహేష్, ప్రాజెక్టు సెక్టార్ నాయకులు రాజేశ్వరి, విజయకుమారి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలు చేపడితే చర్యలు తప్పవు

### గంజాయి, మద్యపానానికి విద్యార్థులు దూరంగా ఉండాలి -సేతు ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల మైదానంలో పేరుకుపోయిన చెత్త తొలగింపు : ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్

చింతపల్లి, ఫిబ్రవరి4 ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఎఎస్పి ప్రతాప్ శివకిశోర్ ఆధ్వర్యంలో పేరుకుపోయిన చెత్త సేతు కార్యక్రమం ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ మినుముల శ్రీనివాస్ పాత్రుడు, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అరుణ్ కుమార్‌తో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసా బాటిల్స్ శనివారం తొలగించారు. ఎఎస్పి మాట్లా డుతూ డిగ్రీ కళాశాల మైదానంలో కొంత మంది ఆకతాయిలు మద్యం సేవించి, తాగిన బాటిళ్లను పగలగొట్టి విచ్చలవిడిగా పడవేయడంతో ఆ మైదానంలో క్రీడాకారులకు ఇబ్బందికరంగా తయారవడం ఈ విషయమై పలుమార్లు పలు పత్రి కలలో ప్రచురితమవడంతో సిఆర్పిఎఫ్ పోలీసులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో కళాశాల మైదా నాన్ని ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మద్యం బాటిళ్లు తొలగించడం జరిగిందన్నారు. యువతి, యువకులు గం జాయి మద్యపానానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఎవరైనా అటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఎస్సై అరుణ్ కిరణ్, ఏఎస్ఐ బి.దేవదాసు, హెడ్ కానిస్టేబుల్స్ అనిల్, గిరి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాజబాబు, విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యచంద్ర



నర్సీపట్నం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఫిబ్రవరి 10వ తేదీ నుండి 28వ తేదీ వరకు జనసేన పార్టీ చేపట్టబోయే మూడవ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు విజయవంతం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం. నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర కోరారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నర్సీపట్నం నియోజకవర్గంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా గతంలో జనసేన పార్టీ సభ్యత్వం తీసుకున్న సభ్యులు మరలా రెన్యూవల్ చేయించుకోవాలని కొత్తగా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని అనుకునే వారికి ఇదొక మంచి అవకాశమని తెలిపారు. నర్సీపట్నం టౌన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి శ్రీను, పినపోతుల నాగు, కొత్తకోట రామశేఖర్, గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబర్ల శివ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, బల్ల అశోక్, గూడెపు తాతబాబు, మారిశెట్టి రాజా, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, బైన మురళీ, పరవాడ లోవ, కర్రి సంతోష్, కొప్పాక కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా యూనివర్సిటీ వూషూ టోర్నమెంట్‌కు ఇద్దరు వూషూ బాక్సర్స్

నర్సీపట్నం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ఈ నెల 7 నుండి 11 వరకు పంజాబ్‌లోని చండీఘఢ్‌లో జరుగనున్న ఆల్ ఇండియా యూనివర్సిటీ వూషూ టోర్నమెంట్‌కు నింజాస్ అకాడమీ నుండి వేపాడ ప్రియాంక 70 కేజీల నుండి, లాలం ప్రవల్లిక 75 కేజీల నుండి హాజరు కానున్నారు. వీరిద్దరూ నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్నారు. గత నెలలో స్టేట్ ఆంధ్ర యూనివర్సిటీలో ఇంటర్ కళాశాలలో గోల్డ్ మెడల్ సాధించి ఈ అవకాశం లభించి వెళుతున్నట్లు వూషూ కోచ్ శేఖర్ తెలిపారు. అనంతరం 66వ ఏపి స్టేట్ స్కూల్ గేమ్స్ గోల్డ్ సాధించిన బాక్సర్ బొంతు మౌనికను సన్మానించారు. ఆల్ ఇండియా వూషూ పోటీలలో మెడల్ సాధించి రావాలని కోరారు. చైర్మన్ వెలగా నారాయణరావు, బిజెపి నాయకుడు అడిగర్ల సతీష్, డైరెక్టర్ రమా, బోళెం శివ, మాకిరెడ్డి రవి, శాప్ కోచ్ అబ్బు, డిగ్రీ కళాశాల పిడి సురేష్‌లు అభినందించారు.

## జగనన్న గృహాలను పరిశీలించిన ఎంపీడీవో

నర్సీపట్నం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలోని జగనన్న లేఅవుట్లను నర్సీపట్నం ఎంపీడీవో ఎన్.జయమాధవి పరిశీలించారు. ప్రతి శనివారం జగనన్న లేఅవుట్లను పరిశీలించాలని ప్రభుత్వ ఆదేశాల ఆదేశాల మేరకు గృహాలను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంతో గృహాలను త్వరగా పూర్తి చేసుకోవాలని ఆమె లబ్ధిదారులకు సూచించారు. నిర్మాణాలు ప్రారంభించని వారు త్వరగా ప్రారంభించాలన్నారు. ఆమె వెంట హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుని ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

నర్సీపట్నం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



నర్సీపట్నం మండలం ధర్మసాగరం గ్రామంలో శ్రీకృష్ణుని ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ శనివారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో టిటిడి మంజూరు చేసిన రూ.9కోట్ల వ్యయంతో 90 దేవాలయాలు నిర్మిస్తున్నామని తెలిపారు. మరో వంద దేవాలయాల నిర్మాణానికి ప్రతిపాదన పంపామని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ గొంప కన్నయ్యనాయుడు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో టీడీపీ శ్రేణులు నిరసన



నర్సీపట్నం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్రకు ఆటంకాలు కలిగిస్తున్న తీరుకు వ్యతిరేకంగా నర్సీపట్నంలోని టీడీపీ శ్రేణులు నిరసన శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. అబీద్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. టీడీపీ పట్టణ కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు భరోసా కల్పించాలని, అభివృద్ధిలో కుంటుపడుతున్న రాష్ట్రాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతో యువగళం పేరుతో లోకేష్ పాదయాత్ర చేస్తుంటే ఆ పాదయాత్రను అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం ఎంత వరకు సమంజసమన్నారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో పాదయాత్రకు వచ్చిన స్పందన చూసి జగన్మోహన్‌రెడ్డి డైరెక్షన్లో పోలీసులు పాదయాత్రను అడ్డుకొని వాహనాలను సీజ్ చేయడం బాధాకరమన్నారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, కుట్రలు చేసినా లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర ఆగదన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని హితవు పలికారు. కౌన్సిలర్లు ధనిమిరెడ్డి మధు, శ్రీకాంత్, నాయకులు నేతల నాగేశ్వరరావు, రావాడ నాయుడు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## జలపాతం అభివృద్ధికి అటవీశాఖ సన్నాహాలు

మోతుగూడెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా లక్కవరం రేంజ్ పరిధిలో ఉన్న మోతుగూడెం పంచాయితీలోని పొల్లూరు జలపాతాన్ని అటవీ సంరక్షణ ముఖ్యఅధికారి సిసిఎఫ్ ఎస్.శరవణన్ రాజమహేంద్రవరం శాఖ వారు శుక్రవారం సందర్శించారు. జలపాతం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. తగు సూచనలు సలహాలు అందించారు. మొదటి దశ పనులలో వన సంరక్షణ సమితి సిబ్బందిని నియమించి వారి పర్యవేక్షణలో పర్యాటకులకు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. 50 మీటర్ల దూరంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రెండవ దశ పనులలో పార్కింగ్ తదితర అవసరాల నిమిత్తం శుక్రవారం నుండి జేసిబి మిషన్‌తో పలుచోట్ల భూమిని చదును చేయడం జరుగుతుందన్నరు. జలపాతం సందర్శనకు వచ్చే పర్యాటకులకు కూర్చోవడానికి బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం ఆర్ అండ్ బి రోడ్డు నుండి జలపాతం వరకు అస్తవ్యస్తంగా వున్నా రహదారి పై గ్రావెల్ పరచి చదును చేయిస్తామన్నారు. పర్యటకులకు మరంత ఆహ్లాదకరంగా ఉండేలా అటవి అందాలకు అనుగుణంగా వుండే కళాత్మకమైన బొమ్మలు, అలాగే మహిళలు బట్టలు మార్చుకోవడానికి వెదురుతో గదులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడవ దశ పనులలో జలపాతం వద్ద అన్ని రకాల పువ్వులతో గార్డెన్ కూడా ఏర్పాటు చేయాలని క్రింది స్థాయి అధికారులకు సూచించారు. డిఎఫ్ఓ వాకపల్లి సాయిబాబా ఇన్‌ఛార్జ రేంజర్ కొండలరావు డిఆర్ఓ సత్యనారాయణ రాజు గార్డు వెంకట్ అటవీ సిబ్బంది, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎఫ్ఓ సాయిబాబాకు వైఎస్సార్సీపి వినతిపత్రం అందజేత



మోతుగూడెం/చింతూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చింతూరు డిఎఫ్ఓ వాకపల్లి సాయిబాబాకు పలు సమస్యలపై మండల వైఎస్సార్సీపి పార్టీ నాయకులు ఆయనకు వినతిపత్రం అందించారు. మండలంలో రోడ్లు నిర్మాణలు ఇప్క్ తునికాకు ప్రూనింగ్ మొదలు పెట్టాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని పార్టి నాయకులు తెలిపారు. ఎస్టి కమిటీ సభ్యులు చిచ్చడి మురళి చింతూరు ఎంపీపీ సవలం అమల చింతూరు మండల వైస్సార్సీపీ అధ్యక్షులు రామలింగారెడ్డి, చిడుమూరు సర్పంచ్ కాక అరుణకుమారి చింతూరు సచివాలయం కన్వీనర్లు కారం సాయిబాబా జయరాజు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం రావాలి

అనంతగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మండలంలో అనంతగిరి పంచాయితీ బరజోల టోకురు పంచాయితీ దొరగూడ గ్రామాలలో మాజీమంత్రి అరకులోయ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కిడారి శ్రావణ్ కుమార్ ఇదేం ఖర్మ రాష్టానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి రావాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎక్కడ చూసిన సమస్య లే దర్శనం ఇస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడ ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని ప్రధానమైన త్రాగునీరు రహదారి గృహాలు సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడు తున్నారని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. అనంతగిరిలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్ర 100రోజులు పూర్తిచేసుకున్న సందర్భం గా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం పాదయాత్ర ఆపేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అపలేరన్నారు. 100 కిలోమీటర్లు పూర్తి చేసుకొంటేనే వైసీపీ నాయకుల్లో భయం పట్టుకుంది అంటే 4000 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకొంటే వైసీపీ నాయకులు రాష్టం లో కనబడరని అన్నారు. పార్టీ అధ్యక్షుడు బుజ్జిబాబు ఆనంద్ జోగులు నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు రత్నరాజు మాజీ సర్పంచ్ సారా ధోన్ను వైస్ సర్పంచ్ గాలి నరేంద్ర బిడ్డ లక్ష్మణరావు కళరాజు దుంబరి నాగేశ్వరరావు అమ్మన్న కీల్లో శ్యాం కీల్లో సాయిరాం దుంబరి శ్యాం గజ్జెల రామనాయుడు రంజిత్ చిరంజీవి రాజు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆలస్య, పునర్వివాహ పరిచయ వేదిక

విశాఖపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా ఆర్యవైశ్య సంఘం, నగరంలో ఓల్డ్ సిటి ప్రాంతంలో వుడ్ యార్డ్ స్ట్రీట్‌లో గల వాసవి కళ్యాణ మండప సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఆలస్య, పునర్వివాహ పరిచయ వేదిక శనివారం నిర్వహించారు. ప్రస్తుత కాలంలో యువతీ యువకుల పెళ్లిళ్లు సరి అయిన వయసులో జరగకపోవడానికి వివిధ రకాలైన కారణాలు ఉండవచ్చునని, వయసు ముదిరిన తర్వాత పెండ్లి సంబంధాలు కుదరక తల్లి దండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అటువంటి యువత యువకులకు, విధి వక్రీకరించి భర్త లేక భార్య చనిపోయిన లేక వేరే కారణాలు వలన భార్యాభర్తలు విడాకులు తీసుకుని విడిపోయినా జీవిత చరమాంకంలో ఒకరికి ఒకరు తోడు అవసరం వుంటుందని, అటువంటి సమయంలో ఎవ్వరూ బాధపడకుండా వుండాలని వుద్దేశ్యంతో సంఘ సంస్కర్తలు కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావును ఆదర్శంగా తీసుకుని ఆలస్య పునర్వివాహ పరిచయ వేదిక నిర్వహించినట్లు విశాఖ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తమ్మన అమర్నాథ్, వాసవి కళ్యాణ మండప సంఘం అధ్యక్షులు విన్నకోట రామమూర్తి తెలిపారు. ప్రస్తుతం ఈ పునర్వివాహ పరిచయ వేదికలో సుమారు 250 మంది స్త్రీ, పురుషులు విశాఖపట్నం జిల్లా, వివిధ జిల్లాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి కూడా విచ్చేశారని కార్యక్రమానికి చైర్మెన్‌గా వ్యవహరించిన ఐ.ఆర్.కే. ప్రసాద్ తెలిపారు. పునర్వివాహ పరిచయ వేదికలు గతంలో కూడా నిర్వహించినట్లు, వాటివల్ల సత్ఫలితాలు కనపడటంవల్ల ప్రస్తుతం కూడా నిర్వహించడం జరిగిందని కళ్యాణ మండప సంఘం కార్యదర్శి కందుల మూర్తి తెలిపారు. విశాఖ జిల్లా ఆర్యవైశ్య సంఘం జనరల్ సెక్రటరీ బోనగిరి శ్రీరాములు మాట్లాడుతూ ఇటువంటి పునర్వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేయటం సాహసోపేతమైన తెలిపారు. న్యాయసలహాలు, జ్యోతిష్య సలహాలు అందించుటకై ప్రముఖులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. శ్రీయుతులు వేద మధుసూదన్, ఉప్పల జగన్నాధరావు, దుర్గా సోమేశ్వరరావు, యలమర్తి గణేష్, చెరకు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆరోగ్య సంరక్షణకు మారథాన్ : అగ్నిమాపక అధికారి పేరూరి శ్రీనివాస్



పాడేరు,జనవరి 4,ప్రభాతవార్త

ఆరోగ్య సంరక్షణకు మారథాన్ చాలా ఉపయోగపడుతుందని జిల్లా అగ్ని మాపక అధికారి పి.శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం, చింతూరు ఫరిధిలో చేపట్టిన ఆరోగ్య సంరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా హాఫ్ మారథాన్ ప్రారంభించిన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణకు శారీరక వ్యాయామం, మానసిక వ్యాయామంతో పాటు పరుగు కూడా చాలా దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని సూచించారు. రంపచోడవరం అగ్నిమాపక కార్యాలయం వద్ద ప్రారంభమైన మారథాన్ పోక్స్ పేట మీదుగా తిరిగి రంపచోడవరం చేరుకుంది. ఈ మారథాన్‌లో భాగంగా జిల్లా ముఖ్య అగ్నిమాపక అధికారి పేరూరి 43 కిలోమీటర్లు పరుగు చేయగా రంప చోడవరం కేంద్రం అగ్నిమాపక అధికారి పంపన శ్రీనివాస్, అగ్నిమాపక సిబ్బంది డి.ఎల్.నారాయణ, ఎం.జి.సప్తగిరి, పి.వి. సత్యనారాయణ, ఎ.వెంకన్నదొర 21 కిలోమీటర్లు, ఆర్.వెంకన్న, బి.రామచంద్రరావు, జే.నాగేశ్వర రావు, కే.శంకరరావులు 12 కి.మీ.పరుగు తీసి అందరిలో ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.

## ఘనంగా శంకులమ్మ అమ్మవారి 9వ వార్షికోత్సవం

పాడేరు, ఫిబ్రవరి4,ప్రభాతవార్త



పాడేరు జిల్లా కేంద్రం గుడివాడ చావడి వద్ద కొలువుదీరి ఉన్న శ్రీ శంకులమ్మ అమ్మవారి 9వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ నిర్వాహకులు అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు, అగ్నిహెూమాలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులు సహకారంతో భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, మాజీ ఎంపీపీ వర్తన ముత్యాలమ్మ, వైస్ ఎంపీపీ గంగపుజరి శివకుమార్, కళాశాల ప్రిన్సిపాల్ కొట్టగుల్లి సింహాచలం నాయుడు, సిహెచ్ రమాదేవి, టీడీపీ సీనియర్ నేత కొట్టగుల్లి సుబ్బారావు, వర్తన శ్రీను బాబు, బొనంగి వెంకటరమణ, బిమ్మల పూజారి సింహాచలం, కొట్టగుల్లి రామారావు, కుడి రాంనాయుడు, కూడి చిట్టి బాబు, కూడి నాయుడు, వైస్ ప్రెసిడెంట్ బురేడ్డి రాంనాయుడు, బుద్ధ జ్యోతికిరన్, కొట్టగుల్లి గణేష్, వర్తన అమరావతి, కొంటెలి గంగమ్మ, వర్తన పద్మ, గ్రామ పెద్దలు, సంకులమ్మా యువసేన, భక్తులు పాల్గొన్నారు.

## సాగరంలో నవధాన్యాలపై అవగాహన



మాడుగుల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం గ్రామంలో శనివారం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ సిబ్బంది చే నవధాన్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. నవధాన్యాలు అనే పప్పు దినుసులు, చిరు ధాన్యాలు, నూనె గింజలు, పచ్చిరొట్ట, ఎరువులు సుగంధ ద్రవ్యాలు, ఆకుకూర జాతులు నవధాన్యాలు వేయటం వలన భూమిలోని జీవవైవిద్యం పెరిగి సూక్ష్మజీవుల వృద్ధి చెందుతాయి. తద్వారా భూసారం పెరుగుతుందనీ రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేయటం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. నవధాన్యాలు ఒక ఎకరానికి 12 నుంచి 15 కేజీల వరకు వేసుకోవా లని వివరించారు. ఈ కార్యక్రమంలో సాగరం సర్పంచ్ కే.జయమ్మ, అదనపు డిపిఎంఆర్ వి.స్వామి నాయుడు ఆర్‌బికే విఏఏ లక్ష్మి మాస్టర్ ట్రైనర్ రాము, ఎల్ఐ గండి శ్రీనివాసు, ఎల్‌టు సన్యాసిరావు, పార్వతి, మీరేబి, ఎస్-ఎస్‌జి లీడర్స్ లీడ్ ఫార్మర్స్ రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి బూడి

మాడుగుల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మాడుగుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించిన మాడుగుల ఒకటో నెంబర్ అంగన్వాడి కేంద్ర భవనాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారులతో కాసేపు ముచ్చటించి కేంద్రంలో అందిస్తున్న మెను వివరాలను, బోధిస్తున్న పాఠ్యాంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈ కేంద్రం ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహార వివరాలను కూడా కేంద్ర కార్యకర్త ద్వారా అడిగి తెలుసుకుని కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించుకోవాలని పిల్లలను తీర్చిదిద్దాలని సక్రమంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇప్పటి వరకు అది భవనంలో మగ్గుతున్న అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మాణం ద్వారా వసతి సౌకర్యాలు సమకూర్చడం జరిగిందని కాబట్టి కార్యకర్తలు మరింత శ్రద్ధగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి, ఎంపీపీవీ రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కే.మహేశ్వరి షేక్ ఉనీషా వార్డు సభ్యులు కనకదుర్గ, జ్యోతి, పట్టణ వైసిపి అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, పలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## మండల బీజేపీ అధ్యక్షునిగా ఉండూరు రాజు ఎన్నిక

మాడుగుల ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మాడుగుల మండల బిజెపి అధ్యక్షునిగా మమ్మల్ని గ్రామానికి చెందిన ఉండూరు రాజు ఎన్నికయ్యారు. శనివారం మాడుగుల బిజెపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అయితే మిగిలిన కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని పార్టీ తెలిపింది. ఈ కార్యక్రమానికి బిజెపి సీనియర్ నాయకులు పుట్టా గంగయ్య, దంగేటి సూర్యారావు, వద్దాది వరలక్ష్మి, మండల సంతోషి సుబ్బలక్ష్మి (రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు), బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి పార్లమెంట్ విస్తారక్ లక్ష్మణ్, జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి రామరాజు సమక్షంలో ఉండూరు రాజుని మాడుగుల మండల అధ్యక్షులు గా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అప్పల కొండ కుమార్, నియోజకవర్గ సంయోజక్ కోసూరు అప్పారావు పార్టీ నాయకులు పుట్టా రాంబాబు, ధర్మిశెట్టి నారాయణరావు, పుట్టా నానాజీ, జి.జగన్నా ధరావు, ఎం.వాసు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ నేరాల్లో కేసులు నమోదు

చోడవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

చోడవరం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగిన వేర్వేరు నేరాల్లో ముద్దాయిలను అదుపులో తీసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై అప్పలనాయుడు శనివారం తెలిపారు. ఆయన అందించిన వరల్డ్ ప్రకారం చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో 14 లెటర్లు నాటుసారతో కలిగి ఉన్న దొంగ దేవుడు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు చెప్పారు. అలాగే జన్నవరం కలల వద్ద కోడిపందాలు ఆడిస్తున్న సీరం తాతబాబును అరెస్టు చేసి అతడి నుంచి రెండు కోళ్ళు రూ.350ల నగదు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు అలాగే ముద్దు జంక్షన్ వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న నంబారు చంద్రశేఖర్ నుంచి రెండు యూనిట్ల ఇసుకను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

## ఉపాధి పనులు లేని పంచాయతీలో గుర్తించండి : ఏపిఓ సురేష్‌కుమార్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఉపాధిహామీ పనులు లేని పంచాయతీల్లో పనులను గుర్తించి ఎస్టిమేట్లను తయారుచేయాలని ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు సూచించారు. శనివారం రాజవొమ్మంగి వెలుగు మీటింగు హాలులో ఉపాధిహామీ టిఏలు, ఫీల్డ్‌అసిస్టెంట్లుతో సమావేశాన్ని నిర్వహించారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు ఎన్.ఎన్.యం యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఉపాధిహామీ వేతనదారుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ సురేష్‌కుమార్, ఇన్‌చార్జి జెఇ శ్రీనివాస్‌రెడ్డి, టిఏలు సుబ్బారెడ్డి, లక్ష్మమ్మ, పెంటన్నదొర, దుర్గాశ్రీను, రాజబాబు, లోవకుమారి, తులసి తేజస్విని, ఫీల్డ్‌అసిస్టెంట్లు, కంప్యూటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## 6న మండల మహిళా సమైఖ్య సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య సమావేశం ఈనెల 6తేదీ సోమవారం మండల వెలుగు కార్యాలయంలో అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని ఏపియం ఆదినారాయణ తెలిపారు. అన్ని విఓలీడర్లు, సిసిలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు.

## రంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము పంచాయతీ సుబ్బంపాడు గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం రంగ రంగ వైభవంగా జరిగింది. వేదపండితులు పుల్లాభట్ల ఆంజనేయశర్మ (అంజిబాబు) ఆధ్వర్యంలో పండితులు సర్పంచ్ వీడి శివ, నూకరత్నం దంపతులతో పూజలను చేయించారు. మండప పూజలు, గర్భన్యాసం, కళాహోమాలు, విగ్రహ ప్రతిష్ట, కుంభప్రోక్షణ, దేనుదర్శనం, శాంతికళ్యాణం, నీరాజన మంత్రపుష్పములు, పూర్ణాహుతి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రామ నామస్మరణతో ఆలయం మార్మోగిపోయింది. అనంతరం సీతారామ ఆలయ కమిటీ పర్యవేక్షణలో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీడి శివ, నూకరత్నం, ఉపసర్పంచ్ అడిశారి సత్యనారాయణ, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, పంచాయతీ వైసిపి ఇన్‌చార్జ్ మంతెన మునలయ్య, వైసిపి పార్టీ ప్రెసిడెంట్ కనిగిరి రాజబాబు, సచివాలయ కన్వీనర్ కలవలపల్లి రాంబాబు, వార్డుమెంబర్లు తోలాటి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ కనిగిరి వీరబాబు, వైసిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ రుణాలకు మోసపోవద్దు : ఎస్ఐ కె.షరీఫ్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ఆన్‌లైన్ రుణాలను తీసుకుని మోసపోవద్దని రాజవొమ్మంగి మండలం జెడ్డంగి ఎస్.ఐ షరీఫ్ గిరిజనులకు అవగాహన కల్పించారు. శనివారం గడుకుర్తి పంచాయతీ లబ్బిపాలెం గ్రామంలో ఆన్‌లైన్ అప్పు..ప్రాణాలకు ముప్పు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని యువకులకు అవగాహన కల్పించారు. మహిళా చట్టాలుపై వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీఫ్, కానిస్టేబుల్ ప్రసాదరెడ్డి, ఎపియస్‌పి సిబ్బంది విధులను నిర్వహించారు.

## ముత్యాలమ్మపాలెంలో సముద్ర స్నానాలకు ఏర్పాట్లు పూర్తి

### సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు

పరవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మాఘపౌర్ణమి సందర్బంగా సముద్ర స్నానాలు ఆచరించడానికి వచ్చె భక్తుల సౌకర్యార్ధం అనేక సౌకర్యాలు కల్పించినట్లు ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు శనివారం తెలిపారు.మండలంలో తీర గ్రామం అయిన ముత్యాలమ్మపాలెంలో సముద్ర స్నానాలు ఆచరించడానికి ప్రతి ఏడాదిలాగే పెద్ద ఎత్తున భక్తులు వచ్చె అవకాసం ఉంది.సముద్ర స్నానాలు చేయడానికి శనివారం రాత్రే పెద్దఎత్తున భక్తులు చేరుకుని ఆదివారం తెల్లవారుజామునుండి ఆదివారం సాయింత్రం వరకు సముద్ర తీరంలో భక్తులు స్నానాలు ఆచరించనున్నారు.తీరంలో స్నానాలు చేసే భక్తులు బట్టలు మార్చుకునెందుకు తీరంలో ప్రత్యేక ఏర్పాట్లును కూడా చేసారు. తీరంలో ఎటువంటి ఆవాంఛనీయ సంఘనటలు జరుగకుండా తీరంలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసారు. ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీసు బందోబస్తు కూడా నిర్వహించనున్నారు. ముత్యాలమ్మపాలెం గ్రామానికి చేరుకోవడానికి ఆర్టీసి అధికారులు పరవాడ, సమీప గ్రామాల నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

## రామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాలకు ఏర్పాట్లు

### ఉత్సవ కమిటీ ఛైర్మన్ మాసవరపు అప్పలనాయుడు

పరవాడ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



వాడచీపురుపల్లి గ్రామ ఇలవేల్పు రామచంద్రమ్మ అమ్మవారి ఉత్సవాలను ఈనెల 14వ తేదిన నిర్వహిం చడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని గ్రామ కమిటి సభ్యులతో పాటు ఉత్సవ కమిటి ఛైర్‌మేన్ మాజి ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు తెలిపారు.శనివారం వాడచీపురుపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో అమ్మవారి ఉత్సవం సందర్బంగా గ్రామంలో నిర్వహించబోయో సంస్కృతిక కార్యక్రమాలు, సంభరాలు, పోటీలు తాలూకా వివరాలతో కూడిన గోడ పత్రికలను కమిటి సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి ఛైర్‌మేన్ మాసవరపు అప్పలనాయుడు,కమిటి సభ్యులు వైస్ ఎంపిపి బూస అప్పలరాజు,సర్పంచ్ శివలంక లక్ష్మి,పిఏసియస్ ఛైర్మెన్ బురదరాజు, సభ్యులు కూండ్రపు సీతారామయ్య,కె తాతాజి, యం అప్పారావు,కె అప్పారావు,రమణమూర్తి, వీర భద్రరావు, గురుమూర్తి, పూజారులు కె ముత్యాలు,కె అప్పలనాయుడు, బి.ముత్యాలు పాల్గొన్నారు.

## ఎలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్‌డే ర్యాలీ

జగదాంబ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త




ఎలయన్స్‌క్లబ్ నార్త్ ఈస్ట్ కమిటి ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్‌డేసందర్భంగా అవగాహనతో కూడిన ర్యాలీ నిర్వహించడం జరిగింది. రామకృష్ణ బీచ్ వద్ద గల శ్రీకాళీమాతాలయం నుండి ర్యాలీ ప్రారంభమై పాండురంగస్వామి దేవాలయం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ విసి ఆచార్య బాలమోహన్‌దాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య బాలమోహన్‌దాస్ ప్రసంగిస్తూ క్యాన్సర్ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని సంబంధిత వైద్యుల సూచనలతో చికిత్సచేయించుకుంటే పూర్తిగా నయమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే ఆరోగ్యంపట్ల సరైనటువంటి శ్రద్ధ వహిస్తే ఎటువంటివ్యాధులు రావన్నారు. అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సంస్థ సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు జె.లక్ష్మణరావు, కార్యదర్శి ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ప్రోగ్రాం చైర్మన్ జె.అనూరాధ, కోశాధికారి ఎన్.ఈశ్వరప్రసాద్‌గుప్తా, సభ్యులు సిహెచ్ కృష్ణమూర్తి ఎస్.సోమరాజు, జి.కృష్ణ, కె.మధుబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేదోడు అందని నాయిబ్రాహ్మణులు వాలంటీర్ల సహకారంతో దరఖాస్తు చేసుకోవాలి

జగదాంబ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



నగరంలోని పంజాబ్‌హోటల్ జంక్షన్లో గల నాయిబ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో విశాఖ జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నరవపైడిరాజు ఆధ్వర్యంలో విలేకరులసమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న చేదోడు ఎదివేల రూపాయలు విశాఖ జిల్లా ఉన్న నాయిబ్రాహ్మణులందరికి రాలేదని మా దృష్టికి వచ్చిందని, చేదోడురాని వారంతా 5వతేదీ నుండి మీ దగ్గరలో ఉన్న సచివాలయం ద్వారా వాలంటీర్‌ల సహకారంతో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. మాకు ఉన్న పెద్ద సంఘాల్లో ఒకటిగా ఉన్న పారిశ్రామికపాంతం ఏడువార్డులుగల మల్కాపురం జోన్ నాయిబ్రాహ్మణ సేవాసంఘంలో ఈమధ్యకాలంలోకొంతమంది దుష్టశక్తులు కలుగచేసుకుని సంఘాన్నిచీల్చే ప్రయత్నం చేస్తున్నందుకువారికి అతి త్వరలో జిల్లా సంఘం ద్వారా షోకాజ్ నోటీస్ జారీ చేసి సరైన సమాధానం రాని పక్షంలో వారిని సంఘం నుంచి బహిస్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఆరిపాక పెంటారావు కార్పొరేషన్ డైరెక్టర్ వెంపటాపు నూకరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు సిటీ అధ్యక్షులు ఆతవ సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవగుప్తరమేష్, కోశాధికారి గోవాడ సురేష్‌కుమార్, యువజన అధ్యక్షులుకోడూరు గణపతిరావు,స్థానిక పారిశ్రామిక ప్రాంతం ఏడు వార్డులు గల ఇండస్ట్రియల్‌ఏరియా నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు మల్కాపురం జోన్ అధ్యక్షులు యలమంచిలి ఈశ్వరరావు, ప్రధాన కింజంగి కార్యదర్శి కోశాధికారి కందికొండ శ్రీనివాసరావు ఉప్పలపు చంటి, మునగపాక రాము, గణేష్ పేకేటికుమార్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణ దానంతో సమానం

7వ పేజీ తరువాయి

రక్తదానం చేయడంలో ప్రకాష్‌తో కలిసి పాల్గొన్నారు. ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడే రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు నిర్వాహకులు ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఎవస్ రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్‌కు చెందిన డాక్టర్ ఎ సుగంధి రక్తదాన ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా 41వ ఎర్ర్స్ క్లబ్ చైర్మన్ జిఎస్ మురళీకృష్ణ, వాల్టేయిర్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్ రాజేంద్ర, ఆర్ సతీష్, సభకు స్వాగతం పలికారు. రవి గోడే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరంలో 155 మంది దాతలు రక్తదానం చేశారు.

## ఊహల లోకంలో తెదేపా అగ్రనేతలు చంద్రబాబు, లోకేష్

7వ పేజీ తరువాయి

ఎన్నికల్లో తమదే గెలుపనే నమ్మకం కలుగుతోందని చెప్పుకుంటున్నాడని అన్నారు. రాజకీయ సభలకు ఎన్నికల సభలకు రోడ్ షోలకు వచ్చే జనం రాబేయే ఎన్నికల ఫలితాలకు, సూచిక కాదని 2024 ఏప్రిల్, మే మాసాల్లో ఈ యువనేతకు అర్ధమవుతుందని అంతవరకు వేచి చూడాని హితవు పలికారు. నెల్లూరు జిల్లాపై టీడీపీ అగ్రనేతలకు మొదటి నుంచి వ్యతిరేకభావనేని అన్నారు. 2014 ఎన్నికల్లో మెజారిటీ సీట్లు, 2019 ఎన్నికల్లో మెజారిటీ సీట్లు, 2019 ఎన్నికల్లో మొత్తం పది సీట్లుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అక్కడి ప్రజలు పట్టం కట్టారని నెల్లూరు జిల్లాపై వారి వ్యతిరేకతకు ఇదే కారణమని తెలిపారు. పాలకపక్షంలోని ఓ అంతర్గత వ్యవహారం తమకు అనుకూల పరిణామంగా లోకేష్ భ్రమపడుతున్నాడని అందుకే నెల్లూరులో యుద్ధం మొదలైందని పాలకపక్షానికి ఇబ్బందులు తప్పవనే రీతిలో పలమనేరులో మాట్లాడాడని అన్నారు. వాస్తవానికి చలనశీల రాజకీయాలకు పెట్టింది పేరైన నెల్లూరు జిల్లా ఎప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటేనని, కొందరు బడా నాయకుల కదలికలు నెల్లూరు ప్రజల మనోభావాలను ఎంతమాత్రం ప్రభావితం చేయలేవని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రశాంతంగా జరిగే రాజకీయ ముద్ధంలో గెలిచేది ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డి పక్షమేనని ఆయన అన్నారు.

## హామీలు నెరవేర్చాము కాబట్టే ప్రతి గడపకు వెళ్ళగలుగుతున్నాం

7వ పేజీ తరువాయి

నిమిత్తం 20 వేల లీటర్ల సామర్ధ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామంలో 400 ఇళ్లకు ఇంటింటికి కొళాయిలు ఏర్పాటుకు సర్వం సిద్ధం జగనన్న 53 మందికి జగనన్న ఇళ్ల మంజూరు. ఉచితంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కరెంట్ మీటర్, వైరు పంపిణీచేశారు. మండల ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు అభివృద్ధి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ పూలమాలలతో విగ్రహానికి నివాళులు అర్పించారు. అమృత వర్షిణి అనే కోపరేటివ్ సంస్థ ద్వారా నగదు మోసపోయిన మహిళలు మంత్రి దృష్టి సమస్యను తీసుకురాగా సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక పోలీసు అధికారులకు ఆదేశాలు. ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు పరిశీలన గ్రామంలో ఉన్న డ్రైనేజ్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు మంత్రి హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న విద్యుత్ వైర్ల సంబంధ సమస్యను ఎక్కడికక్కడ పరిష్కరిస్తూ అధికారులకు సూచనలు చేశారు. నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచన. కోన గాటీలు కల్లాల దగ్గర నుంచి కోన సామునాయుడు కల్లాలకు రోడ్డు నిర్మాణం అయ్యేలా చూడాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. 585 సంక్షేమ పథకాల బుక్లెట్లను గడప గడపకు అందజేసి ప్రజలతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల స్థాయి ప్రజాప్రతినిధులు అధికారులు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయంలో అవినీతిపై 14400కు ఫిర్యాదు

7వ పేజీ తరువాయి

నగదును లంచంగా తీసుకుంటు పట్టుపడ్డారు. దీనిపై ఏసిబి అడిషనల్ ఎస్పీ శ్రావణి అందించిన వివరాల మేరకు పరవాడ తహాశీల్దార్ కార్యాలయంలో తన భూమికి మ్యూటేషన్ చేయడానికి వీఆర్ఓ 10వేల రూపాయలు లంచం అడిగారని రాష్ట్ర ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు ప్రవేశపెట్టిన 14400 నెంబరుకు ఫోన్ చేసిన వ్యక్తి నుండి వివరాలు సేకరించి ఆతనితో 10వేల రూపాయల నగదును శనివారం మధ్యాహ్నం 12.గంటలకు తహాశీల్దార్ కార్యాలయంలో ఉన్న వీఆర్ఓ చలపతిరావు అందించడానికి ప్రయత్నించగా చలపతిరావు తహాశీల్దార్ కార్యాలయం పక్కనే తీసుకున్న ప్రైవేటు రూమ్‌కు రమ్మని చెప్పి అక్కడకు వెళ్లేంతలో అక్కడ ఫిర్యాదుదారు నుంచి నగదును తీసుకుంటుండగా తమ సిబ్బంది ప్రత్యక్షంగా పట్టుకున్నారని తెలిపారు. ఈ దాడుల్లో తహాశీల్దార్ కార్యాలయం, విఆర్ఓలపై ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచాలని ఆదేశాలతోనే ఫిర్యాదుదారుడి వివరాలు అందించలేదని అన్నారు. గతంలో ఇదే విఆర్ఓ భీమునిపట్నం, అనకాపల్లి మండలాల్లో పనిచేసిన సమయంలో కూడా పలు ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ప్రధాన ంగా అనకాపల్లి మండలంలో విఆర్ఓగా పనిచేసే సమయంలో చలపతిరావు ఒకరి నుంచి పనిచేయడానికి లంచం అడిగారని ఏసిబి అధికారులకు ఫిర్యాదు రావడంతో అప్పట్లో దాడులు చేయగా విఆర్ఓ ప్రైవేటు కార్యాలయంలో పలువురి రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు దొరకడంతో విఆర్ఓను పట్టుకునేందుకు ప్రయత్నించగా అక్కడి నుంచి పారిపోయాడు. దీంతో విఆర్ఓ ఇంటిలో రైతులకు సంభందించిన పట్టాదారు పాసుపుస్తకాలు దొరకడంతో అతనిపై కేసు నమెదు చేసి అనకాపల్లి తహాశీల్దార్ ద్వారా పారిపోయిన విఆర్ఓ చలపతిరావును ఏసిబి కార్యాలయంకు రప్పించగా అప్పట్లో లంచం అడిగిన వ్యక్తితో తిరిగి తాను లంచం అడగలేదని అంటు కేసు నుంచి తప్పించుకున్నాడనే విషయాలు బయటకు వచ్చాయి. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో అనకాపల్లి మండలం నుంచి పరవాడ మండలంకు బదిలీపై వచ్చిన విఆర్ఓ చలపతిరావు తాను ఉద్యోగం చేస్తున్న రావాడ గ్రామంలో ఉన్న సచివాలయంకు 2, 3 రోజులకు ఒకసారి మాత్రమే వెళుతూ తహాశీల్దార్ కార్యాలయం పక్కనే తీసుకున్న ప్రైవెట్ భవనంలోనే ఉంటు రావాడ సమస్యలపై వచ్చే రైతులను అక్కడికే రప్పిస్తు ఉంటారని పలువురు తెలిపారు. విఆర్ఓను పట్టుకున్న ఏసిబి అధికారులు పరవాడ తహాశీల్దార్ కార్యాలయంలో కూడా రికార్డులు తనిఖీలు చేస్తున్నారు. గత కొంతకాలంగా పరవాడ తహాశీల్దార్ కార్యాలయంలో పనులకు లక్షలాది రూపాయాలు లంచాలుగా చేతులు మారుతున్నాయనే ఆరోపణలు రావడం అలానే ఇక్కడ పనిచేస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది ప్రవెట్ కార్యాలయాలు నిర్వహిస్తు అక్కడే పనులు చేస్తున్నారనే విషయాలు అనేకం వెలుగులోనికి వచ్చాయి. కార్యాలయంలో పనిచేసే ఒక అధికారి ఏకంగా ప్రైవేటు కార్యాలయం తెరిచి అక్కడే బ్రోకర్ల సహాయంతో సెటిల్‌మెంట్లు చేస్తున్నాడని తన వద్దకు వచ్చిన ప్రతి ఫైల్‌ను తొక్కిపెట్టడమే పని అని అంటు తహాశీల్దార్ కార్యాలయంలో ఏసిబి దాడులు జరుగుతున్న సమయంలో అనేక మంది బాధితులు ఏకంగా ఏసిబి అధికారులకే ఫిర్యాదులు చేయడానికి వచ్చారంటే ఇక్కడ అవినీతి ఏరకంగా ఉందో చూడాల్సిందే. ఇక్కడ కొందరు మంచి అధికారులు, సిబ్బంది కూడా ఉన్నారు. వీరు మాత్రం తమ వద్దకు వచ్చిన ఫైల్ లేదా ధృవపత్రాలపై విచారణలు వెంటనే పూర్తిచేసి తమ విధులు పక్కాగా నిర్వహిస్తున్నారు. పరవాడ తహాశీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై గత కొన్ని రోజులుగా జరిగిన మ్యూటేషన్‌లుపై దర్యాప్తు జరిపితే ఎంత మేర అవినీతి జరిగిందో ప్రభుత్వానికి తెలియనుంది. ఈ దాడుల్లో ఏసిబి అడిషన్ ఎస్పి శ్రావణి, డిఎస్పి రమణమూర్తి,సిఐలు ప్రేమ్‌కుమార్, సతీష్,కిశోర్ పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

### ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య, విద్యాశాఖ మంత్రి విడదల రజిని

విశాఖపట్నం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కెజిహెచ్‌కు వచ్చే రోగులకు అధునాతన వైద్య సౌకర్యాలను ఉపయోగించి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య, విద్యాశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని తెలిపారు. శనివారం మంత్రి రూ. 1.25 కోట్ల ఖర్చుతో కెజిహెచ్‌లో పలు విభాగాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు సౌకర్యాలు, రినోవేషన్ పనులు మొదలగు వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఓపి టికెట్లు కౌంటర్లు, వెయిటింగ్ హాల్, బ్యూటిఫికేషన్, ఓపి టికెట్ కౌంటర్లలో అదనపు వసతులు, భావనగర్ వార్డు నుంచి రేడియాలజీ విభాగం వరకు కనెక్టింగ్ కారిడార్, రాజేంద్రప్రసాద్ బ్లాక్ నందు గల జనరల్ వార్డు-ను ఎంసియు వార్డుగా మార్చు చేయుట, క్యాజువాలిటీని అభివృద్ధి పరచడం తదితర అభివృద్ధి పనులు రూ. 1.25 కోట్లతో పూర్తి చేసిన వాటిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్‌ఆర్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కెజిహెచ్‌ను పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం రూ. 50 కోట్ల అధునాతన సాంకేతిక పరికరాలను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. ఆరోగ్యశ్రీ ద్వారా 400 ప్రొసీజర్లకు ఉచితంగా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని మెడికల్ కాలేజీలలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స ఉండేటట్టుగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, విఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్రమాని విజయనిర్మల, జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున, కెజిహెచ్.సూపరింటెండెంట్ డా.అశోక్‌కుమార్, ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బుచ్చిరాజు, డాక్టర్లు పాల్గొన్నారు.

## పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం : సిఐ నారాయణరావు

ఎస్‌రాయవరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మాఘపౌర్ణమి జాతర సంధర్భంగా పటిష్టబందోబస్తు ఏర్పాటుచేసినట్లు నక్కపల్లి సిఐ నారాయణరావు తెలిపారు. నర్సీపట్నం డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఇద్దరు సిఐలు ఎనిమిది మంది ఎస్ఐలు సుమారు 100మంది ఇతరసిబ్బందితో బందోభస్తు ఏర్పాటుచేసామని సముద్రతీరం వద్ద 30మంది గజ ఈతగాళ్ళను నియమించామని జిఎంఎస్‌కె హోంగార్డులు ఇతరవాలంట్రీలతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈజాతరకు అనకాపల్లి నర్సీపట్నం గాజువాక డిపోలనుండి సుమారు 40బస్సులకు ఎపిఎస్‌ఆర్‌టిసి రవాణాసదుపాయం కల్పించగా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పోలవరం గ్రామం దగ్గరలోగల సాయిమెరైన్ కంపెనీవద్ద పార్కింగ్ సదుపాయం కల్పించామని కేవలం ఆర్టీసీ బస్సులకు ద్విచక్రవాహనాలకు మాత్రమే అనుమతిస్తున్నామని ఆటోలు ఇతరప్రయివేటు బస్సులు కార్లు తదితర వాహనాలకు అడ్డురోడ్డు జంక్షన్ వద్దనుండి రేవుపోలవరం వరకూ రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చెక్‌పోస్టులు ఏర్పాటుచేసామని పోలీసులు గస్తీనిర్వహిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని అన్నారు. తీరం వద్ద కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసామని రెవెన్యూ వాలంటీర్ వ్యవస్థతో పాటుగా ఇతర సిబ్బంది సహకారంతో ఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా చర్చి నిర్మించడం పట్ల గ్రామస్తుల ఆందోళన

మాకవరపాలెం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నివాస గృహాల మధ్యలో నిబంధనలకు విరుద్ధంగా చర్చి నిర్మించడం పట్ల ఒక్కసారిగా గ్రామస్తులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఈమేరకు శనివారం మండలంలోని మల్లవరం గ్రామంలో వాటర్ ట్యాంక్ అనుకొని ఉన్న పంచాయితీ స్థలంలో అదే గ్రామానికి చెందిన తమరాన నాగరాజు అనే వ్యక్తి ఎటువంటి అర్హత అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇతను మల్లవరం గ్రామంలోనే రెండు ఇళ్లు ఉన్నాయని అయినప్పటికి గ్రామ మధ్యలో పంచాయితీ స్థలం కాళీగా ఉండడంతో అక్రమించి నిర్మాణం చేపట్టినట్లు వారు గ్రామంలోని అధిక శాతం మహిళలు చెబుతున్నారు. అక్రమంలో నిర్మాణం సగానికి పూర్తి వచ్చిన తరువాత తమరాన నాగరాజు ఇది ఇల్లుకాదని క్రైస్తవ చర్చి కడుతున్నట్లు బహిరంగంగానే చెబుతున్నట్లు వారు చెబుతున్నారు. నివాసగృహాలు అనుకొని నిబంధనలకు వ్యకిరేకంగా చర్చి నిర్మాణం చేపట్టేందుకు వీలులేదని అడ్డగించామని గ్రామ సర్పంచ్ అనుమతితో కడుతున్నట్లు చెబుతున్నాడని చేసేది లేక అధికారులను ఆశ్రయించినట్లు తెలిపారు. శనివారం మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా మల్లవరం గ్రామానికి చెందిన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. అనుమతులు లేకుండా పంచాయితీ స్థలం అక్రమించి చర్చి నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు. నివాస గృహాలు అనుకొని నిర్మిస్తున్న చర్చి వలన చుట్టప్రక్కల మా కుటుంబాలకు ఇబ్బంది కలుగుతుందని దీనిపై అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణం నిలిపివేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా.వేపాడు చిరంజీవిరావు ప్రకటన

7వ పేజీ తరువాయి

కార్యాలయంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ వేపాడు చిరంజీవిరావును ప్రకటించారు. విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కింజరపు అచ్చంనాయుడు, విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, మాజీ శాసనసభ్యులు కెఎస్‌ఎన్‌ఎస్ రాజు, చోడవరం నియోజకవర్గం ఇంచార్జి బత్తుల తాతయ్యబాబు, విశాఖ పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, గాదు అప్పల నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గునూరు మల్లు నాయుడు, గాదు అప్పల నాయుడు, కెవి స్వామి నడిగట్ల శంకర్రావు, భరత్ రాజశేఖర్, ఏం శోభన్‌బాబు, కె పార్థసారధి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 6న భావనా రుషి శూలాల సంబర మహోత్సవం

### - ఘనంగా ఏర్పాట్లు - ముస్తాబవుతున్న దేవాలయం

నక్కపల్లి, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త





పద్మశాలీల కుల దైవం శ్రీభక్త మార్కెండేయ భావనా రుషి స్వామి, శూలాల సంబర మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించేందుకు మార్కొండేయ సేవాసంఘం పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పలివెల వీధిలో ఉన్న భావనా ఋషి ఆలయాన్ని ఈ సందర్భంగా విద్యుద్దీపాలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ శూలాల సంబరం సందర్భంగా ప్రభ మహోత్స కార్యక్రమం కీలకంగా నిర్వహిస్తారు. అంగరంగ వైభవంగా శ్రీ భావనా రుషి స్వామి పత్రి తేవడం జరుగుతుంది. ప్రతీ మాఘమాసం సందర్భంగా భవనా ఋషి శూలాల సంబరం ప్రతిష్టాత్మకంగా పద్మశాలీలు నిర్వహిస్తారు. అదేవిధంగా ఈ ఏడాది భారీఎత్తున నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈనెల 6న ఉదయం 9 గంటల నుండి భజన కార్యక్రమం ప్రారంభమవుతాయి. ఈ శూలాల సంబర మహోత్సవం జరుగుతుంది. ప్రతి కార్యక్రమం అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధనతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని సందర్భంగా పిలుపునిచ్చారు. అద్దాల వీధి, పలివెలవీధి, అవ్వారు,దేవుడు మడి వీధులు విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్నాయి.

## 'పాదయాత్ర' పూర్తయితే జగన్ రాష్ట్రం విడిచిపారిపోవాల్సిందే!

### మాజీఎమ్మెల్యే, టిడిపి నేత గిడ్డి ఈశ్వరి సంచలన వ్యాఖ్యలు

కొయ్యూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



టిడిపి జాతీయప్రధానకార్యదర్శి నారాలోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర 400 రోజులు పూర్తయితే సిఎంజగన్ రాష్ట్రంవిడిచిపారి పోవాల్సిందేనని, అందుకే వైసిపిప్రభుత్వం యువగళం పాదయాత్రకు ఆంక్షలవిధిస్తూ అడ్డంకులు కలిగిస్తోందని మాజీఎమ్మెల్యే, టిడిపిపాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గిడ్డిఈశ్వరి ఎద్దేవాచేసారు. శనివారం మండలానికి విచ్చేసిన ఆమె కొయ్యూరులోని టిడిపిమండలప్రధాన కార్యదర్శి తోటదొరబాబు గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ'వినాశకాలే విపరీతబుద్ధి' అన్న నానుడిలాగ జగన్‌కు పదవిపోవడంతోపాటు, కేసులు ముంచుకొస్తుంటే ఏంచేయాలో తెలియక ప్రతిపక్షాలపై కక్షసాధింపుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. లోకేష్ పాదయాత్ర వారంరోజుల్లో 100కిమీలు పూర్తిచేసుకుందని, ప్రజాదరణ రోజురోజుకూ పెరిగిపోతోందన్నారు. యువగళం పాదయాత్రకు అంతసీన్ లేదని పైపైన ప్రగల్భాలు పలుకుతున్న వైసిపినేతలకు లోలోన వణుకు పుడుతోందన్నారు. అందుకే బంగారుపాళ్యంవద్ద పాదయాత్రకు అడ్డంకులు సృష్టించేందుకు టిడిపిమాజీమంత్రులను అరెస్టులు చేసారని ఆమె ఆరోపించారు. ప్రతిపక్షనేతగా జగన్ పాదయాత్ర చేపట్టినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాగే వ్యవహారించిఉంటే జగన్ పాదయాత్ర చేయగలిగి ఉండేవారా?అని ఆమె ప్రశ్నించారు. అటుపై ఆమె మండలంలోని మంప పంచాయితీ తుమ్మలబంద, పైడిపనుకుల గ్రామాల్లో నిర్వహించిన ఇదేమిఖర్మ మనరాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొని వైసిపి ప్రజావ్యతిరేక పాలనతీరును ఆమె ఏకిపారేసారు. జగన్‌పాలనతో సామాన్యుడు నిత్యావసరసరుకులు కొనుక్కునే స్తితిలో లేడన్నారు. యువతకు ఉద్యోగాలు,ఉపాధి కరువై ఇబ్బంది పడుతున్నారని, ఏఒక్క వర్గం సంతోషంగా లేరని ఆమె ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మండలటిడిపిఅధ్యక్షుడు గొలిసింగిసత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, నేతలు కొర్రరామమూర్తి, కురుజుశ్రీనుబాబు, వై.వరహాలబాబు, మేడిబోయినచిన్నా,వరలక్ష్మి, కోనాసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎం.మాకవరం మాజీసర్పంచ్ దివంగత కిలెలోవరాజు వర్ధంతి సంధర్భంగా పిట్టచలం గ్రామమెళ్లిన గిడ్డిఈశ్వరి,నేతలు అంతా లోవరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఎంపీపీ కోన లోవలక్ష్మిని అభినందించిన చింతలపూడి, వీసం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



ఎస్.రాయవరం ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెనుగొల్లు ఎంపీటీసీ కోనలోవలక్ష్మిని పాయకరావు పేట నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణలు అభినందించారు. ఎంపీపీ లోవలక్ష్మి శుక్రవారం సాయంత్రం జిల్లా వైకాపా నాయకులు బోలిశెట్టి గోవిందు, మాజీ ఎంపీపీ శారదాకుమారి, జెడ్పీటీసీ కాకర దేవిల సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు లోవలక్ష్మిని చింతలపూడి, వీసం రామకృష్ణలతో పాటు కొణతాల శ్రీను, ఎంపీటీసీ సర్పంచ్‌లు అభినందించారు.

## విద్యాబోధనలో ఉన్నత మెళకువలు, ప్రమాణాలు అవసరం

### డిఇఓ రమేష్‌బాబు ఆకస్మిక తనిఖీ - విద్యాభ్యాస తీరుపై అసంతృప్తి

కొయ్యూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



విద్యాబోధనలో ఉపాధ్యా యులు మరిన్ని మెళకువలతో పాటు ఉన్నతప్రమాణాలు పాటించాలని అల్లూరి సీతారామ రాజుజిల్లా విద్యాశాఖాధికారి రమేష్‌బాబు అభిప్రాయ డ్డారు. శనివారం మండలంలో ఆకస్మికంగా పర్యటించిన ఆయన జిహెచ్‌ఎస్, బాయ్స్1, బాయ్2, కెజివిబి, గురుకుల, మంప తదితర పలుపాఠశాలలను తనిఖీచేసారు. కొయ్యూరు ప్రభుత్వోన్నతపాఠశాలను తనిఖీచేసిన ఆయన బిజూస్ ట్యాబ్‌ల వినియోగాన్ని ఆరాతీసారు. విద్యార్థులకు అందుతున్న బోధనతీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఇందులోభాగంగా లెస్సన్ ప్లాన్స్,నోట్‌బుక్స్, వర్క్‌బుక్‌లను పరిశీలనచేసారు. వాటిపై ఉపాధ్యాయులకు తగుసూచనలు, సలహాలు,ఆదేశాలు అందించారు.విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన డిఇఓ రమేష్‌బాబు వారి అభ్యాసతీరును అధ్యయనంచేసారు. అటుపై మంప గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాలనుకూడా డిఇఓ రమేష్‌బాబు సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఇఓవెంట ఎంఇఓ బోడం నాయుడు పాల్గొన్నారు. శనివారం డిఇఓ పర్యటనదృష్ట్యా మండలంలోని పలుపాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది అప్రమత్తమ య్యారు.ఆయనను ఫోన్‌లో సంప్రదించిన విలేకరులతో మాట్లాడుతూ-మండలంలో పలుపాఠశాలల్లో విద్యాభ్యాసతీరు సంతృప్తికరంగా లేదన్నారు. దీనికి విద్యాశాఖాధికారుల పర్యవేక్షణాలోపం కావచ్చని అభిప్రాయపడ్డారు. కాగా పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మెనూ మాత్రం సంతృప్తికరంగానే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

## రావణాపల్లిలో గౌవిరమ్మకు ఘనంగా చీర సారే..

గొలుగొండ పిబ్రవరి 4, ప్రభాతవార్త



గౌరీపరమేశ్వర్లు ఉరేగింపు రావణాపల్లి గ్రామల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న మహిళలు,పెద్దలు భారీగా తలివచ్చి గౌరమ్మకు చీరా చారేతో బయలుదేరారు. దీంతో రోడ్లు మెత్తం భక్తులతో నిండి ఉరేగింపుగా మహిలలు కోళాటంలో మందుకుసాగారు. ప్రతీ ఇంటి నుండి కావివెళ్ళుతో పిండివంటలు మెసుకోని మగవారు,అడవారు అమ్మవారికి చీరలు సమర్పించేందకు బారులు తీరారు. ప్రతీ ఏడాది ఘనంగా నిర్వహించే గౌవిరమ్మ చారే ఈ ఏడాది ఘనంగా సాగింది. గౌరీపరమేశ్వర్లు వెంట గ్రామపెద్దలు అవెనుక గ్రామస్తులు పిండివంటలతో సారే సమర్పించేందకు తరలిరావడంతో చూపరులు కనులారా వీక్షించారు. ప్రతీ ఇంటి నుండి తమ మెక్కులను చెల్లించేందకు వారు తలచిన వంటలు వటిందుకోని వచ్చారు. ఊరుమెత్తం గౌరీ పరమేశ్వర్లుపు ఊరేగింపు చేసి అనతరం వరహనదిలో అనుపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మెన్ కోల్లు సత్యనారాయణ,పిఎసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు,గ్రామ పెద్దలు మహిళలు. పిల్లలు భారీగా సంఖ్యలో పాల్గోన్నారు.

## విషపూరిత కల్లు తాగి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



విషపూరిత కల్లు త్రాగి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ లోదొడ్డి గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు మరణించి ఫిబ్రవరి రెండో తేదీకి ఏడాదైనా నేటికీ ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు అన్నారు. విషపుకల్లు వలన చనిపోయిన చదల సుగ్రీవుడు, వేమా లోవరాజు, బూసరి సన్యాసిరావు, పొత్తూరి గంగరాజు, కుడే ఏసుబాబులకు చెందిన ఐదు కుటుంబాల వారికి ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలని శనివారం రాజవొమ్మంగి తహాశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణకు వినతిపత్రాన్ని ఇచ్చారు. సిపియం మండల నాయకులు కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, మేలిన రమేష్, జర్తా రాజు పాల్గొన్నారు.

## త్వరలో పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులకు అంకురార్పణ

**– విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల**

**– ఆలయ సమీప దుకాణాలు, గృహ యజమానులకు చెక్కుల అందజేత**



**విజయనగరం (ప్రభాత వార్త) :** సాంకేతిక ప్రక్రియలు పూర్తయిన వెంటనే పైడితల్లి ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. మార్చి నెల ప్రారంభం నాటికి సమీపంలోని దుకాణాలను ప్రత్యామ్నాయ ప్రాంతానికి తరలించి సంబంధిత అభివృద్ధి పనులకు అంకురార్పణ చేయనున్నట్లు వెల్లడించారు. ఆలయాన్ని విస్తరించి భక్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలను, ఇతర వసతులనూ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు.. ఆరాధ్య దైవం అయిన పైడితల్లి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని స్వామి పేర్కొన్నారు. ఇప్పటికే ఫలు దఫాలు కమిటీ సభ్యులు సమావేశమయ్యారని, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారని వెల్లడించారు. దేవాదాయ శాఖ రాష్ట్ర స్థాయి అధికారులతో కూడా మాట్లాడామని.. ఈ మేరకు ఆలయ సమీపంలోని దుకాణాలు, గృహ యజమానులకు ఆర్థిక పరిహారం అందజేసేందుకు, వారి దుకాణాలను ప్రత్యామ్నాయ చోటుకు తరలించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆలయాన్ని విస్తరించడం ద్వారా భవిష్యత్తులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ ఉండవని, సులభంగా దర్శన భాగ్యం లభిస్తుందన్నారు. అభివృద్ధి చర్యల్లో భాగంగా మార్చి ఒకటో తేదీ నాటికి సమీపంలోని యజమానులు వారి భవనాలను అప్పగించినున్నారని తెలిపారు. అనంతరం సంబంధిత అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సంపూర్ణ సహకారం అందించారని, ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక చొరవ తీసుకున్నారని స్వామి గుర్తు చేశారు.

**యజమానులకు చెక్కుల అందజేత :**

ఆలయ అభివృద్ధికి స్థలాలు ఇచ్చిన దుకాణాలు, గృహ యజమానులకు డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాగంగా యజమానులు వెంకటేశ్వర రావుకు రూ.11 లక్షలు, కృష్ణప్రియకు రూ.4.35 లక్షల విలువ గల చెక్కులను స్వామి అందజేశారు. ఈ సమావేశంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కిషోర్ కుమార్, సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు, దేవస్థానం పాలక మండలి సభ్యులు, స్థానిక వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో ముగ్గురుకి గాయాలు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కారు ప్రమాదంలో నలుగురు గాయపడిన సంఘటన మండలంలోని బొడ్డవర పోలీసు చెక్‌పోస్ట్ సమీపంలో శనివారం చోటుచేసుకుంది.అరుకు ఏజెన్సీ ప్రాంతం నుంచి కారు బొడ్డవర వైపు వెళుతుండగా అకస్మాత్తుగా ఒక ఆవు కారుకు అడ్డంగా రావడంతో ఆవును కారు ఢీకొంది. దీంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈమేరకు కారులో ప్రయాణం చేస్తున్న డ్రైవర్ మిగతా నలుగురుకు గాయలయ్యాయి.అయితే స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించడంతో గాయపడ్డ వారిని ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఇందులో కారు డ్రైవర్‌కు కాలు విరిగి పోవడంతో వెంటనే అతనిని విజయనగరం మహరాజా ఆసుపత్రికు తరలించారు. మిగతా నలుగురుకు స్వల్పంగా గాయాలవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడ్డ వారంతా విజయనగరం వాసులుగా గుర్తించారు.వీరంతా కాశీపట్నంలోని గొస్తనీనదిలో స్నానం చేసి తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## లబ్దిదారులకు సకాలంలో రుణాలు



**పార్వతీపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలు పొందే లబ్దిదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేస్తున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజరు జె.ఎల్.ఎన్.మూర్తి తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపదయోజన స్కీమ్ (విలువ ఆధారిత, లైవ్, ఫ్రెష్ ఫిష్ ఉత్పత్తుల మార్కెటింగ్) పై శనివారం ఐ.టి.డి.ఎ. గిరిమిత్ర సమావేశ మందిరంలో మత్స్యశాఖ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజరు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలకు ముందుగానే ఆయా సంస్థలు బ్యాంకులతో అవగాహన ఒప్పందాలు కుదర్చుకుంటాయని, కాబట్టి లబ్దిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. రుణాలు పొందిన లబ్దిదారులు ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ పొందుటకు వ్యాపారాన్ని మూడు సంవత్సరాలు పాటు నడిపించవలసి ఉంటుందని, మధ్యలో వ్యాపారం మానేస్తే మొత్తం రుణాన్ని లబ్దిదారుడే భరించవలసి ఉంటుందని, కాబట్టి సబ్సిడీ ఆశించి రుణాలు పొందవద్దని తెలిపారు. జిల్లా మత్స్యశాఖాధికారి తిరుపతయ్య మాట్లాడుతూ రాష్ట్రం చేపల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉందని కాని తలసరి వినియోగం సంవత్సరానికి ఎనిమిది కేజీలు మాత్రమే ఉందని దానిని ఇరవై కేజీలకు పెంచుటకు ప్రధానమంత్రి మత్స్య సంపదయోజన పథకం కింద రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పిట్ ఆంధ్ర పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ పథకం కింద మినీ అండ్ స్పోక్స్ అవుట్ లెట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి గాను రెండువేలకు పైగా జనాభా కలిగిన 66 రైతు భరోసా కేంద్రాలలో మినీ ఫిష్ అవుట్ లెట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 10 లక్షలు, 20 లక్షలు, 30 లక్షలు విలువ కలిగిన అవుట్ లెట్స్ ఏర్పాటుకు ప్రభుత్వం బ్యాంకుల ఎస్.సి., ఎస్.టి., మహిళలకు 60 శాతం, ఇతరులకు 40శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే లబ్దదారుని వాటా చెల్లించిన 42 మంది లబ్దిదారులకు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఎ. ప్రోజెక్టు డైరెక్టరు కె.కిరణ్ కుమార్, మెప్మా ఎ.పి.డి. సత్యం నాయుడు, ఫిషరీష్ అసిస్టెంట్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తారకరత్న ఆరోగ్యం మెరుగుపడాలని ప్రత్యేక పూజలు



**కొత్తవలస, పిబ్రవరి 4 ప్రభాతవార్త :** తారకరత్న ఆరోగ్యం మెరుగుపడాలి కొత్తవలస టీడీపీ మండలపార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము ఆధ్వర్యంలో స్థానిక మరిడి మాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా నారా లోకేష్ యవగలం 100 కిలోమీటర్ల పూర్తి అవడంతో అమ్మవారిని దర్శించుకుని రానున్న రోజుల్లో 4000 కిలో మీటర్లు దిగ్విజయంగా పూర్తి చేయాలని తెలుగుదేశం మండల పార్టీ నాయకులు అమ్మవారికి 108 కొబ్బరికాయలు కొట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు లెంక శ్రీను, కంచిపాటి వేణు, బోని తిరుపతిరావు, తూరుబిల్లి శ్రీరాములు, చిన్నీలు, చిన్నప్ప, ప్రసాద్, దేశపాత్రునిపాలెం ఎల్లపురమణ, గవరపాలెం ఈశ్వరరావు, తుమ్మికాపల్లి చెల్లయ్య, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు.

## దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

**– ఎమ్మెల్యే శంబంగి**



**బాడంగి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బాడంగి మండలంలో దివ్యాంగులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఉపకరణాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. 13మంది దివ్యాంగ విద్యార్థులకు లక్ష 50 వేలు విలువైన ఉపకరణాలను ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు, వారి సోదరులు వేణుగోపాలనాయుడు, ఎంపీపీ జడ్పిటిసి ఎంపీపీ ప్రతినిధి తెంటు మధు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ ఏడాది దివ్యాంగ ఉపకరణాలకోసం మండల స్థాయిలో నిర్ధారణ శిబిరాలను ఏర్పాటు చేసి గుర్తించి ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, మండల స్థాయిలో భవిత కేంద్రం, ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలల ద్వారా దివ్యాంగులకు ఉచిత విద్యను అందిస్తుందని, విద్యతో పాటు ట్రాన్స్పోర్ట్, ఎస్కార్ట్,స్టైఫండ్ ఉపకారవేతనాలు,నెలకు 3వేల రూపాయలు పింఛను అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క దివ్యాంగులు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి ఎంఈఓ కృష్ణ మూర్తి, ప్రత్యేక ఉపాద్యాయుడు కొల్లి ఈశ్వరరావు ఐఈఆర్పీ సత్యన్నారాయణ, ప్రసాద్ ఇతర అధికారులు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర తేదీలు ఖరారు

**వైభవంగా నిర్వహించాలి : జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



**చీపురుపల్లి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి యాత్ర నిర్వహించే తేదీలను ప్రకటించారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి తరువాత వచ్చే ఆదివారం యాత్ర నిర్వహించే ఆనవాయితీ వుంది. అందులోని భాగంగానే శనివారం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ నిర్వహించిన సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ పాల్గొన్నారు. సమావేశంలో యాత్ర నిర్వహణకు సంబంధించి పలు అంశాలు చర్చకు వచ్చాయి. ఈనెల 26, 27, 28 తేదీల్లో అమ్మవారి 25వ జాతర మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నామని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు ప్రకటించారు. ఎంపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే యాత్రకు అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని సూచిం చారు. అనంతరం జాతర కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కే.వి సూర్యనారాయణ రాజు, ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి సూర్యప్రకాష్, వైస్ చైర్మన్ కుమారస్వామి, పాలకవర్గ సభ్యులు, వైసీపీ మండల నాయకులు ఇప్పిలి అనంత, వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, బెల్లాన వంశీ, సిఐ సంజీవరావు, ఎస్ఐ ఆరంగి సన్యాసినాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## యువ గళాన్ని అడ్డుకునేందుకు వైకాపా కుట్ర

**– మాజీ ఎమ్మెల్యే డా.కె.ఎ.నాయుడు**



**గజపతినగరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట చేపడుతున్న పాదయాత్రను అడ్డుకునేందుకు వైకాపా ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కె.అప్పలనాయుడు విమర్శించారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన సారాంశం ఇలా ఉంది. లోకేష్ పాదయాత్రకు వస్తున్న ఆదరణను చూసి వైకాపా వెన్నులో వణుకు పుడుతుందన్నారు. ఆ భయంతోనే పాదయాత్రకు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నారు. పాదయాత్రకు అన్ని రకాల అనుమతులు తీసుకున్న, ప్రభుత్వ తప్పుడు కేసులు పెట్టడం అన్యాయమన్నారు. పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని ఆరోపించారు. యువగలం వాలంటీర్లపై పోలీసులే దాడి చేశారనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడమే తమ పార్టీ లక్ష్యమన్నారు.

## మూతబడ్డ ఎస్సీ హాస్టల్ సందర్శించిన అధికారులు



**మక్కువ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** మక్కువ మండలం శంబర గ్రామంలో గల మూసివేసిన ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తిరిగి తెరిచేందుకు వసతి గృహా నికి సంబంధించి తిరిగి పున:ప్రారంభించ డానికి అవసరమయ్యే చర్యలు నిమిత్తం పార్వతీపురం సహాయ సాంఘిక సంక్షేమాధికారి పి.శశిభూషణరావు, పూర్వపు వసతి గృహ సంక్షేమాధికారి దుర్గాప్రసాద్, కార్యాలయ సిబ్బంది గోపీనాథ్, స్థానిక సచివాలయం సిబ్బందితో కలిసి వసతి గృహాన్ని సందర్శించారు. ఇదివరకు వసతి గృహం మూసివేసి ఉన్నందున తిరిగి ప్రారంభించేందుకు అవసరమయ్యే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని, అందుకు అవసరమయ్యే ఎస్టిమేట్లను తయారు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంబర ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పూడిదాలినాయుడు పాల్గొన్నారు.

## బస్సు బోల్తా... తృటిలో తప్పిన ప్రమాదం



**కురుపాం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** గుమ్మలక్ష్మీపురం నుంచి పార్వతీపురం వెళు తున్న ఆర్టీసీ బస్సు మండ గ్రామం వద్ద వంతెనను ఢీకొని బోల్తాపడింది. శనివారం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మలక్ష్మీపురం నుంచి పల్లెవెలుగు బస్సు పార్వతీపురం వెళుతుంది. కురుపాంకు గుమ్మలక్ష్మీపురానికి మధ్యన గల మండ గ్రామం వద్ద గల వంతెన వద్ద నీలకంఠపురం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సు రెండు బస్సులు ఎదురైతే పల్లెవెలుగు బస్సు ఎక్స్‌ప్రెస్ బస్సును తప్పించబోయి వంతెనకు ఢీకొనడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఆ సమయంలో బస్సులో 23 మంది ప్రయాణీకులు ఉన్నారు. అందులో ముగ్గురు ప్రయాణీకులకు స్వల్పగాయలు తగలుగా మిగిలిన వారు పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డారు.

## ఒత్తిడికి లోనకాకుండా పరీక్షలకు హాజరవ్వాలి



**గరివిడి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు వత్తిడికి లోనవకుండా పరీక్షలు రాయాలని గరివిడి మండల ఉపాధ్యక్షుడు జి.వి.ఎ. రాజు సూచించారు. పరీక్షల్లో ఒత్తిడి వలన తప్పులు రాసే అవకాశం ఉందన్నారు. పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు మానసికంగా సంసిద్ధులు కావాలన్నారు. ఇష్టపడి విద్యానర్జించాలని, కష్టపడి కాదన్నారు. మండలంలోని తాటిగూడ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ఉద్దేశించి వైస్ ఎంపిపి రాజు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉన్నత విద్య, ఉపాధి మార్గాలతో పాటు పలు అంశాలు ఆయన వివరించారు. విద్యార్థులతో ఆయన మమేకమయ్యారు. వారిలో నెలకొన్న పరీక్షల భయాన్ని పోగొట్టే పలు అంశాలు వివరించారు. పరీక్షల పట్ల ఆయన దిశా నిర్దేశం చేశారు. విద్యార్థుల సందేహాలను ఆయన నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎ.ధనుంజయ్, ఉపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్, ఎల్.వి.జగన్నాథరావు, గోపినాధ్, శంకరరావు పాల్గొన్నారు.



## అదుపుతప్పి లోయలో పడిన లారీ

**– చికిత్స పొందుతూ డ్రైవర్ మృతి**

**పాచిపెంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక లారీ క్రేన్‌కు సంబంధించిన మెటీరియల్‌తో అరకు నుంచి బయలుదేరి నందపూర్, సిమ్లిగూడ మీదగా ఖుర్దా వెళ్లడానికి గాను సుంకి ఘాటి మీదగా వస్తూ పి.కోనవలస చెక్ పోస్టుకు సుమారు కిలో మీటర్ దూరంలో అదుపు తప్పి లోయలో పడి డ్రైవరు అభయకుమార్ సాహు మృతి చెందినట్లు ఎస్.ఐ వెంకటరమణ విలేకరులకు తెలిపారు. మృతుడు ఒడిశా రాష్ట్రంకు చెందిన వాడని గుర్తించారు. తీవ్ర గాయాలు పాలవగా 108 ద్వారా ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ సాలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. అందులో ప్రయాణిస్తున్న మరొక వ్యక్తికి చిన్నపాటి గాయాలయ్యాయి. దీని మీద పాచిపెంట ఎస్ఐ ఎం.వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కిషోర్ బాలికలను సంపూర్ణ ఆరోగ్యావంతులగా ఉండాలి



**గుర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కిషోర్ బాలికలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిడిద్దడమే సఖి గ్రూప్ ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీపీ పొట్నూరు ప్రమీల అన్నారు. పాలవలస పాఠశాల విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్య, ఆరోగ్యాన్ని మెరుగు పరచడమే షఖి గ్రూప్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు ఎంపీడీఓ ఎంపిడిఒ కళ్యాణి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సఖి గ్రూప్ లో ఉన్న 9నుండి12 సంవత్సరాలు కు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు బాలికలు విద్య ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం ప్రత్యేక అధికారి ఉమాశంకర్ మట్లాడుతూ మాట్లాడుతూ కౌమరా దశ లో వున్న బాలికలు అన్ని విషయాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు కిషోరర్ బాలికలు తమకు ఎదురయ్యే సమస్యలను నిశంకొచంగా చర్చించుకునేందుకే ఈ సఖి గ్రూప్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ గ్రూప్ ని సద్వినియోగపర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపి నాయుకులు పొట్నూరు సన్యాసి నాయుడు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

ఆదివారం, 05 ఫిబ్రవరి 2023

## ప్రజల అవసరాలను తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే

**– కేంద్ర మాజీ మంత్రి అశోక్, కొణతాల**

**– దీక్షకు మద్దతు పలికిన టీడీపీ, కాంగ్రెస్, జనసేన, సీపీఐ, బీజేపీ, వైఎస్ఆర్ పార్టీలు!!**



**విజయనగరం (ప్రభాత వార్త) :** పేద ప్రజల అవసరాలను తీర్చే బాధ్యత ముఖ్యంగా విద్య, వైద్య రంగాలలో ప్రజలకు అత్యవసారాలను తీర్చే బాధ్యత ప్రభుత్వాలదేనని, వెంటనే జిల్లాకు ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు, మాజీ రాష్ట్ర మంత్రి, ఉత్తరాంధ్ర చర్చ వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణలు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక మయూరి కూడలిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జిల్లాకు ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయాలని జేఏసి చైర్మన్ భీశెట్టి బాబ్జి చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ మాట్లాడుతూ గతంలో బాబ్జి చేసిన పోరాటం వలన జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల తమ ప్రభుత్వం మంజూరు చేసిందని, ఎప్పుడో సమసిపోయిందని ప్రభుత్వమే చెప్పి మరలా కుష్ఠు వ్యాధి కోసం ఆలోచిస్తున్న పాలకులు అత్యధికంగా క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్న జిల్లాకు ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి మంజూరు చేయాలని కోరారు. కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రాలో అనేక సమస్యలున్నాయని, వెనుక బడిన గిరిజన, మైదాన ప్రాంతాల్లో ప్రతీ 50 మందిలో ఒక క్యాన్సర్ రోగి ఉన్నాడని, సరైన వైద్య సౌకర్యాలు లేక మరణాలు సంభవిస్తున్నాయన్నారు. జేఏసి కన్వీనర్ మమ్ముల తిరుపతిరావు, కోకన్వీనర్ ఇప్పలవలస గోపాలరావు ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ హిజ్రా అసోసియేషన్ వ్యవస్థాపకుడు దవడ కొండబాబు నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కామేశ్వరరావు, వైసీపీ నాయకులు పిళ్ళా విజయకుమార్, అవునాపు విజయ్, బిజేపి నాయకులు కుసుమంచి సుబ్బారావు, జనసేన నాయకులు గురాన అయ్యలు, ఉత్తరాంధ్ర చెరువుల రక్షణ సమితి మరిశర్ల కృష్ణమూర్తినాయుడు, ఉత్తరాంధ్ర సామాజిక వైద్యుల సంఘం జోనల్ సలహాదారులు డా.ఎన్.ఎల్.రావు, అధ్యక్షులు జంగం జోషి, కార్యదర్శి సుగుణ, లెండి కళాశాల చైర్మన్ మధుసూదన్, సుజాత విద్యా సంస్థలు బి.వి.రావు, కాపుగంటి ప్రకాష్, రాష్ట్ర తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు పిసిని చంద్రశేఖర్, హ్యూమన్ రైట్స్ ఈశ్వర్ ప్రసాద్, విజయ పాజిటివ్ నెట్‌వర్క్ పద్మ, జిల్లాలో గల వివిధ సంస్థల నుండి శివ, అనిల్, మనోజ్, సత్య నారాయణ, కరక వెంకటరమణ, లక్కీ శేఖర్, రాము, ప్రవల్లిక, చిరంజీవి, గౌరీనాయుడు, మీనమ్మ, స్రవంతి, దేవి, డా.భార్గవి, డా.నవ్య, లోక్ సత్తా పార్టీ నాగభూషణం, రాయి పద్మావతి, సత్యం మాస్టర్, ఎర్నిబాబు, పి.ఎల్.ఎన్.రాజు, డాక్టర్ పి.వి.రమణ, ప్రముఖ గాయకులు అదాడ మోహన్, దప్పు శ్రీను, మజ్జి దేవిశ్రీ ప్రసాద్, దివ్యంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బంగార్రాజుకు నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ పదవి

**– నిర్ణయాన్ని ప్రకటించిన అధిష్టానం – క్యాడర్‌లో సంబరాలు**





**నెల్లిమర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, భోగాపురం మాజీ ఎంపీపీ కర్రోతు బంగార్రాజును అధిష్టానం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నియోజకవర్గంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఇంత కాలం ఈ నియోజక వర్గానికి పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న మాజీ మంత్రి, పార్టీ సీనియర్ నాయకుడు పతివాడ నారాయణస్వామినాయుడు వయోభారం దృష్ట్యా ఆయన తర్వాత వరుసలో నియోజక వర్గంలో ప్రస్తుత పరిస్థితులకు తగిన నాయకుడుగా, సీనియర్‌గా, అవసరమైన పద్దతుల్లో దూకుడుగా వెళ్లగలిగిన నాయకుడు బంగార్రాజేనని అధిష్టానం భావించి ఈ బాధ్యతలు కట్టబెట్టడం సరైన నిర్ణయమని పార్టీ క్యాడర్‌తో పాటు నాయకులు అభిప్రాయ పడుతున్నారు.పార్టీ ప్రారంభం నుంచి కార్యకర్తగా చేరి అనంతరం తన స్వశక్తితో అంచెలంచెలుగా ఎదిగిన బంగార్రాజు పిఎసిఎస్ అధ్యక్షుడుగా, ఎంపీటీసీగా, ఎంపీపీగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి స్థాయికి ఎదిగి తన శక్తి వంచన లేకుండా పార్టీ పటిష్టతకు కృషి చేశారు. ఈ నియోజక వర్గంలోని నెల్లిమర్ల, డెంకాడ, భోగాపురం,పూసపాటిరేగ మండలాల్లో బంగార్రాజుకు విశేష ఆదరణ, గుర్తింపు ఉన్న విషయాన్ని ఎవరూ కాదనలేరు.అంగబలం, అర్ధబలం, ఆదరణ, కార్యకర్తల్లో అభిమానం ఉన్న ఈ తరహా నాయకుడు ప్రస్తుత పరిస్థితుల్లో ఈ నియోజకవర్గానికి అవసరమని క్యాడర్ భావిస్తున్నది. ఈ నేపథ్యంలో అధిష్టానం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తంకావడంతో పాటు బంగార్రాజుకు శుభాకాంక్షల వెల్లువ ఊపందుకున్నది. పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా అధిష్టానం ప్రకటించిన శుక్రవారం రాత్రి నుంచి అన్ని గ్రామాల్లోనూ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఎగబడుతున్నారు. బంగార్రాజు మాత్రం సాంప్రదాయ బద్దంగా తను నమ్ముకున్న గ్రామదేవత పోలిపల్లి పైడితల్లమ్మ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం నియోజకవర్గానికి నాలుగు దశాబ్దాల పాటు పెద్ద దిక్కుగా వ్యవహరించిన మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు ఇంటికి వెళ్లి ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని ఆయన ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్ధం వెళ్లి సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీస్సులు అందుకున్నారు.తర్వాత విజయనగరం చేరుకుని పార్టీ జిల్లా పెద్ద దిక్కు, కేంద్ర మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యుడు పూసపాటి అశోక్‌గజపతిరాజును కలిసి మెడలు వంచి నమస్కరించ ఆయన నుంచి కూడా ఆశీస్సులు అందుకున్నారు. అలాగే పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌లను వారి ఇంటి వద్ద కలుసుకుని పార్టీ పటిష్టత కోసం తనకు అన్ని విధాలా సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు బంగార్రాజుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బంగార్రాజు డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావును కూడా కలిసి తనకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో బంగార్రాజు వెంట ఆయన సోదరుడు పార్టీ సీనియర్ నాయకుడు, పార్టీ భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, వెంపడాపు సూర్యనారాయణ, కర్రోతు రాజు తదితరులు ఉన్నారు.

## యువగళం పాదయాత్ర అడ్డుకోవడం తగదు

**నియోజకవర్గ టీడీపీ నాయకులు**



**విజయనగరం, కార్పొరేషన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువ గళం పాద యాత్రను అడ్డుకునేందుకు వైకాపా ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టిస్తుందని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాదుల లక్ష్మీప్రసాద్, బొద్దల నర్సింగరావు, కర్రోతు నర్సింగరావు, కంది మురళీనాయుడు ఆరోపించారు. శనివారం సాయంత్రం అశోక్‌బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు ప్రయత్నించడం వైసీపీ నేతలకు తగదన్నారు. ఇదేపరిస్థితి కొనసాగితే పరిణామాలు తీవ్రస్థాయిలో ఉంటాయన్నారు. నగర టీడీపీ మాజీ అధ్యక్షుడు కర్రోతు వెంకట నర్సింగరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని విమర్శించారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు వై.ఎస్.జగన్ చేపట్టిన పాదయాత్రకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎటువంటి ఆటంకం లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారని, ఈ విషయాన్ని ప్రస్తుత టీడీపీ నేతలు గమనించాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు వేచలపు శ్రీనివాస రావు, కోండ్రు శ్రీనివాసరావు, గంటా రవి, సంతోష్ రాజు, భరత్, కోదండరామ్ పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయాన్ని అంగీకరించలేం : మాజీ మంత్రి పతివాడ



పూసపాటిరేగ (ప్రభాత వార్త) :
సీనియర్లను విస్మరించి జూనియర్‌ని ఇన్‌ఛార్జిగా నియమించే పార్టీ నిర్ణయం అంగీకరించలేమని మాజీ మంత్రి పతివాడ నారాయణ స్వామి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లిమర్ల నియోజక వర్గం టిడిపి ఇన్‌ఛార్జిగా పతివాడ నారాయణ స్వామిని తొలగించి, కర్రోతు బంగారాజును అధిష్టానం శుక్రవారం రాత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో పతివాడ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. శనివారం పతివాడ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారుగా నాలుగు దశాబ్దాలు పార్టీ కోసం పనిచేసిన తనకు ఇచ్చిన గౌరవం ఇదేనా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్‌ఛార్జిని ప్రకటించినప్పుడు కనీసం ఒక్క మాటైనా చెప్పారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజులు క్రితం అధినేత చంద్ర బాబును కలసినప్పుడు మిమ్మల్ని ఇన్‌ఛార్జిగా తప్పిస్తున్నామని చెప్పొచ్చుకదా అని ప్రశ్నించారు. అంటే తాము ఎందుకూ పనికి రానివాళ్లమా అన్నారు. తమను నమ్ముకొని ఉన్న కార్యకర్తలకు ఏమి సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు మాట్లాడుతూ తాను 5 సార్లు ఎంపిపిగా పనిచేసినా పార్టీ తనకు ఇచ్చే గౌరవం ఎక్కడుందన్నారు. ఒక్కసారి ఎంపిపి అయిన వారికి ఇన్‌ఛార్జి ఇస్తే ఎలా అన్నారు. అర్ధాంతరంగా అర్ధరాత్రి ఇన్‌ఛార్జిని ప్రకటించాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. ఈ నిర్ణయం జీర్ణించుకోలేకపోతున్నామని, కార్యకర్తల అభిప్రాయం ప్రకారం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మహంతి శంకరరావు, నాయకులు పతివాడ అప్పలనారాయణ, ఆకిరి ప్రసాదరావు, పతివాడ తమ్ము నాయుడు, పతివాడ అప్పల నాయుడు, నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షులు చిల్ల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర వంద కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా కావాలని,అలాగే పాదయాత్రలో తీవ్ర అస్వస్థతకు గురైన యువనటుడు తారకరత్న త్వరగా కోలుకోవాలని శనివారం జామిలోని అతి పురాతనమైన,అత్యంత ప్రసిద్ధి చెందిన శివాలయం వద్దనున్న జమ్మిచెట్టుకు ఎస్ కోట టీడీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాంప్రసాద్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడుతూ లోకేష్‌బాబు నిర్వహిస్తున్న 400 రోజులు 4000 వేల కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతం కావాలని భక్తి శ్రద్ధలతో టీడీపీపార్టీ తరుపు నుంచి పూజలు నిర్వహించామన్నారు.అలాగే లోకేష్ బాబు పాదయాత్రను విజయవంతం చేసేందుకు ఎస్ కోట నియోజకవర్గం నుంచి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ మాకిరెడ్డి శ్రీలక్ష్మి, నియోజక వర్గంలో నున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు మునగ మొక్కలు పంపిణీ



చీపురుపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
పట్టణంలోని రెండో ఎంపీటీసీ పరిధి జెడ్పీటీసీ కార్యాలయం ఆవరణలో వైసీపీ మండల అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పతివాడ రాజారావు చేతుల మీదగా మహిళా సంఘ సభ్యులకు రెండు రూపాయలు చొప్పున మునగ మొక్కలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య పోషణ నిమిత్తం మహిళా సంఘాలకు మునగ మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహిళలలో రక్తహీనతకు సంబంధించి మునగాకులు, మునగ కాయలు తినడం వల్ల రక్తహీనత నుంచి బయటకు రావచ్చని, ఎవరు పెరట్లో వారు మొక్క పెంచడం వలన ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చునని, ఈ మొక్కల వల్ల పోషక ఆహారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్స్ మహమ్మద్ ముజకీర్, శ్రీనీలకంటేశ్వరస్వామి, దేవస్థానం డైరెక్టర్ ప్రబాత్‌కుమార్, స్కూల్ కమిటీ చైర్మన్ ఎస్.చంద్రశేఖర్ గుప్త, వైయస్సార్ క్రాంతి పదం (వెలుగు) వివోఏలు మీనా కుమారి, ధరణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలపై వివక్షత తగదు

రామభద్రపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపుతున్నది దేశ జనాభాలో బీసీలు 54% పైగా ఉన్న విద్య ఉద్యోగాలలో 27% మాత్రమే రిజర్వేషన్ కల్పిస్తున్నారు. ఇక చట్టసభల్లో బీసీలకు మొండిచేయి ఇలా ఈ కేంద్ర పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప ఈ బీసీలకు ఎటువంటి మేలు కూడా చేయటం లేదని పలువురు బీసీ సంఘ నాయకులు ఆరోపించారు. స్టేట్ వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంగపండు శ్రీరాముల నాయుడు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు, రామబార్కి తిరుపతిరావు, కార్యవర్గ సభ్యులు, రవి బలరాం నరసింహనాయుడు, కాంగ్రెస్ పార్టీ డిసిసి మెంబర్ శ్రీనివాసరావు, కొత్త పెంట సత్యం నాయుడు,అప్పలనాయుడు, సన్యాసినాయుడు, అప్పలనాయుడు తదితరులు మాట్లాడుతూ తక్షణం జనగణన చేపట్టి జనాభా నిష్పత్తి ప్రకారం (దామాసాగా) విద్యా ఉద్యోగాలు, ఎస్సీ,ఎస్టీ వారికి కల్పించినట్లు చట్టసభలలో ఈబీసీ వారికి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మన హక్కుల కోసం ఈ రాజకీయ పార్టీలపై వత్తిడి తెచ్చి డిమాండ్లు సాధించుకొనుటకు ఉద్యమించాలన్నారు. రాజ్యాధికారము ద్వారా సామాజిక న్యాయం జరుగుతుంది. ఈ లక్ష్యాన్ని సాధించుటకు పోరాడవలసిన బీసీలు ఆ దిశగా వెళ్లకుండా ఆధిపత్య కులాల పార్టీలు వెనుక నడిచి వారి పల్లకి మోస్తున్నారని, ఈబీసీ సంఘాల మన బీసీలను అన్ని రంగాలలో అణగ తొక్కుతున్న ఓసి వర్గాలకు ఓట్లు వేసి అధికారము కట్టపెట్టే ఈ బీసీ సంఘాలు ఉన్నాయి. ఈ విధానం మారాలి. అధికారాలు లేని స్థానిక సంస్థలు పంచాయతీలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించారు. కానీ చట్టసభలలో నిరాకరించారు. మహిళలకు 33% కల్పించాలని ఈ చట్టం అమల పరచాలని ఎప్పటినుండో కోరుతున్న పాలకులు పట్టించుకోవడం లేదు కాబట్టి సామాజిక న్యాయం జరగాలంటే బీసీలు ఐక్య పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## సఖి కన్వెర్జెన్సీ సమావేశంలో రక్తహీనతపై అవగాహన



సంతకవిటి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మండలం స్థాయి సఖి కన్వెర్జెన్సీ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ముఖ్యంగా స్కూల్ చిల్డ్రన్స్,మహిళలు, గర్భిణీ స్త్రీలలో రక్త హీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి ఐరన్ మాత్రలతో పాటు పౌష్టికాహారము అందిచేటట్లు చేయడం, చిన్న వయసులో కాన్పులు జరగకుండా వారికి సూచనలు చేయడం, కాన్పుకి కాన్పుకి మధ్య దూరం, బడి బయట విద్యార్థులను గుర్తించి వారిని స్కూల్ చేర్పించడం, బాల్యవివాహాలు జరగకుండా చూడడం, స్కూల్స్, అంగన్వాడీ సెంటర్‌లు,హెచ్‌బి టెస్ట్‌లు చేయించడం, తదితర విషయాలపై సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్, ఎంపీడీఓ, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ఎంఇఒ, మెడికల్ ఆఫీసర్స్, ఐసిడిఎస్ సిబ్బంది, ఎ.ఎన్.ఎం.ఎస్ మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి



గజపతినగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :
గృహ నిర్మాణాలు లబ్దిదారులు త్వరిత గతిన పూర్తి చేయాలని గజపతినగరం మండల ప్రత్యేక అధికారి రమేష్ అన్నారు. హౌసింగ్ డే పురస్కరించుకుని గజపతి నగరం మండలంలోని కొత్త బగ్గాం గ్రామం లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను శనివారం మండల ప్రత్యేక అధికారి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కొవ్వాడ కిశోర్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల యుద్ధానికి సిద్ధంకావాలి : డిప్యూటీ సీఎం



సాలూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
రాబోయే కాలంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తేనే ప్రజలకు అందుతాయని, జగన్ ప్రజలను నమ్మారని మీరు కూడా మా నమ్మకం నువ్వే జగన్ అని వైయస్సార్ పార్టీ విజయఢంకా మోగించేందుకు ఎన్నికల యుద్ధానికి సైనికుల్లా సిద్ధం కావాలని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర వైకాపా శ్రేణులకు, సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు దిశ నిర్దేశం చేశారు. శనివారం స్థానిక మెంటాడవీధి కోదండరామ కళ్యాణమండపంలో వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లకు, గృహసారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించగా డిప్యూటీ సీఎం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలోని లేని విధంగా 63 లక్షల 24 రకాల పెన్షన్లు అలాగే అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రంలోనే సీఎం అందిస్తున్నారన్నారు. అలాంటి సుపరిపాలనలో వాలంటీర్లు పనిచేస్తున్నారని, పారదర్శకంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అందులో భాగంగా వైకాపా పార్టీ కన్వీనర్లు, గృహ సారధులు ఈనెల 11వ తేదీ నుండి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమంపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకోవాలని కూలంకుశంగా వివరించారు. అనంతరం రాజన్నదొర చేతుల మీదుగా వైయస్సార్ పార్టీ కిట్లను కన్వీనర్లకు అందించారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెడ్డి. పద్మావతి, ఎంసి చైర్మన్ దండి అనంతకుమారి, వైస్ చైర్మన్ బంకురు శ్రీనివాసరావు, సువ్వాడ గుణవతి, దండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సఖీ కార్యక్రమంపై శిక్షణా తరగతులు



బొబ్బిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ ప్రత్యేకాధికారి జిల్లా మార్కెటింగ్‌శాఖ సహాయ డైరెక్టర్ వై.వి శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో సఖీ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం మండలపరిషత్ అధ్యక్షురాలు శంబంగి లక్ష్మి ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సఖీ కేంద్రం ద్వారా మహిళలకు ఆత్మరక్షణ చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకిలి శాంతకుమారి జిల్లా శిశుసంక్షేమ శాఖ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళలకు సఖీ శిక్షణతో ఆత్మవిశ్వాసం కలుగుతుందన్నారు. మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ సఖీకేంద్రం ద్వారా మహిళలకు భౌతికంగా, మానసికంగా కుంగిపోకుండా ఈ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. మహిళల జీవితాలకు కొత్త వెలుగు నింపడానికే ఈ కేంద్రాలని అన్నారు. ఉద్యోగులు ఎక్కువగా పనిచేసి మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అల్లు భాస్కరరావు, ఎంఇఒ చాల్లా లక్ష్మణరావు అప్పలస్వామి, ఐసిడిఒ పిఒ తదితరులు పాల్గొన్నారు.

## చదువు ఆరోగ్యంపై శ్రద్ధ కనబరచాలి



గజపతినగరం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
కిశోర్ బాలికలు చదువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని గజపతినగరం మండల ప్రత్యేక అధికారి రమేష్ కోరారు. శనివారం గజపతినగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కిశోర్ బాలికలకు పలు అంశాలపై అవగామన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపై దృష్టి పెట్టి అనుకున్న లక్ష్యాల్ని నెరవేర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా కిశోర్ బాలికలు పోషక విలువల గల ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గజపతినగరం ఐసిడిఎస్ సిడిపిఒ నాగమణి మాట్లాడుతూ ముందుగా సఖి గ్రూపుపై అవగాహన పెంచుకోవాలన్నారు.

## పాదయాత్ర లోకేష్ చేస్తే.. వైసీపీ నేతలకు చెమటలు



సాలూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి లోకేష్ పాదయాత్ర 100 కిలోమీటర్లు పూర్తయితేనే వైసిపి నేతలకు చెమటలు పడుతున్నాయని, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం దారుణమని రోజూ పాదయాత్రను అడ్డు కోవడం రాజ్యంగమా అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి ప్రశ్నించారు. ఆమె చరవాణి ద్వారా స్థానిక విలేకర్లకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. అందులో అంశాలు ఆమె మాటలలో నారా లోకేష్ పాదయాత్రకు రోజు రోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఆ భయంతోనే జగన్ కొందరు అధికారులు, పోలీసులను తన చెప్పుచేతల్లో పెట్టుకుని పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని,పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకోగానే విద్యుత్ నిలిపివేశారని, అన్ని అనుమతులు ఉన్నాసరే మూడు వాహనాలు సీజ్ చేశారు, బహిరంగ సభ జరగకుండా ఆపివేశారని ఆరోపించారు. పాదయాత్రలో టీడీపీ కార్యకర్తలపై దాడులు ఆపాలని ఇకనుండి సజావుగా జరిగేలా చూడాలని డిజిపిని కోరుతున్నామని, జగన్ ఎన్ని అడ్డంకులు సృష్టించిన సరే లోకేష్ పాదయా త్రను విజయవంతం చేస్తామన్నారు.

## పౌష్టికాహారంతో రక్తహీనతకు దూరమవ్వాలి

గరివిడి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
విద్యార్థినులు పౌష్టికాహారం తిని రక్తహీనతకు దూరమవ్వాలని గరివిడి మండల ప్రత్యేక అధికారి డాక్టర్ జె.వి.రమణ సూచించారు. విద్య విజ్ఞా నాన్ని అందిస్తుందని తమ ఆరోగ్య సమస్యలు పరిష్కారానికి విద్య దోహదకారిగా నిలుస్తుంద న్నారు. విజ్ఞానం ద్వారా విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన చిన్నారి బాలికలకు ఉద్బోధించారు. యుక్త వయస్సులో వచ్చే సమస్యలు పరిష్కారానికి సఖి గ్రూపుల ప్రతినిధులు కృషి చేయాలని, అందుకు అవసరమైన సూచన్లు ఇవ్వాలన్నారు. విద్యార్థినులు బాల్య వివాహాలకు దూరంగా ఉండటమే కాకుండా బాల్య వివాహాల రూపుమాపే క్రమంలో సామాన్యులను చైతన్యపరచాలన్నారు. స్థానిక కెజిబివిలో మండల స్థాయి సమీక్షా సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి పాల్గొని పలు సూచన్లు చేశారు. ఎంపిడిఒ గొర్లె భాస్కరరావు, కస్తూరిబాయి బాలికల ప్రత్యేక అధికారి వి.ధనలక్ష్మి, చీపురుపల్లి ఐసిడిఎస్ పిఒ కె.వి.ఎస్.ఎన్ రాజరాజేశ్వరి, తదతరులు పాల్గొని పలు అంశాలు వివరించారు. కాగా రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో పతకాలు సాధించిన విద్యార్థినులకు ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, ప్రత్యేక అధికారి జె.వి.రమణ అభినందించి, దృవపత్రాల పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రతిభను అధికారులు కొనియాడారు.

## గురుదేవ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం..

### – కాకినాడ సీపోర్ట్స్ సీఓఓ మురళీధర్ – దివ్యాంగులకు ఉపకారణాలు పంపిణీ



కొత్తవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
దివ్యాంగుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్న గురుదేవ చారి టబుల్‌ట్రస్ట్ సేవలు ప్రశంసనీయని కాకినాడ సీపోర్ట్స్ సీఓఓ మెర్ల మురళీ ధర్ కొనియాడారు. కొత్తవలస మండలం మంగళపాలెం గ్రామంలో ట్రస్ట్ చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు ఆధ్వర్యంలో కాకినాడ సీపోర్ట్స్ సంస్థ ఆర్థిక సహకారంతో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. కాళ్లు, చేతులు కోల్పోయిన లక్షలాది మంది అభాగ్యులకు అండగా నిలుస్తూ జగదీష్‌బాబు దేవుడయ్యారని అభినందించారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాల న్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న ఆసుపత్రి ద్వారా పేదలకు అందిస్తున్న సేవలను అభినందించారు. లీడర్ అధినేత రమణమూర్తి మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా జగదీష్‌బాబు చేస్తున్న సేవలు మహోత్తరమైనవని ప్రశంసించారు. మనుషులంతా సమానంగా జీవిస్తూ, ఎదుటి వారికి సహాయమందించాలని కోరారు. ట్రస్ట్‌కు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ట్రస్ట్ చైర్మన్ జగదీష్‌బాబు మాట్లా డుతూ 25 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా లక్షా 78వేల మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళు, చేతులు, ఉపకరణాలను పలువురు దాతల సహకారంతో అందజేశామన్నారు. ట్రస్ట్ సేవల్లో భాగంగా కాకినాడ సీ పోర్ట్స్ సంస్థ ద్వారా రూ.25 లక్షల విరాళం అందించారని తెలిపారు. ముందుగా ట్రస్ట్ ప్రాంగణంలోని అవయవ తయారీ కేంద్రం, ట్రస్ట్ హాస్పటల్‌ను ముఖ్య అతిధులు సందర్శించారు. అనంతరం 200 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళు, చేతులు, చెవిటి మిషన్లు, వీల్‌చైర్లు, అంధులకు బ్లయిండ్ స్టిక్స్ తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ ఫణీంద్ర, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### – ఎంపీపీ పొట్నూరు ప్రమీల



గుర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
మండలంలో పున్నపురెడ్డిపేటలో ఎస్టీ స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఎంపీపీ పొట్నూరు ప్రమీల, వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. మీ అభిమానం వైసీపీ ప్రభుత్వంపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అప్పలనాయుడు, రామకృష్ణ, రాము, అశోక్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే పొదుపు పట్ల అవగాహన పెంచుకోవాలి



### నాబార్డు డీడీఎం తుపాకుల నాగార్జున

విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
విద్యార్థి దశ నుంచే పొదుపు పట్ల అవగాహన పెంచుకోవాలని నాబార్డు డీడీఎం తుపాకుల నాగార్జున అన్నారు. గంట్యాడ మండలంలోని నవోదయ పాఠశాలలో నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పొదుపు పట్ల తగిన అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి పొదుపు రేపటి మదుపు అనే విషయాన్ని గమనించాలన్నారు. డీసీసీబీ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ పి.ప్రభాకరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పొదుపు పట్ల కూడా ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలన్నారు. అనవసర ఖర్చులకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డీజీఎం కె.వి.వి.ఆర్.ఎన్ సత్యనారాయణ (వాసు), కళాశాల ప్రిన్సిపాల్ విజయ పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగు నేలతల్లి బాగు



పాచిపెంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
రైతులు తమ తమ పంట పొలాల్లో నవధాన్యాలు సాగు చేయడం వలన భూసారం పెరిగి భూమిగుల్ల భారీ రైతులకు లాభదాయకంగా ఉంటుందని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతి అన్నారు. మండలంలో శనివారం కేసలి రైతు భరోసాకేంద్రం పరిధిలోగల పంట పొలాల్లో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విచక్షణ రహితంగా ఎరువులను వాడుతూ భూమిని సారవంతం చేయకుండా సంవత్సరాలుగా ఏక పంటను సాగు చేయడం వలన భూమి తన స్వభావాన్ని కోల్పోయి నిస్సారంగా మారి రాబోయే కొన్ని సంవత్స రాలలో పంటలు పండించడానికి పనికి రాకుండా పోయే ప్రమాదం ఉందని వ్యవసాయ అధికారి అన్నారు. ఎక్కువగా మొక్కజొన్న పంట తర్వాత మళ్ళీ మొక్కజొన్న సాగును చేపడుతున్నారని ఇలా పంట మార్పిడి లేకుండా ఒకే పంటను సాగు చేయడం వలన భూమి సారాన్ని కోల్పోయి నిస్సారమవుతుందని కాబట్టి రైతులు రసాయన ఎరువులతో పాటుగా ప్రకృతి ఎరువులను కూడా సమపాళ్లలో వినియోగించాలని కోరారు.

**భూ సారానికి నవధాన్యాలు:**

భూమిలో సేంద్రియ కార్బన్ శాతం కనీసం 7 నుండి 9 శాతం ఉంటే దానిని సారవంతమైన నేలగా పరిగణిస్తారని కానీ మన భూములలో కనీసం 0.5% కూడా సేంద్రియ కర్బనం లేదని నేల తల్లిని బాగు చేసుకోవాలంటే నవధాన్యాల సాగును తప్పనిసరిగా చేపట్టాలని కోరారు నవధాన్యాలలో పప్పు దినుసులు నూనె గింజలు చిరుధాన్యాలు కాయ దాన్యాలు ఆకుకూరలు కూరగాయలు సుగంధ ద్రవ్యాలు వంటి అనేక రకాలైన పంటల విత్తనాలను అన్నింటినీ కలుపుకొని 10 నుండి 15 కిలోలు ఒక ఎకరానికి చల్లుకుని పూత దశలో కలియ దున్నాలని అనేక రకాలైన వేరు వ్యవస్థలు భూమిలో పెరగడం వలన వేరు వ్యవస్థ చుట్టూ జీవ ద్రవ్యం తయారయ్యి పంటలకు కావలసిన అనేక పోషకాలను అందిస్తుందన్నారు. గులి రాగి పద్ధతిలో నాటడానికి సిద్ధం చేసిన చోడి నారుమడు లను పొగాకు, మొక్కజొన్న పంటలను రైతులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్తారపు రాము మీసాల సత్యనారాయణ ఐసిఆర్‌పి మోహన్‌రావు, వీఎఏ రాకేష్, రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలి : ఎమ్మెల్యే



బాడంగి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ చేయడంలో గృహసారథులు ముఖ్యపాత్ర వహించాలని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. శనివారం మండలంలో 18వ సచివాలయం పరిధిలో నూతనంగా నియమించిన గృహసారథులకు పార్టీ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం ప్రతీ కుటుంబానికి తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్క గృహ సారధిదేనన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని సివివరంగా వివరణ ఇవ్వాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా చేసుకుని కృషి చేయాలన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో మళ్ళీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డినే సీఎం చేయాల్సిన బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలపై ఉందని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి బోగి గౌరి, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపిపి బొమ్మి నయిని రమేష్, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, మండల జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు, బొబ్బిలి మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదరరావు, వివధ గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కిశోర బాలికల సమస్యల సాధనపై దృష్టి పెట్టాలి

### – మండల ప్రత్యేక అధికారి రమణమూర్తి



నెల్లిమర్ల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :
కిశోర బాలికలకు ఆత్మ బలం నింపడం, మనోధైర్యం కల్పించడమే సఖి గ్రూపుల ఏర్పాటు లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి రమణ మూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సఖి గ్రూపుల ఏర్పాటు, నిర్వహణ, అమలు అంశాలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి రమణమూర్తి మాట్లాడుతూ కిశోర బాలికలకు విద్య, ఆరోగ్యం, సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించాల్సినబాధ్యత మహిళా సంరక్షణ కార్యదర్శులకు, సమస్యలుపరిష్కరించాల్సిన బాధ్యత ఆయా శాఖల అధికారులపై ఉందని ఆయన వివరించారు. ఎప్పటికప్పుడు వారి నుంచి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు. కిశోర బాలికల విషయంలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని ఆయన సూచించారు, ఈ సమావేశంలో ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్,అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ బి.రవీంద్ర, ఎంఇఓ ఎ.కృష్ణారావు, సబ్‌ఇనస్పెక్టర్ పి.నారాయణరావు,ఇఓపిఆర్‌డి హెచ్.భానోజిరావు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శకుంతల,జ్యోతి, ఉమా ,మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధికి బాల్య వివాహాలు అవరోధం



విజయనగరం (ప్రభాత వార్త) :
రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధికి బాల్య వివాహాలు అవరోధంగా ఉన్నాయని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ (ఎస్బీసీసీ) జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచనలతో శనివారం విజయనగరంలోని కస్పా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన, లింగ వివక్ష, రక్తహీనత, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, ఉన్నత లక్ష్యాలు తదితర అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.శంకరరావు, మహిళా సంరక్షణ కార్యదర్శి గాయత్రి, ఎ.ఎన్.ఎం.సుహాసిని, ఆశా కార్యకర్త కనక మహాలక్ష్మి, పిఇటి ఈశ్వర్, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి డాక్టర్ సీదిరికి ఘన స్వాగతం



**మందస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మందస మండలం అంబుగాం పంచాయతీ పరిధిలో సర్పంచ్ తిరునగిరి వెంకమ్మ సవరయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు. గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సుమారు రూ.8లక్షలతో నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం పార్టీజెండా ఆవిష్కరణ తర్వాత ఘనంగా మొదలైన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం. ఈ సందర్భంగా అంగన్వాడీలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్‌ని పరిశీలించి అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం మరియు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ సీదిరి. అనంతరం అంబుగాం గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొన్నారు.

## జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌కు జస్వంత్ ఎంపిక



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండు గోపాలపురంనకు చెందిన 9వ తరగతి విద్యార్థి మురపాల జస్వంత్ జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలలో టెన్నికోయిట్ ఆట నందు 14 సంవత్సరాల్లోపు విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకంను సాధించారు. ఈ విద్యార్థి వచ్చే నెలలో జరగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలలో పాల్గొనుటకు ఎంపికయ్యారు. శనివారం పాఠశాలకు వచ్చిన ఆ విద్యార్థిని మరియు అతనికి ఈ క్రీడలో మంచి తర్ఫీదు నిచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయిని దోల సూర్యకాంతమును, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.వీరభద్రరావు మరియు ఉపాధ్యాయులు బృందం అభినందనలు తెలిపారు. అలాగే పాఠశాల నుంచి ఎంపికైనందుకు పాఠశాల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## 12వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

**పలాస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



పలాస మున్సిపాలిటీ 12వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పోతనపల్లి ఉమాకుమారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.12వ వార్డులో కౌన్సిలర్ ఆధ్వర్యంలో జరుగు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంనకు హాజరైన మంత్రి డాక్టర్ సీదిరికి ఘనంగా స్వాగతం పలికిన మహిళలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. 12వ వార్డుపరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి సాంకేతిక కారణాల వల్ల ఏదైనా సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి తక్షణమే అధికారులసమక్షంలో పరిష్కారం కల్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు కౌన్సిలర్ ఉమాకుమారి హరిప్రసాద్, పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ పివి సతీష్‌కుమార్, పలాస మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్, తహశీల్దార్ మధుసూదనరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు బోర బుజ్జి, మీసాల సురేష్‌బాబు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ దబ్బీరు భవానీ శంకర్, విప్ శంకర్‌పాండ, మహిళా అధ్యక్షురాలు బోర చంద్రకళ, మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్లు యాళ్ల సంతోష్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు మోహనరావు మృతి



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

సంతబొమ్మాళి మండలం అంట్లవరం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ముద్దాడ మోహనరావు (62) మృతి చెందారు. గత కొంత కాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధ పడుతూ విశాఖపట్నం ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న మోహనరావు శనివారం తుదిశ్వాస విడిచారు. ఆంధ్రప్రభ దినపత్రికలో సుదీర్ఘకాలం పని చేసిన మోహనరావు ఇటీవల సాక్షి దినపత్రికలో కూడా పని చేశారు. ఆరోగ్యం సహకరించకపోవడంతో ఏడాది కాలంగా ఇంటికే పరిమితం అయ్యారు. మోహనరావుకి భార్య సుందరమ్మ, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. మోహనరావు మృతికి సంతబొమ్మాళి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్ర శేఖర్, సంతోష్, గౌరవ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, కోటబొమ్మాళి ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు, సభ్యులు సంతాపం తెలి పారు.

## వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**పాతపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో విశాఖ పట్నంలోని హోటల్ రాడిషన్ బ్లూ నందు నిర్వహిస్తున్న షిఇజ్ ఎ చేంజ్ మేకర్ ప్రాజెక్ట్ - జెండర్ రెస్పాన్సివ్ గవర్నెన్స్ ఎలెక్టెడ్ ఉమెన్ రిప్రజెంటేటివ్స్ వర్క్‌షాప్‌లో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి భారతదేశంలోని పలు రాష్ట్రాల మహిళా శాసనసభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## అమెజాన్ స్ట్రీమింగ్ ట్రెండ్స్ నివేదిక వెల్లడి

**అరసవిల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ఇంటర్నెట్ ఆధారిత కంటెంట్‌కు అత్యధిక ప్రాముఖ్యం కలుగుతుండటంతో భారతీయ గృహాలు రోజుకు కనీసం నాలుగు గంటలు వినోద వీక్షణ ఉజ్జీవ్వలీగా అనుసంధానిత తమ టీవీల ద్వారా వీక్షిస్తున్నారు. వార్షిక ఎడిషన్ అమెజాన్ ఫైర్ టీవీ స్ట్రీమింగ్ ట్రెండ్స్ నివేదిక భారతీయులు తమ ఫైర్ టీవీ ఉపకరణాలపై 2022లో కంటెంట్‌ను ఏ విధంగా వీక్షించారన్నది ఇది వెల్లడించింది. గత సంవత్సర కాలంలో ప్రాంతీయ కంటెంట్‌కు ప్రాముఖ్య పెరిగింది. ఫైర్ టీవీ వినియోగదారులు 12 భాషలలో కంటెంట్‌ను వినియోగిస్తున్నారు. వీటిలో హిందీ, తమిళ, తెలుగు, మలయాళం, బెంగాలీ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. అంతర్జాతీయ క్రీడల వర్గంలో అత్యుత్తమ క్షణాలను 2022 సంవత్సరం చూసింది. మేము ఈ అత్యద్భుతమైన క్షణాలను మిలియన్‌ల కొద్ది ఫైర్ టీవీ వినియోగదారులకు బహుళ ఓటిటి స్ట్రీమింగ్ సేవల ద్వారా అందించామని అమెజాన్ డివైజెస్ ఇండియా డైరెక్టర్ అండ్ కంట్రీ మేనేజర్ పరాగ్ గుప్తా తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు మృతి

**పాతపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

పర్లాకిమిడి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొద్దుటి కూడలి వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి చెందారు. స్థానికులు, కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం పాతపట్నంలోని ప్రశాంతినగర్‌కు చెందిన గుంపు అనంతరావు (64)గా గుర్తించారు. శుక్రవారం ఉదయం ఈయన గుసాని సమితి కొర్సండ గ్రామంలోని బంధువుల శుభకార్యానికి హాజరై తిరిగి వస్తూ పొద్దుటి కూడలి రహదారి పక్కన ఉన్న కూరగాయల దుకాణంలో కొనుగోలు చేస్తుండగా, నిర్లక్ష్యంగా అటువైపుగా వస్తున్న టాటా మ్యాజిక్ ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. చికిత్స జరుగుతుండగా మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈయనకు భార్యతో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నట్లు తెలుస్తోంది.

## యువగళంతో అధికార పార్టీకి వణుకు పుడుతోంది : గౌతు శిరీష

**పలాస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రతో అధికార పార్టీ వణికిపోతుందని పాదయాత్రకు విశేష స్పందన చూసి వైసిపి నాయకులు భయపడుతున్నారని పేర్కొన్నారు. ప్రజాధరణ ఓర్వలేకే పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఆటంకాలు సృష్టిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా వెళ్లే స్వతంత్రం ఉందని వైసీపీ వాళ్లు గుర్తెరిగానాలని హితవు పలికారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు తెలుసుకోవడం యువగళం ఉద్దేశమని, యువగళం విజయవంతం చేయడానికి యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా యువగళం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటం ప్రధాన కార్యదర్శి విఠల్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు కోళి, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, నవీన్, వాసు, నాల్లి శ్రీను, లండ ధనరాజ్, కిరణ్, ఢిల్లీ, ధనుంజయ, చంద్రశేఖర్, వజ్రధర్, ధర్మశీలక్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించిన ఎస్పీ

**శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



ఎచ్చెర్ల మండలం, ధర్మవరం గ్రామానికి చెందిన సాకిపల్లి రామారావు అనే వ్యక్తి కుష్టువ్యాధితో బాధ పడుతుండడం వల్ల అతని కుటుంబ సభ్యులకు దూరంగా ఉండడం వలన, శ్రీకాకుళం 2వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దామోదరం సంజీవయ్య పార్కు వద్ద నిస్సహాయ స్థితిలో ఉన్న అతన్ని ఆటుగా వెళ్తున్న జిల్లా ఎస్పీ చూసి అతని పరిస్థితిని చూసి చలించి వెంటనే శ్రీకాకుళం 2వ పట్టణ పోలీస్ అధికారులతో మాట్లాడి ఆ వ్యక్తికి తక్షణ వైద్య సహాయం నిమిత్తం ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. అనంతరం ఆ వ్యక్తిని శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేయడం జరిగింది. వైద్యులు అతని వ్యాధిని పరిశీలించి మెరుగైన చికిత్స కొరకు విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రికి రిఫర్ చేయవల్సిందిగా సూచించారు. తక్షణమే ఈ విషయాన్ని ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు తెలియజేసి, మెరుగైన చికిత్స కొరకు సంబంధిత ఏర్పాట్లను చేయవల్సిందిగా అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

## పంచాయతీలోని పలు ప్రాంతాల్లో పర్యటన



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని పలు ప్రాంతాల్లో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, పంచాయతీ ఈఓ రఘుపాత్రుని యోగేశ్వరరావులు శనివారం పర్యటించారు. హాల్ గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా రెడ్డికవీధి, కరణాలవీధి మరియు ఉప్పరిపేట, నీలన్నపేట గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు గ్రామ వాలంటీర్లు కూడా పాల్గొన్నారు.

## పాగోడు పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ డిఇఓ

**జలుమూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



మండలంలోని పాగోడు జెడ్పీహెచ్ స్కూల్‌ను డిప్యూటీ డిఇఓ తిరుమల చైతన్య పాఠశాల రికార్డులను పరిశీలించారు. డిప్యూటీ డిఇఓ పాగోడు పాఠశాలకు ముందుగా ఉదయం 8.45 నిమిషాలకు వెళ్లారు. పాఠశాల పని గంటలకు అందరు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయునితో సహ వచ్చినా అందులో ఇంగ్లీష్ బోధించిన ఉపాధ్యాయులు పి.వి.రమణ మాత్రం పదిహేను నిమిషాలు ఆలస్యంగా వచ్చునందుకు డిప్యూటీ డిఇఓ అతనిచే సంజాయిషీ లేఖ అందజేయమని ఒక పూట లీవ్ మార్క్ తానే రికార్డులో నమోదు చేసుకోమని, రెండవ పూట విధులకు హాజరు అవ్వమని ఆదేశించారు. ఉపాధ్యాయుల యొక్క టీచర్స్ డైరీ, లేషన్‌ప్లాన్, ఆయా పాఠశాలల రికార్డులను పరిశీలించి కొన్ని సూచనలు ఇచ్చారు. ప్రతి తరగతికి వెళ్లి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వాటికి సమాధానాలు విద్యార్థులు చెప్పడంతో డిప్యూటీ డిఇఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎండిఎం విషయంలో విద్యాకమిటీ చైర్మన్ మంత్రి అప్పన్న, ప్రధానోపాధ్యాయులు నక్క కోటిబాబు, డిప్యూటీ డిఇఓ తిరుమల చైతన్య విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. తదుపరి ఎండిఎం నిర్వాహించడం పట్ల అతను చాలా సంతృప్తిని వ్యక్తం చేశారు. అకడమిక్ స్టడీస్ బాగా ఉన్నందున సంతృప్తి చెందారు.

## సంతబొమ్మాళిలో గడ్డి కుప్పలు దగ్ధం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రం సంతబొమ్మాళిలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డి కుప్పలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంకు సంబంధించి బాధితులు, గ్రామస్తులు ఇచ్చిన వివరాలు మేరకు వెలమల అప్పారావు, అల్లు చిన్నబా బులకు చెందిన రెండు గడ్డి కుప్పలు కాలి బూడిద య్యాయి. సాయంత్రం 2 గంటల సమయంలో వెల్లమవీధి కాలనీ సమీపం వరి గడ్డి కుప్పలలో మంటలు రాగ స్థానికులు, యువకులు సహకారంతో మంటలు ఆర్పేందుకు చర్యలు చేపట్టారు. ఈ కుప్పలకు దగ్గరలో దాదాపు 100 ధాన్యం బస్తాలు ఉండగా మంటలు బస్తాలకు వెళ్లకుండా స్థానికులు శ్రమించారు. ఇదే సమయంలో కోటబొమ్మాళి అగ్నిమాపక కేంద్రం శకటం వచ్చి మంటలను పూర్తి స్థాయిలో అదుపు చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే జెడ్పీటిసి పాల వసంతరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద విషయం అడిగి తెలుసుకున్నారు. దాదాపు 15 ఎకరాలు వరి గడ్డి కుప్పలు కాలిపోవడం పశుగ్రాసం లేకుండా పోయిందని బాధితులు విలపించారు. ప్రభుత్వ పరంగా బాధితులకు ఆదుకుంటామని జెడ్పీటిసి అన్నారు. అలాగే తహశీల్దార్ చలమయ్య, ఎంపీడీఓ ఉమాసుందరి, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, విఆర్వో రమేష్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

## అంగన్వాడీ సహాయకుల ఖాళీల భర్తీకి ధరఖాస్తులు స్వీకరణ

**కొత్తూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కొత్తూరు పరిధిలోని కొత్తూరు హిరమండలం మండలాల్లోని మాకవరం నీలకంఠాపురం పాత హిరమండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి ఈ నెల నాలుగో తేదీ నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కొత్తూరు ప్రాజెక్ట్ శిశు అభివృద్ధి పథక అధికారిణి టి.విమలారాణి శనివారం స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ మేరకు పైన తెలిపిన గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకుల పోస్టుల కోసం ఆసక్తి మరియు అర్హులైన అభ్యర్థులు ఈ నెల 11 తేదీలోగా ధరఖాస్తులు చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులు గల అభ్యర్థులు పూర్తి చేసిన ధరఖాస్తులను నేరుగా శిశు అభివృద్ధి పథక అధికారిణి వారి కార్యాలయానికి అందజేయాలని కోరారు. ఇదిలా ఉండగా మాకవరం (ఎస్‌సి) నీలకంఠాపురం (బిసిఈ), పాత హిరమండలం 1 (బిసి-డి)గా పేర్కొన్నారు. ప్రధానంగా ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 21-35 సంవత్సరాల్లోపు ఉండాలన్నారు. అలాగే నియమకానికి స్థానిక వివాహిత మహిళ అయ్యుండాలి. విద్యార్హతలుగా కనీసం ఏడో తరగతి ఉత్తీరణత కలిగి ఉండాలని సిడిపిఓ విమలారాణి తెలిపారు.

## ఓటు జరిగితే ఓటు వేయండి : స్పీకర్ తమ్మినేని సీతారాం

**ఆమదాలవలస, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



గత పాలన కన్నా ఈ ప్రభుత్వ పాలనలో ప్రతి కుటుంబానికి మంచి జరిగితే ఓటు వేయండని చెప్పిన దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలానికి సంబంధించి కన్వీనర్లు గృహ సారధులు వాలంటీర్లకు మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ యార్డులో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోకపోతే ఇన్ని సంక్షేమ పథకాలు వచ్చేవా అని ప్రశ్నించారు. అర్హత ఉంటే గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఎలక్షన్ ఏజెంట్‌గా పని చేసిన ఇంటికి తీసుకెళ్లి పథకాలు అందించమని చెప్పిన మనసున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటికి ఒక ఉద్యోగం లేకపోతే నిరుద్యోగ భృతి, రుణమాఫీ వంటి అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారని విమర్శించారు. ప్రజల ముందు నిలబడి ఒక మాట ఇచ్చారంటే ఆ మాట కోసం ఎందాకైనా వెళ్లే కుటుంబం వైఎస్సార్ కుటుంబం అని స్పీకర్ తమ్మినేని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపీపీ తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటిసి బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సోమరాజు జగన్నాధం, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, దశరథ గురుగుబెల్లి నీలారావు, కూటికుప్పల సన్యాసిరావు, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీకి మరిన్ని సౌకర్యాలు

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆలోచన మేరకు జగనన్న కాలనీకి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మండలం దంత పంచాయతీ సర్పంచ్ గొండు చాందిని మురళి అన్నారు. ప్రతి శనివారం నిర్వహిస్తున్న హౌసింగ్‌డే సందర్భంగా కాలనీలో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీకి తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు ఆమె అన్నారు. 35 గృహాలకు గాను ఇప్పటికి నాలుగు గృహాలు పూర్తయ్యాయని మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు వ్యక్తిగత సహాయకులు గొండు మురళి, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, గృహనిర్మాణశాఖ ఎఇ ఆర్.పాపినాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్,పంచాయతీరాజ్ ఎఇలు కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు బాడాన గోవిందరావు, వెలమల కుమార్, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఆ డీలర్ మాకొద్దు

**కంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



కంచిలి మండలం బెల్లుపడ గ్రామంలో గల రేషన్ డీలర్ మాకొద్దని తహశీల్దార్ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలోకి గ్రామం మొత్తం మహిళలతో కలిసి గ్రామపెద్దలు తహశీల్దార్ హైమావతికి వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చారు. తహశీల్దార్ సెలవుపై ఉండడంతో తహశీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందిస్తూ బెల్లుపడ రేషన్‌డీలర్ గత కొన్ని నెలలుగా రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడుతుందని చెప్పారు. ఈమెపై ఎన్నోసార్లు ఫిర్యాదుచేసినా అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రతినెలా రేషన్ పంపిణీలో కొంత మేర ఇచ్చి మిగతా సరుకులను పక్కదారి పట్టిస్తుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులంతా పాల్గొన్నారు.

## బొగాబెణి రోడ్డు మరమ్మతులు చేపట్టండి

**కంచిలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



కంచిలి రైల్వే ఫీడర్ నుంచి బొగాబెణి గ్రామం వరకు రోడ్డు పూర్తిగా గుంతలతో అధ్వాన్నంగా తయారైందని నిధులు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయసాయిరాజ్‌కు ఎంపిపి పైల దేవదాసురెడ్డి లిఖితపూర్వకంగా కోరారు. శనివారం ఆమె స్వగృహంలో పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, కొల్లి ఈశ్వరరావుతో కలిసి వినతిపత్రం అందజేస్తూ మాట్లాడారు. ఈ రోడ్డు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలంటే 2కోట్ల 50లక్షల నిధులు అవసరమవుతాయని ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందిస్తూ ఆర్‌అండ్‌బి అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలియజేసి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం, ప్రత్యేక ఆహ్వానితులు దుర్గాశి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి

**పాతపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

పాతపట్నం నీలకంఠాపురం, ఎస్సీకాలనీ, గాయత్రీవీధి, మార్కెట్‌వీధి, శిరిడీవీధి, రత్నాలపేటలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మహిళలు పువ్వులను చల్లుతూ ఇంటింటా హారతులను ఇస్తూ ఘన స్వాగతం పలికారు. జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంట ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెళ్లి జగనన్న పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవిచంద్ర, ఎంపిడిఓ జయంతిప్రసాద్, ఈఓఆర్‌డి నరసింహ ప్రసాద్ పండా, వెలుగు ఎపిఎం మణిరత్నం, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఎపిఓ సురేష్‌బాబు, వ్యవసాయ శాఖ అధికారి కె.రవికుమార్, ఎంఈఓ మణికుమార్, ఈఓ కూర్మారావుతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మరియు వైసిపి పాతపట్నం మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఎంపీపీ దొర సావిత్రమ్మ, ఎఎంసి చైర్మన్ కొండల అర్జునరావు, ఎం.తాతయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, వైసీపీ కార్యకర్తలు, గ్రామస్తులు, ప్రదీప్‌యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## సామూహిక కుంకుమపూజలు

**సారవకోట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవము పురస్కరించుకుని శనివారం ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వాహకులు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రొక్కం ఫాల్గుణరావు బిందుకుమారి దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నారు. గ్రామ పురోహితులు జోష్యుల ఉమామహేశ్వర శర్మ, కోటబొమ్మాళికి చెందిన పురోహితులు సుసరాపు చంద్రశేఖర శర్మలు ఈ కార్యక్రమాన్ని జరిపించారు. సామూహిక కుంకుమపూజలలో గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు.

25 శ్రీకాకుళం వార్త

## మేలు రకమైన విత్తనాలు అభివృద్ధి చేసుకోవాలి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



రైతులు పండించిన పంటలో నాణ్యమైన పంటను సేకరించి శుద్ధి చేసుకుని గ్రామాల్లోనే మేలు రకమైన విత్తనాలు అభివృద్ధి చేసుకోవాలని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. శనివారం మండలం గంగరాం గ్రామంలో గ్రామీణ విత్తనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రైతులకు వేరుశనగ పంటలో విత్తనోత్పత్తిపై రైతు శిక్షణ కేంద్రం శ్రీకాకుళం వారిచే శిక్షణ కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలా చేసుకోవడం వలన రైతులకు కొంత సొమ్ము ఆదా అవుతుందని అన్నారు. అధికారులు రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ కె.కృష్ణారావు, టెక్కలి ఎడిఎ బి.వి.తిరుమలరావు, కె.వి.ఆర్. శాస్త్రవేత్త పి.వెంకటరావు, ఎఫ్‌టిసి వ్యవసాయాధికారి ఎం.శ్రీనివాస్‌బాబు, రైతులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## అంగన్వాడీ సహాయకురాలుపోస్టుకు ధరఖాస్తులాహ్వానం

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధి లాలాపేట అంగన్వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న సహాయకురాలి పోస్టు కోసం ధరఖాస్తులు కోరుతున్నట్లు అర్బన్ ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.నాగరాణి చెప్పారు. ఓసి కేటగిరికి చెందిన మహిళలు ఈ నెల 11వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. 21 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి 7వ తరగతి ఉత్తీర్ణులైనవారు అర్హులని చెప్పారు.

## వైఎస్సార్ బీమా పరిహారం పంపిణీ



**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండలం టి.బరంపురం పంచాయతీ పాత శాసనాం గ్రామంలో వైఎస్సార్ బీమా పరిహారాన్ని పంపిణీ చేశారు. గుజ్జు భూపతి మరణించడంతో భార్య సులోచనకు తక్షణ బీమా పరిహారం కింద 10వేల రూపాయలు పరిహారాన్ని ఎంపిపి బోర పుష్ప అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాధరెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## విభజన హామీలు నెరవేర్చాలి

**ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చాలని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాసరావు అన్నారు. ఈ ఏడాది జనవరి 23న హిందుపూర్‌లో ప్రారంభించిన సమరయాత్ర ఇచ్ఛాపురంలో ముగిసింది. విశాఖ రైల్వేజోన్, కడప ఉక్కు పరిశ్రమ, రామయ్యపట్నం పోర్టు, ఉత్తరాంధ్ర ప్యాకేజీ ఇవ్వాలని కోరారు.

## ఇచ్ఛాపురంలో వైసిపి జెండా ఎగరాలి



**కవిటి,పిబ్రవరి4ప్రభాతవార్త:**

ఇచ్ఛాపురంలో వైసిపి జెండా ఎగరాలంటూ మాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు పిలుపు నిచ్చారు.ఈమేరకు శనివారంనాడు మండలకేంద్రంలోగల అగ్నికులక్షత్రియ పల్లి సంఘం భవనంలో మండలానికి సంబందించి కొత్తగా నియమించబడిన గృహ సారధుల సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.ఈసందర్భముగా జెడ్పి చైర్మన్ విజయసాయిరాజులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మరలా వైసిపిజెండా రెపరెపలాడాలని రెండోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలంటూ ఘంటాపధంగా చెప్పారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పధకం రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతిపేదవాడికి అందాలన్నది జగనన్న ధ్యేయం అంటూ అన్నారు.అందుకు గృహ సారధులు వారదులు పనిచేస్తూ ప్రతి ఇంటికి జగనన్న ఆశయం తెలియజేసి వైసిపిపార్టీ అభివృద్ధికి మీరంతా కృషిచేయాలంటూ తెలిపారు.ఎవరికి ఎ సమస్య వచ్చినా మీకు మేము అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు,ఎంపిపి కడియాల పద్మప్రకాష్,ఎఎంసి చైర్మన్ బాబురావు,ఉపాధ్యక్షులు యలమంచి నీలయ్య,పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు,మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజి,కర్రి గోపయ్య,కవిటి సర ్పంచ్ పూడి లక్ష్మణరావు,మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములు,ఆర్‌బికె చైర్మన్ దువ్వు క్రిష్ణారెడ్డి,జెసిఎస్ ఇన్‌చార్జి జల్లు యుగంధర్,స్వచ్ఛభారత్ డైరెక్టరు క్రిష్ణరౌళో,ఎంపిటిసిలె పూడి నీలాచలం,దుద్ది హేమలత ధర్మారావు,ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధనలతోపాటు పలువురు ఎంపిటిసిలు,సర ్పంచ్‌లు పాల్గొన్నారు.

## కళాతపస్వి కె.విశ్వనాధ్‌కు కిరణ్మయి సాంస్కృతిక సంస్థ నివాళి



**పాతపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

కిరణ్మయి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కిరణ్మయి కళాశాల ఆవరణలో కళా తపస్వి కె.విశ్వనాథ్ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్మయి సాంస్కృతిక సంస్థ అధినేత తూలుగు తిరుపతిరావు మాస్టర్, కార్యదర్శి సలాన చిరంజీవిలు విశ్వనాధ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముందుగా ఎం.వెంకటరమణ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విశ్వనాథ్ గొప ్ప ధైర్యసుతలుగా చిత్రనిర్మాతగా, నటుడుగా ఎంతో పేరు సంపాదించారని అన్నారు. సమాజానికి అవసరమగు సందేశాత్మకంగా చాలా చిత్రాలు నిర్మించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నంకు చెందిన కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతపట్నంలో న్యాయవిజ్ఞాన సదస్సులు




**పాతపట్నం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

పాతపట్నం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు, మోడల్ హైస్కూల్ నందు శుక్రవారం పాతపట్నం ఫస్ట్‌క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ మరియు స్థానిక ఎస్సై ఎన్.కామేశ్వరరావు, న్యాయవాదులు సత్యన్నారాయణ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి చట్టం, న్యాయ వ్యవస్థ, భారత రాజ్యాంగంలో పొందుపర్చిన విషయాలను, ఐఎఎస్, ఐపిఎస్, చట్టపరిధులు అంశాల గురించి వక్తలు విద్యార్థులకు విపులంగా వివరించారు.

# డోపింగ్‌టెస్టులో పట్టుబడిన దీపాకర్మాకర్

## 21నెలలపాటు నిషేధం, వచ్చే జులైతో ముగింపు




**న్యూఢిల్లీ:** భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్‌పై 21నెలలపాటు నిషేధాన్ని విధించారు. డోపింగ్‌పరీక్షల్లో ఆమె పాజిటివ్‌గా తేలింది. నిషేధిత ఉత్ప్రేరకం హిగనమైన్‌ను ఆమె వాడినట్లు పరీక్షల్లోనిర్ధారణ అయింది. ఆమె డోపింగ్‌కు పాల్పడినట్లు రుజువయిందని ఇంటర్నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. 2021 అక్టోబరు 11వ తేదీన ఆమెనుంచి శాంపిల్‌ను సేకరించారు. అప్పటినుంచి ఆమె పాల్గొన్నఅన్ని టోర్నీల్లోని ఫలితాలను డిస్‌క్వాలిఫైచేసారు. ఈ ఏడాదిజులై 10వ తేదీవరకూ ఆమెపై నిషేధం అమలులో ఉంటుంది. నిషేధం కారణంగా ఆమె అపారటస్ వరల్డ్‌కప్‌తోపాటు కనీసం మూడు వరల్డ్‌కప్ సిరీస్‌లకు దూరం కానుంది. సెప్టెంబరు 23నుంచి ఆంట్‌వెర్ఫ్‌లోజరుగుతున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోఆమె పాల్గొనే అవకాశాలున్నాయి. నిషేధంపై దీపా ట్వీట్‌చేస్తూ ఈరోజు నాకోసం నా కెరీర్‌కోసం నేనుచేసిన సుదీర్ఘపోరాటానికిముగింపు లభించిందని, 2021 అక్టోబరులో నానుంచి శాంపిల్స్ తీసుకుని పరీక్షించడానికి పంపించారని, తాను నిషేధిత పదార్థాన్ని తీసుకున్నట్లు అందులో తేలిందన్నారు. అది ఎలా నాశరీరంలోకి చేరిందో గుర్తించలేకపోయానని, నాపై రెండేళ్ల సస్పెన్షన్ విధించినట్లు వార్తలొచ్చాని, అవన్నీ తప్పుడు కథనాలని, నాశిక్షా కాలాన్ని మూడునెలలు తగ్గించారని, దీనితో 2023 జులైలో తిరిగి నాకిష్టమైన ఆటను మళ్లీ మొదలుపెడతానని దీపా కర్మాకర్ తెలిపింది.



# ఉమ్రాన్‌లాంటిపేసర్లు పాక్‌లో గల్లీకొకరున్నారు..

## భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన పాక్‌క్రికెటర్ సోహైల్‌ఖాన్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ మాజీ ఆటగాడు సోహైల్‌ఖాన్ భారత్‌పై మరోసారి తన అక్కసు వెళ్లగక్కాడు. కోహ్లీపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన సోహైల్‌ఖాన్ టీమిండియా యువపేస్‌సంచలనం ఉమ్రాన్‌మాలిక్‌ను హేళనచేసాడు. పాక్‌లో ఉమ్రాన్‌లాంటివారు గల్లీకొకరు ఉన్నారని తెలి పాడు. పాక్ దేశవాళీ క్రికెట్‌లో సుమారు 12నుంచి 15 మందివరకూ ఉమ్రాన్ వేసిన స్పీడ్‌తో బౌలింగ్‌చేయగలరని గొప్పలు పలికాడు. ఉమ్రాన్ మంచి పేసర్ బైలర్. నేను ఇప్పటికే ఒకటిరెండు మ్యాచ్‌ల్లో ఆతడి ఆటను చూసాను. ఆతడు రనప్‌కూడా అద్భుతంగా ఉంటుంది. అయితేకేవలం పేస్ ఆధారంగానే ఆతడు అద్భుత బౌలర్ అని చెప్పలేం. అలా అయితేపాకిస్థాన్ దేశవాళీలో 150నుంచి 155కంటే ఎక్కువ వేగంతో వేసే బౌలర్లుఉన్నారు. తనకు తెలిసి ప్రస్తుతం 15 మందివరకూ ఇదే స్పీడ్‌తో బౌలింగ్‌చేయగలరు. లాహోర్ క్వాలండర్స్ నిర్వహించే ట్రయల్స్‌చూస్తే ఇలాంటిపేసర్లు చాలామంది ఉంటారు. మాజాతీయ జట్టుకూడా ఉమ్రాన్‌వంటి పేసర్లతో నిండి ఉంది. షోయబ్ అక్తర్ అత్యంత వేగమైన డెలివరీ రికార్డు 161.3 వేగం రికార్డు ఎవ్వరూ బ్రేక్‌చేయలేరని, ఆరోజుల్లో షోయబ్ చాలా కష్టపడ్డాడని, ఒక్కరోజులో 32రౌండ్ల రన్నింగ్‌పూర్తిచేసేవాడని, ఏ బౌలర్‌కూడా అంతసాధనచేయలేదన్నాడు. అందువల్లనే ఆతడి రికార్డు ఎవ్వరూ బ్రేక్‌చేయలేరని సోహైల్ అన్నాడు.

# ఆసీస్ పేసర్ ఆండ్రూ టై ప్రపంచరికార్డు



**పెర్త్:** టి20 క్రికెట్‌లో ఆస్ట్రేలియా పేసర్ ఆండ్రూ టైప్రపంచ రికార్డుసాధించాడు. టి20ల్లో అత్యంత వేగంగా 300 వికెట్లు తీసిన బౌలర్‌గా టై రికార్డులకెక్కాడు. బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చెర్స్‌కు ఆడుతున్న టై ఫైనల్‌లోబ్రిస్బేన్ హీట్‌పై జేమ్స్ బేజ్లే ఔట్‌చేసి ఈ ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. ఇక అరుదైన రికార్డును ఆతడు కేవం 211 మ్యాచ్‌ల్లోనే సాధించా డు. అంతకుముందు ఈ రికార్డు ఆఫ్ఘనిస్తాన్ స్టార్‌పేసర్ రషీద్‌ఖాన్‌పేరిట ఉండేది. రషీద్ తన టి20 కెరీర్‌లో 213 మ్యాచ్‌ల్లో 300వికెట్లు తీసాడు. తాజా మ్యాచ్‌తో రషీద్ రికా ర్డును బ్రేక్‌చేసాడు. ఇక ఈఘనత సాధించిన జాబితాలో మూడో స్థానంలో శ్రీలంక దిగ్గజం లసిత్‌మలింగ ఉన్నాడు. మలిం గ 222 మ్యాచ్‌ల్లో 300 వికెట్లుసాధించాడు. బిగ్‌బాష్ లీగ్ 2023 ఛాంపియన్స్‌గా పెర్త్‌స్కార్చెర్స్ నిలిచింది. పెర్త్ వేదికగా జరిగిన ఫైనల్‌లోబ్రిస్బేన్ హీట్‌పై ఐదువికెట్ల తేడాతో విజ యంసాధించిన స్కార్చర్స్ ఐదోసారి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. 176 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పెర్త్ స్కార్చర్స్ ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. పెర్త్ టైటిల్‌సాధించడంలో ఆజట్టు కెప్టెన్ ఆష్టన్ టర్నర్ కీలకపాత్రపోషించాడు. 32బంతులు ఎదుర్కొన్న టర్నర్‌ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 53పరుగులుచేసాడు. అదేవిధంగా చివరిలో నిక్ హాబ్సన్ ఏడు బంతుల్లో 18 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కూపర్ కన్నోలి 11 బంతుల్లో 25 నాటౌట్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు.

# తొలిమ్యాచ్ పాకిస్థాన్‌తోనే ఢీ



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికా దేవికగా జరిగే ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌కు సర్వంసిద్ధం అయింది. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 10నుంచి ప్రారంభం అవుతోంది. తొలిమ్యాచ్ కేప్‌టౌన్ వేదికగా ఆతిథ్య దక్షిణాఫ్రికాతో శ్రీలంక తలపడుతోంది. ఈమెగా ఈవెంట్‌లో మొత్తం పదిజట్లు పోటీపడుత న్నాయి. వీటిని రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్‌ఎలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు ఉంటే గ్రూప్బిలో ఇంగ్లండ్, భారత్, పాకిస్థాన్ వెస్టిండీస్, ఐర్లాండ్‌జట్లున్నాయి. తొలిమ్యా చ్‌లోనే భారత్ పాకిస్థాన్‌తో ఢీకొ రిచాఘోష్, జెమీమారోడ్రిగ్స్, హర్లీన్ డియోల్, దీప్తిశర్మ, దేవికా వైద్య, రాధ యాదవ్, రేణుక ఠాకూర్, అంజలి శర్వాణి, పూజావస్త్రాకర్, రాజేశ్వరి గైక్వాడ్, శిఖాపాండేలున్నారు. రిజర్వుల్లో సబ్బినేని మేఘన, స్నేహ్‌రాణా, మేఘనసింగ్‌లుంటారు. మ్యాచ్‌లన్నీ కూడా మొత్తంమూడు కేంద్రాల్లోనే జరుగుతున్నాయి. కేప్‌టౌన్, గ్కెబెర్హా, పార్ల్ వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరుగుతాయి.

# పాక్‌జట్టును కాపీకొడుతున్న టీమిండియా

## పిసిబి మాజీ చైర్మన్ రమీజ్‌రజా



**కరాచి:** టీమిండియా బౌలింగ్ విభాగంపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రమీజ్‌రజా తన నోరుపారేసుకున్నాడు. పాకిస్థాన్ బౌలింగ్ ప్రణాళికలను టీమిండియా కాపీ కొట్టిందన్నాడు. అయినా పాకిస్థాన్ బౌలింగ్‌కంటే భారత్ బౌలింగ్ చాలా బలహీనంగా ఉందన్నాడు. కొత్త ఏడాది భారత్ వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సొంతగడ్డపై న్యూజిలాండ్, శ్రీలంకలపై భారత్‌వన్డే, టి20 సిరీస్‌లను సొంతంచేసుకుంది. ఈ సిరీస్ విజయాలపై స్పందించిన రమీజ్‌రజా భారత్ విజయంపై తన అక్కసును వెళ్లగక్కాడు. పాక్ బౌలింగ్‌ను టీమిండియా అనుసరిస్తోందన్నాడు. రెండుజట్ల పేస్‌బౌలింగ్ ఒకేలా ఉందన్నాడు. పాక్ బౌలింగ్ అటాక్‌ను పరిశీలించి టీమిండియా తమ బౌలింగ్ అటాక్‌సిద్ధం చేసుకుందని, హారిస్ రౌవు ఫ్ మాదిరిగానే ఉమ్రాన్‌మాలిక్, షాహీన్‌షాఆఫ్రిదిలా అర్షదీప్‌సింగ్‌లు మిడిల్ ఓవర్లలో వసీమ్‌జూనియర్ మాదిరిగా హార్థిక్‌పాండ్యాలు బౌలర్లుగా తయారువుతున్నారన్నాడు. శివమ్‌మావి సపోర్టింగ్ బౌలర్‌గా సిద్ధం చేసుకుందని, అయితేబారత్‌పేస్‌దళం పాక్‌కంటే తక్కువే కాని స్పిన్‌విబాగంఎంతోపటిష్టమైనదన్నాడు.

# మేనల్లుడితో ఆఫ్రిది కుమార్తె వివాహం

**కరాచి:** పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్‌ఆఫ్రిది కుమార్తె అన్షాను ప్రస్తుత పేసర్ షాహీన్ ఆఫ్రిదికి ఇచ్చి వివాహంచేసాడు. పెళ్లికి సంబంధించిన ఫోటోలు తన ఇన్‌స్టాలో షేర్‌చేసాడు. కుమార్తెగురించి భావోద్వేగంగా వ్యాఖ్యలుచేసాడు. అన్షా షాహీన్‌షా ఆఫ్రిది నిఖా సాయంత్రం కరాచీలో జరిగింది. కెప్టెన్ బాబర్ ఆజం, మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్, ఫకర్‌జమాన్, షాదాబ్‌ఖాన్,



నసీమ్‌షాపలువురుప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. సాంప్రదాయబద్దంగాపూర్తయిందని పలువురు క్రికెటర్లు ట్వీట్‌చేసారు. కూతురు అనేది మీ తోటలో వికసించిన అందమైన పుష్పం. వాళ్ల గొప్ప ఆశీర్వాదంతో వికసిస్తారు. మీ నవ్వులో మీరుకనే కలల్లో మీరుచూపేప్రేమలో ఎప్పుడూ హృదయపూర్వకంగా తోడుంటే వ్యక్తికుమార్తె. ఒక తండ్రిగానేను నా కుమార్తెను షాహీన్‌ఆఫ్రిదికి ఇచ్చి నిఖా జరిపించాను ఇద్దరికీ అభినందనలు అని షాహిద్ పోస్టుచేసాడు. కాగా వరుడు షాహీన్‌షా స్వయానా షాహిద్ ఆఫ్రిది మేనల్లుడే కావడం గమనార్హం. పెళ్లి తర్వాత కొత్తజంట ఆన్‌షాహీన్‌ట్యాగ్‌తో వైరల్ అయింది. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్‌తరపున ప్రధాన పేసర్‌గా షాహీన్ ఆఫ్రిది బరిలోకి దిగాడు. టోర్నీలోప్రభావంచూపించినా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక్క వికెట్‌కూడా తీయలేకపోయాడు. ఆమ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాట్స్‌మాన్ విరాట్‌కోహ్లీ 53 బంతుల్లో 82పరుగులుచేసి ఒంటిచేత్తో భారత్‌ను గెలిపించిన సంగతి తెలిసిందే.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14 Air Surcharge: Delhi : 40 Ps.